www.jagritiweekly.com

సంపుటి : 77 సంచిక : 40 పుటలు : 52

జాగృతి

కలి 5127-శ్రీ విశ్వావసు శ్రావణ శుద్ధ చవితి

28 జూలై-03 ఆగస్ట్ 2025

వెల : ₹20/-

గగన్‌యాన్‌కు శుభారంభం

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

కన్వరియాల తీర్థయాత్ర

ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో కన్వరియాలపై పూలవర్షం కురిపిస్తున్న ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్

ఛత్తీస్‌గఢ్‌లోని జగదల్‌పూర్‌లో పెద్ద సంఖ్యలో యాత్ర చేపట్టిన కన్వరియాలు

గురుగ్రామ్ వద్ద పవిత్ర గంగా జలాలతో ముందుకు సాగుతున్న కన్వరియా

జాగృతి చేదువుదాం.. చేదివిద్దాం..

ఆసక్తి కలిగించే విశ్లేషణలు..
జాగృతపరిచే కథనాలు..
చైతన్యం నింపే వాస్తవాలు..
స్ఫూర్తిని నింపే రచనలతో
ఇపుడు జాగృతి వారపత్రిక మరింత కొత్తగా మీ
ముందుకు వస్తున్నది.

రండి..
జాతీయభావాల వేదిక
జాగృతి చందాదారులుగా
చేరుదాం.. చేర్పిద్దాం!

జాగృతి చందాను ఆన్‌లైన్‌లో
మీ మొబైల్ నుంచి చెల్లించడానికి
ఇక్కడ ఉన్న క్యు.ఆర్. కోడ్‌లను
గూగుల్ సెర్చ్‌బార్‌లో ఉండే
గూగుల్ లెన్స్‌తో స్కాన్ చేయండి.
లేదా క్రిందనున్న లింక్‌లను
ఉపయోగించండి.

ఒక సంవత్సర చందా రూ.850/-
http://payit.cc/S18970

ఐదు సంవత్సరాల చందా రూ.4000/-
http://payit.cc/S18973

సం.ర చందా మ్యాగ్జిన్ పోస్టు
వెల : రూ.1474/-
https://payit.cc/S32796

తక్కువ ఖర్చుతో జాగృతి సంచికను రిజిస్టర్డ్ పార్సిల్
(మ్యాగజైన్ పోస్టు) ద్వారా అందుకోవడానికి
పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను ఉపయోగించాలి.
(సంవత్సర చందా రూ.850/-
+ మ్యాగజైన్ పోస్టు సం॥నికి రూ.624/-)

విడి ప్రతి
రూ.20/-

Jagriti Bank A/c details :
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis Bank, Kothapet Branch, Hyderabad.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

వివరాలకు సంప్రదించండి సర్క్యులేషన్ మేనేజర్ : 040-2756 1453, 99599 97013

jagritiweekly.com facebook.com Jagriti Telugu Weekly youtube.com/@Jagrititv 3-4-228/4/1, Kachiguda, Hyderabad-027.

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
Editor : Dr. Goparaju Narayana Rao.

సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
040-27561453 / 9959997013

సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

కె. దుర్గారెడ్డి : అసోసియేట్ ఎడిటర్ -
సబ్ ఎడిటర్ : - **9959991304**

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 **సంవత్సర చందా రూ.850**

బ్యాంకు ఖాతా వివరాలు

A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

- సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

'న్యా'యాన్ని చంపేశారు! ఈ దేశంలో చట్టం విఫలమైన రోజు ఇది. అందరికీ దురదృష్టకరమైన రోజు!' జూలై 11, 2006 నాటి ముంబై లోకల్ రైలు పేలుళ్ల మీద వెలువడిన తీర్పు గురించి ఒక బాధితుడు వెలిబుచ్చిన ఆక్రోశమిది. చౌహాన్ (40) అనే ఆ బాధితుడు పేలుళ్ల తరువాత, అంటే ఈ 19 సంవత్సరాలుగా చక్రాల కుర్చీకి పరిమితం కావలసి వచ్చింది. జూలై 21న బొంబాయి హైకోర్టు ఇచ్చిన తీర్పు ఇలాంటి వారిని తీవ్ర నిరాశకు లోను చేసిందంటే ఆశ్చర్యపడవలసిందేమీ లేదు. ఫలితమే ఆ బాధితుడి వ్యాఖ్యలు. అలాగే, అదేమీ ఘోరమైన కోర్టు ధిక్కారమని కూడా అనుకోనక్కరలేదు. 180 నుంచి 209 మంది అక్షరాలా అమాయకులను పొట్టన పెట్టుకున్న ఆ నెత్తుటికాండ దేశాన్ని కుదిపేసింది. ఆ దారుణ జ్ఞాపకానికి 19 ఏళ్లు నిండిన సందర్భంలో జూలై 11, 2025న చౌహాన్ ఎంతో విశ్వాసంతో తన ఎక్స్ ఖాతాలో పెట్టిన పోస్టుకీ, ఇప్పటి ఈ ప్రకటనకీ తేడా ఉంది. కోర్టు ఇచ్చినదే కావచ్చు. అయినా కొన్ని తీర్పులు బాధితులకు గుండెకోత మిగుల్చుతాయి. జీవితం మొత్తాన్ని శపించిన ఆ దుర్ఘటన కంటే బాధితులను తీర్పులే ఎక్కువ సలిపిన సందర్భాలు ఉన్నాయి. న్యాయాన్ని కోర్టులే చంపేశాయని ఆయన అనడం లేదు. నిఘా సంస్థలు, పోలీసు వ్యవస్థ నేరాన్ని రుజువు చేయలేకపోయాయని, తెచ్చిన సాక్ష్యాలు చాలవని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఈ తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేయనున్నట్టు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ప్రకటించారు.

180 మందిని బలితీసుకున్న ఈ రైలు పేలుళ్లు 700 మందికి పైగా క్షతగాత్రులను చేశాయి. 209 మంది మరణించారని, 824 మంది గాయపడ్డారని కొన్ని మీడియా సంస్థలు వెల్లడించాయి. కేవలం 11 నిమిషాలలో 7 రైళ్లలో పేలుళ్లు జరిగాయి. ఇదంతా భారత ఆర్థిక రాజధానిని ఈకావికలం చేయడానికే. లష్కర్ ఏ తాయిబా నాయకుడు అజాం చిమా 2006, మార్చిలో సిమీతో కలసి ఇందుకు పథకం వేశాడు. 2014లో విచారణ పూర్తయింది. అరెస్టయిన 13 మంది నిందితులలో 12 మందిని ప్రత్యేక కోర్టు దోషులుగా నిర్ధారించింది. ఐదుగురికి మరణ దండన, ఏడుగురికి జీవిత ఖైదు విధించింది. ఆధారాలు లేవంటూ ఒకరిని విడిచి పెట్టింది. తరువాత

శాలివాహన 1947 శ్రీ విశ్వావసు శ్రావణ శుద్ధ చవితి

లోపలి పేజీలలో...



6లో

ముఖపత్ర కథనం

గగన్‌యాన్‌కు శుభారంభం

కథ

రాజ్యాధికారం

- మూరిశెట్టి గోవింద్

20లో

అంతర్జాతీయం

మోదీ పంచతంత్రం.. దౌత్యానికి దారి దీపం..!

26లో

జాగృతి

సంపాదకీయం

కేసు హైకోర్టుకు వెళ్లింది.

వెన్నులో చలి పుట్టించే ఈ కేసులో నిందితులుగా ఉన్న 12 మందిని కూడా ఇప్పుడు హైకోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. ఇది మహారాష్ట్ర యాంటీ టెర్రరిజం స్క్వాడ్‌ను తీవ్ర ఇరకాటంలోకి నెట్టివేసే పరిణామమే. ఈ కేసును ఆ సంస్థ దర్యాప్తు చేసింది. నిందితులంతా నిషిద్ధ 'స్టూడెంట్స్ ఇస్లామిక్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా'కు చెందినవారని స్క్వాడ్ ఆరోపించింది. అదే సిమి. పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థ లష్కర్ ఏ తాయిబాతో కలసి సిమి పేలుళ్లకు కుట్ర

నిరాశపరచిన తీర్పు

పన్నిందని కోర్టుకు విన్నవించారు. దీనికి రుజువులు లేవని కోర్టు అభిప్రాయపడింది. ఆ పేలుళ్లకు ఉగ్రవాదులు ఏ తరహా బాంబులు వినియోగించారో కూడా దర్యాప్తు సంస్థ సరైన ఆధారాలు చూపలేకపోయిందని కోర్టు ఆరోపించింది. కానీ, నేరం తామే చేశామని అధికారులు హింసపెట్టి ఒప్పించారని చెప్పడంలో నిందితులు విజయం సాధించారని సాక్షాత్తు కోర్టు చెప్పడం కూడా విశేషమే. ఈ తీర్పు మీదే చౌహాన్ తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. చార్టర్డ్ అకౌంటెంట్ విద్యార్థిగా చౌహాన్ ఆరోజు ఖార్–శాంతాక్రూజ్ మధ్య లోకల్ రైలులో ప్రయాణిస్తుండగా సాయంత్రం ఆరు తరువాత పేలుడు సంభవించింది. వెన్నుకు తగిలిన గాయంతో ఆయన చక్రాల కుర్చీకి పరిమితం కావలసి వచ్చింది. అయినా ఆయన 2009లో సీఏ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఆ వృత్తిలోనే స్థిరపడ్డారు. మొదటిరోజులలో కొద్దిసేపు మాత్రమే కూర్చోగలిగేవారు. తరువాత ఫిజియోథెరపీతో 8 గంటలు, తరువాత 12 గంటలు ఇప్పుడు 16 గంటలు చక్రాల కుర్చీ నుంచే అయినా పని చేయగలుగుతున్నారు. ఇది తన విజయమని పేర్కొన్న పది రోజులకే ఆయనను తీర్పు నిరాశలో ముంచెత్తింది. ఇది కేవలం చౌహాన్ ఒక్కరి వేదన కాదు. ద్రోహులు సృష్టించిన విధ్వంసంతో, మతోన్మాదులు కుట్రతో ఛిద్రమైన అనేక కుటుంబాల ఘోష. ఏనాటికీ కోలుకోలేని రీతిలో చితికిపోయిన వేలాది కుటుంబాల వేదన చౌహాన్ ఆవేదనలో వ్యక్తమవుతున్నది. వీరికి న్యాయం జరగలేదన్నదే ఆయన ఆక్రోశం. ఈ సందర్భంలోనే చౌహాన్ ఒక వ్యాఖ్య చేశారు. నేను ఆ పేలుళ్ల కారణమైన ఉగ్రవాదులను క్షమించి, నా జీవితం నేను గడుపుతున్నాను. కానీ ఆ రోజు కనుక నరేంద్ర మోదీ ప్రధాని పదవిలో ఉండి ఉంటే న్యాయం తప్పక జరిగి ఉండేది అని భావిస్తున్నట్టు ఎక్స్‌లో వెల్లడించారు. ఇటీవల పెహల్గామ్ ఉదంతం తరువాత ఉగ్రవాదులకు మోదీ పంపిన సరైన సమాధానమే ఆ రోజు వెళ్లి ఉండేదని చౌహాన్ వ్యాఖ్యానించారు. ఒకటి కాదు రెండు కాదు, పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు దేశంలో జరిపిన ఘోరమైన పేలుళ్లు పది వరకు ఉంటాయి. వాటిలో మృతులంతా అమాయక పౌరులే.

వందమంది దోషులు తప్పించుకున్నా, ఒక్క నిర్దోషి కూడా శిక్షకు గురి కాకూడదంటుంది చట్టం. నిజంగా గొప్ప ఆదర్శం. రైలు పేలుళ్లలో ఆ 13 మంది నిర్దోషులే కావచ్చు. లేదా తప్పించుకుని ఉండొచ్చు కూడా. కానీ పేలుళ్లు జరిగిన మాట నిజం. వందల ప్రాణాలు గాలిలో కలవడం ఇంకా నిజం. రక్తం ధారలు కట్టడం వాస్తవం. కాబట్టి దోషులు ఉన్నారన్న మాట కూడా అంతే నిజం. ఇప్పుడు ఆ దోషులు ఎవరో తేల్చాలి. అది కోర్టుల మీద ఉన్న గురుతర బాధ్యత. నిఘా వ్యవస్థల విధ్యుక్తధర్మం. అది జరిగినప్పుడే మృతులకు ఆత్మశాంతి. వారి కుటుంబాలకు ఉపశమనం. అదే జరగకుంటే పాకిస్తాన్ చిద్విలాసంగా నవ్వుకుంటుంది. ★

40లో

కథ

మా స్వేచ్ఛ

– రత్నాకర్ పెనుమాక



బిహార్‌లో 70 లక్షల దొంగ ఓట్లు? (జాతీయం) – 14
యూపీ ముస్లింల దారెటు? (విశ్లేషణ) – 16
అతివృష్టికి చిగురుటాకుల్లా.. (తెలంగాణ) – 24
మానవాళితో ఏఐయిజమ్.. (టెక్నాలజీ) – 29
వాహనచోదక సబలలు (మహిళ) – 30
మొదటి వ్యవసాయ శాస్త్రగ్రంథం.. (గతమెత్తిన గతం) – 32
వేద విజ్ఞాన వేదిక వైశిష్ట్యం (ఆధ్యాత్మికం) – 34
'కేరళ ముస్లిం అధిక్య రాష్ట్రం అయిపోతోంది!' (చర్చ) – 44
అదిగో...హైదరాబాద్ అంతర్జాతీయ మారథాన్! (క్రీడ) – 43
తండ్రి కల సాకారం చేసిన 'తన్వీ' ది గ్రేట్! (సినిమా) – 50

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం – ఐఎస్ఎస్‌లో 18 రోజులు గడిపిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించిన వ్యోమగామి శుభాంశు శుక్లా సురక్షితంగా భూమికి తిరిగి వచ్చారు. భారతకాలమానం ప్రకారం జులై 15, మధ్యాహ్నం 3.01 గంటలకు అమెరికాలో ప్రైవేటు అంతరిక్ష పరిశోధన సంస్థ స్పేస్‌ఎక్స్‌కు చెందిన 'క్రూ డ్రాగన్ గ్రేస్' వ్యోమనౌక శుక్లాతో పాటుగా మరో ముగ్గురు వ్యోమగాములను అమెరికా లోని కాలిఫోర్నియా రాష్ట్రంలో శాండియాగోకు దగ్గర్లోని పసిఫిక్ సముద్ర తీర ప్రాంతానికి సురక్షితంగా చేర్చింది. స్థానిక కాలమానం ప్రకారం తెల్లవారుజామున 02.31 గంటలకు డ్రాగన్ సముద్ర జలాలపైకి చేరింది. అంతకుమునుపు ఐఎస్ఎస్ నుంచి బయలుదేరిన డ్రాగన్ పసిఫిక్ సముద్ర జలాలకు కొన్ని వేల అడుగుల ఎత్తులో ఉండగా డ్రాగన్‌కు చెందిన డ్రోగ్‌చూట్లు తెరుచుకున్నాయి. అప్పటికి డ్రాగన్ వందల కి.మీ.ల వేగంతో సముద్రం వైపునకు వస్తోంది. డ్రోగ్‌చూట్లు విచ్చుకున్న కారణంగా దాని వేగం గణనీయంగా తగ్గిపోయింది. మరికాసేపటికి దాని వేగాన్ని మరింత తగ్గించడానికి అన్నట్టుగా పారాచూట్లు తెరుచుకున్నాయి. చిక్కటి చీకట్లో ప్రత్యేకమైన వీడియో కెమెరాలతో లైవ్‌లో దర్శనమిస్తున్న డ్రాగన్ ఎక్స్‌రేలో చూస్తున్నట్టుగా పల్చటి గాలిబుడగల మధ్య నుంచి వేలాడుతున్నట్టుగా భూమిపైకి వస్తోంది. అంతా బాగుంది అనుకున్న తరుణంలో దట్టమైన బూడిద రంగు మేఘాలు డ్రాగన్‌ను చుట్టుముట్టాయి. కనపడకుండా చేశాయి. దీంతో భూమ్మీద నుంచి దాని రాకను పర్యవేక్షిస్తున్న స్పేస్ ఎక్స్ బృందం ఒకింత ఉద్విగ్నతకు గురైంది. అయితే కాసేపటికి మబ్బుల నుంచి వెలుపలకు వస్తున్న వ్యోమనౌకను చూసి ఊపిరి పీల్చుకుంది. సముద్రానికి చేరువ అవుతున్న సమయంలో దానిపైకి ఫోకస్ లైట్ పడింది. నింగి నుంచి నేలకు జారుతున్న గాఢమైన ఆకుపచ్చని తారలా డ్రాగన్ వెలిగిపోతూ కనిపించింది. కాసేపటికి అది నెమ్మదిగా సముద్ర జలాల్లోకి ఓ గాలి బుడగలా దిగి తేలియాడసాగింది. తన రంగు మార్చుకుంది. నల్లటి సముద్రంలో తెల్లటి వెలుగుల్లో మెరిసిపోసాగింది. మిషన్ కమాండర్ పెగ్గీ విట్సన్ ఆరు నిముషాల తర్వాత తాము వెలుపలకు రావడానికి సిద్ధంగా ఉన్నాం అంటూ డ్రాగన్ నుంచే స్పేస్‌ఎక్స్ బృందానికి రేడియో సందేశం

గగన్‌యాన్‌కు

భూమి మీదకు క్షేమంగా తిరిగి వచ్చిన శుభాంశు శుక్లా పైన అభినందనలు, శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఇదే విషయమై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎక్స్‌లో పోస్ట్ చేసిన ఓ సందేశంలో శుక్లాకు అభినందనలు తెలిపారు. "రోదసీ యాత్రను ముగించుకొని భూమికి తిరిగి వచ్చిన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాకు హృదయపూర్వక స్వాగతం. యాక్సియోమ్ మిషన్-4 ను అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేర్చడంలో ఒక పైలెట్‌గా ఆయన పోషించిన పాత్ర భారత్ రోదసి పరిశోధనలతో పాటుగా శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అంతర్జాతీయ తోడ్పాటుకు ఒక మైలు రాయిని నెలకొల్పింది" అని రాష్ట్రపతి పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోది శుక్లాకు స్వాగతం పలికారు. ప్రధాని ఎక్స్‌లో రాసు కొచ్చిన ఓ సందేశంలో "అంతరిక్షంలో చరిత్రాత్మక మిషన్‌ను పూర్తి చేసుకొని భూమికి దిగ్విజయంగా తిరిగి వచ్చిన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాకు యావత్ జాతితో కలిసి స్వాగతం పలుకుతున్నాను. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించిన తొలి భారతీయ వ్యోమగామిగా ఆయన ప్రదర్శించిన అంకితభావం, సాహసం, మార్గదర్శక స్ఫూర్తి 140 కోట్ల మంది కలలకు స్ఫూర్తిని ఇచ్చింది. అది మన మానవరహిత మిషన్ – గగన్‌యాన్‌కు మరో మైలు రాయిని నెలకొల్పింది" అని ప్రధాని పేర్కొన్నారు.

లక్నోలో కుటుంబ సభ్యుల సంబరాలు

ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో నివసిస్తున్న శుక్లా తల్లిదండ్రులు అతడు భూమి మీదకు తిరిగి చేరుకోవడాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా చూశారు. భావోద్వేగానికి గురయ్యారు. బంధు, మిత్రులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా శుక్లా తల్లి ఆశా శుక్లా మాట్లాడుతూ, అంతరిక్షంపై చిన్నప్పటి నుంచి పెంచుకున్న మక్కువే అతడిని రోదసీకి పంపించేలా చేసిందని తెలిపారు. శుభాంశు ను క్షేమంగా భూమిపైకి చేర్చినందుకు దేవుడికి కృతజ్ఞతలు చెప్పుకున్నారు. తండ్రి శంభుదయాల్ శుక్లా మాట్లాడుతూ అతడు కుటుంబాన్ని, యావత్ దేశాన్ని గర్వపడేలా చేశారని అన్నారు.

18 రోజులు.. 7 ప్రయోగాలు..!

శుక్లా ఐఎస్ఎస్‌లో ఉన్న కాలంలో ఏడు ప్రయోగాలు చేశారు. ఆయన చేసిన ప్రయోగాల్లో టార్డిగ్రేడ్, మయోజెనిసిస్, పెరట్లో పండించే ఆకుకూర విత్తనాలు, సైనోబ్యాక్టీరియా, మైక్రో ఆల్గే, పంట విత్తనాలు, వాయేజర్ డిస్‌ప్లేలు ఉన్నాయి. మొదటగా టార్డిగ్రేడ్‌లు ఎనిమిది కాళ్ల సూక్ష్మజీవులు. ఇవి అత్యంత ఉష్ణోగ్రతతో కూడిన లేదా రేడియో ధార్మికతతో కూడిన ప్రతికూలవాతావరణంలోనూ జీవించగలవు. శుభాంశు శుక్లా భారత్‌లోని టార్డిగ్రేడ్‌లపై ఐఎస్ఎస్‌లో అధ్యయనం చేశారు. సూక్ష్మ గురుత్వాకర్షణలో అవి మనుగడ సాగించే తీరును, పునరుత్పత్తిని, కాలానుగుణంగా వాటిల్లో వచ్చే మార్పులను పరిశీలించారు. ఇక రెండవ ప్రయోగం మయోజెనిసిస్‌కు సంబంధించినది. ఇది కండరాల్లోని కణాలకు ఉద్దేశించినది. వ్యోమగాములు ఎక్కువ కాలం రోదసీయాత్రలు చేసినప్పుడు వారి కండరాల సాంద్రత క్షీణిస్తుంది. దాంతో అవి బలహీన పడతాయి. భారత వ్యోమగామి ఈ కణాలను సూక్ష్మ గురుత్వాకర్షణకు గురిచేశారు. వాటిలో మార్పులను పరిశీలించారు. ఈ ప్రయోగం ద్వారా వ్యోమగాముల కండరాల సాంద్రత క్షీణించకుండా ఉండటానికి ఉపకరించే మార్గాన్ని కనిపెట్టవచ్చు. శుక్లా దీని

పంపించారు. ఆ సరికే డ్రాగన్‌ను సురక్షితంగా నౌక మీదకు సురక్షితంగా చేర్చడానికి అవసరమైన సిబ్బందితో ఆ చుట్టుపక్కల మోహరించిన స్పీడ్ బోట్లలో ఒకటి వేగంగా నీటిని చీల్చుకుంటూ డ్రాగన్ దగ్గరకు చేరుకుంది. ఎలాంటి వెలుగులు విరజిమ్మని డ్రాగన్ భూమి వాతావరణంలో వేడిమి కారణంగా అది కుంపట్లో కాల్చిన పనస గింజలా కనిపించింది. స్పీడ్ బోట్‌లో ఉన్న ముగ్గురు ఉద్యోగుల్లో ఒకరు పబ్లిక్ పార్కులో రాకెట్‌ను పోలిన జారుడు బల్లపైకి పిల్లలు లంఘించి నట్టుగా వ్యోమనౌక మీదకు ఎగిరి దుమికాడు. డ్రాగన్‌ను తాళ్లతో బంధించి, దానిపైనే ఉండిపోయాడు. ఆ తర్వాత స్పీడ్ బోటు తోడు రాగా షానన్ నౌక దగ్గరకు డ్రాగన్‌ను చేర్చారు. మార్గ మధ్యంలో సిబ్బందిలో మరో వ్యక్తి కూడా డ్రాగన్‌పైకి చేరుకున్నాడు. నౌక మీద నుంచి అక్కడి సిబ్బంది విసిరేసిన తాళ్లను వ్యోమనౌకకు ముడిపెట్టారు. నౌక సిబ్బంది డ్రాగన్‌ను తాళ్లతో నెమ్మదిగా లాగుతుండగా ఆ ఇద్దరూ ఒకరి తర్వాత ఒకరు అన్నట్టుగా సముద్రంలోకి దూకారు. ఈత కొట్టు కుంటూ వెళ్లి వెనకనే వస్తున్న స్పీడ్ బోట్‌ను చేరుకున్నారు. స్పేస్‌ఎక్స్ సిబ్బంది తాళ్లతో లాగుతుండగా షానన్ పైన వృత్తాకారంలో అమర్చిన మెత్తటి పరుపు మీదకు డ్రాగన్ చేరుకుంది. డ్రాగన్‌ను నౌక మీదకు చేర్చడానికి దాదాపు 15 నిముషాలు పట్టింది. సిబ్బందిలో ఇద్దరు డ్రాగన్ తలుపు తీసుకొని లోపలకు అడుగుపెట్టారు. బయట సిబ్బందికి వ్యోమగాములకు చెందిన సామగ్రిని లోపల నుంచే అందించారు.బైట ఉన్న సిబ్బంది ఆ తర్వాత తెరిచి ఉన్న తలుపునకు ఓ చెక్కబల్ల లాంటి దాన్ని చేర్చారు. నలుగురిని బైటకు తీసుకు రావడా నికి అవసరమైన ఏర్పాట్లు చేయడానికి కాస్త సమయం పట్టింది. యాక్సియోమ్-4 మిషన్ కమాండర్, అమెరికా వ్యోమగామి పెగ్గీ విట్సన్‌ను భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3.49 గంటలకు డ్రాగన్ నుంచి వెలుపలకు తీసుకొని వచ్చారు. ఆయన తర్వాత మరో మూడు నిమిషా లకు మిషన్ పైలట్ శుభాంశు శుక్లా, అనంతరం మిషన్ స్పెషలిస్ట్, పోలాండ్ వ్యోమగామి స్వావోష్ ఉజ్‌నాన్‌స్కీ విస్‌నియస్కీ హంగరీకి చెందిన వ్యోమగామి టిబోర్‌కాపు ఒకరి తర్వాత ఒకరు అన్నట్టుగా వెలుపలకు వచ్చారు. నలుగురూ చిరునవ్వులు చిందిస్తూ కనిపించారు.

శుభారంభం

తర్వాత భూమిపైన దొరికే పెసర, మెంతివిత్తనాలను తన కూడా ఐఎస్ఎస్‌కు తీసుకొని వెళ్లారు. వాటిని అక్కడి ట్రేలలో ఉంచారు. మరో ప్రయోగంలో భాగంగా పంట విత్తనాలపై కూడా ఆయన అధ్యయనం చేశారు. తద్వారా అక్కడి వాతా వరణంలో విత్తనాలు, మొక్కల పెరుగుదలను పరిశీలించారు. ఈ రెండు ప్రయోగాలూ భవిష్యత్తులో ఐఎస్ఎస్‌లో ఉండేవారికి ఆహార అవసరాలు తీర్చడానికి ఉపకరిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. శుభాంశు అధ్యయనం చేసిన వాటిలో సైనోబ్యాక్టీరియా కూడా ఉన్నాయి. ఇవి ఆక్సిజన్‌ను, పోషకాలను ఉత్పత్తి చేస్తాయి. వీటిని అధ్యయనం చేయడం ద్వారా ఐఎస్ఎస్‌కు అత్యంత కీలకమైన ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేయడంలో రీసైకిలింగ్ ప్రక్రియను మరింత సమర్థమంతంగా వినియోగించు కోవచ్చు. శుక్లా ప్రయోగాల్లో ఒకటైన మైక్రో ఆల్గే శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయమైన జీవ ఇంధనంగానూ ఉపయోగపడతాయి. వీటిపై అధ్యయనం అంతరిక్షంలో ఇంధన సమస్యల పరిష్కారానికి ఓ దారి చూపుతుంది. శుక్లా నిర్వహించిన ఏడు ప్రయోగాల్లో వాయేజర్ డిస్‌ప్లే ఒకటి. ఈ ప్రయోగం ద్వారా వ్యోమగాములు ఐఎస్ఎస్‌లో కంప్యూటర్లు, తదితర ఎలక్ట్రానిక్ పరికరాలను వినియోగించినప్పుడు అవి వారి మెదడు, కళ్లు, ఇతర శరీర భాగాలపై ఎలాంటి ప్రభావం చూపిస్తుందీ తెలుసుకోవచ్చు.



గుర్తుకొస్తున్నాయి..!

2025

జూన్ 26, గురువారం

నా చిన్ననాటి కు నేటితో నెరవేరింది. ఐస్‌ఎస్‌లోకి తొవిసారిగా అడుగుపెట్టాను అనేకంటే తేలుతూ వచ్చాను అంటే సరిపోతుంది. నాలో ఆనందం ఆకాశాన్ని?! అంటింది. అలా లోపలకు వస్తున్న నన్ను అప్పటికే అక్కడ ఉన్న వ్యోమగాముల్లో ఒకరు ఆవింగనం చేసుకున్నారు. వెల్‌కమ్ డ్రింక్ ఇచ్చారు. ఆ డ్రింక్‌ను తాగుతూ వాళ్లతో మాట కవిపాను. అయినప్పటికీ నా చూపులతో మొత్తం రోడ్సు కేంద్రాన్ని చదివేస్తున్నాను. అప్పుడే ఐస్‌ఎస్ నియమాల గురించి తెలుసుకున్నాను. ఆ తర్వాత అక్కడి ఆనవాయితీ ప్రకారం నాలోని భావోద్వేగాన్ని ఒక ప్రసంగం రూపంలో వినిపించాను. జన్మను ఇచ్చిన తల్లిదండ్రులకు, నన్ను ఇక్కడ దాకా తీసుకొనివచ్చిన నా మాతృభూమికి ధన్యవాదాలు తెవిపాను. ఆ తర్వాత అందరం కవిసి భారరలాత స్థితిలో డిన్నర్ చేశాము.



జూన్ 28, శనివారం

2025

ఈ రోజు నా జీవితంలో ఎంతో ప్రత్యేకమైన రోజు. మన ప్రధాని మోదీజీతో వీడియో కాల్‌లో మాట్లాడాను. వారు భూమి మీద.. నేను ఐస్‌ఎస్‌లో. మీరు భారత జాతీయ పతాకాన్ని అంతరిక్ష కేంద్రంలో ఎగురవేశారు అని మోదీజీ అన్నప్పుడు ఎంతో గర్వంగా అనిపించింది. అదే మాట వారితో అన్నాను. ఈ ఘనత నా ఒక్కడిది కాదు 140 కోట్ల మంది భారతీయులది అని. అందుకు మీరు మాతృభూమికి దూరంగా ఉన్నప్పటికీ కోట్లాది భారతీయుల హృదయాలకు దగ్గరగా ఉన్నారు అని మోదీజీ అన్నారు. ఆ మాట నా హృదయాన్ని తాకింది. నన్ను భావోద్వేగానికి గురిచేసింది. నా పేరును ప్రస్తావిస్తూ మీ పేరులో శుభం ఉంది.. మీ యాత్ర భారత అంతరిక్ష రంగంలో నవయుగానికి శుభారంభం అని మోదీజీ అన్నారు. అంతటి మహానాయకుడు నాకు చేతులు జోడించి నమస్కరిస్తుంటే ఏం చెయ్యాలో అర్థంకాక చేష్టలుడిగిపోయాను. రోడ్సు నుంచి ఏమేం చూశారని ప్రధాని నన్ను అడిగారు. అందుకు సమాధానంగా కొద్దిసేపటి క్రితం కిటికీ నుంచి చూస్తుంటే హవాయి దీవులు కనిపించాయి. ఒక్క రోజులో సూర్యోదయ, సూర్యాస్తమయాలను 16 సార్లు చూశాను అని చెప్పాను. మరి భూమి, భూమిపైన భారత్ ఎలా కనిపించింది అని మోదీజీ అడిగారు. అందుకు బదులుగా రోడ్సు నుంచి చూసినప్పుడు భూమి ఎలాంటి హద్దులు లేకుండా కనిపించింది. దేశాలు కనిపించలేదు. రాష్ట్రాలు అసలే కనిపించలేదు. భూమి మనందరి ఏకైక నివాసంగా కనిపించింది. భారత్‌ను తొవిసారి చూసినప్పుడు మ్యాప్‌లో చూసినదాని కన్నా చాలా పెద్దగా, గొప్పగా కనిపించింది. నా జన్మభూమి ఎంతో అద్భుతమైనది అని ప్రధానితో అన్నారు. నా మాటలకు వారు ఎంతో సంతోషించారు. నన్ను అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. మోదీజీ తో మాట్లాడిన ఘట్టం ఈ డైరీతో పాటుగా నా జ్ఞాపకాల్లో పదిలంగా మిగిలిపోతుంది.



జూలై 8, మంగళవారం 2025

ఈ రోజు మేఘాలయా, అస్సాం రాష్ట్రాల్లో చదువుకుంటున్న బాల బాలికలతో మాట్లాడాను. దీని కోసమని క్యామ్ రేడియోను వాడుకున్నాను. నిజంగా విద్యార్థులంటే ఇలాగే ఉండాలి కదా అని అనిపించింది వాళ్ల మాటలు వింటుంటే. మా మధ్య 10 నిమిషాలపాటు జరిగిన సంభాషణలో 20 ప్రశ్నలు వేశారు. ఉన్నది కొద్ది సమయమే అయినా వాళ్లడిగిన ప్రశ్నలన్నింటికి వాళ్లకు సులభంగా అర్థమయ్యేలా సమాధానాలిచ్చాను. టైమ్ విషయంలో భూమ్మీదలాగానే ఐస్‌ఎస్‌లో సూర్యుడిని పాలో అవుతారా అని ఒక స్టూడెంట్ అడిగాడు. అందుకు నేను ఐస్‌ఎస్‌కు సూర్యుడితో సంబంధం ఉండదు కాబట్టి స్పీన్‌విచ్ మీన్ టైమ్‌ను పాలో అవుతామని చెప్పాను. కొందరు విద్యార్థులు అడిగిన ప్రశ్నలు వ్యోమగామిగా నేను శిక్షణ పొందిన రోజులకు నన్ను తీసుకొనివెళ్లాయి. అయితే 10 నిమిషాలే కాబట్టి అంతా రాపిడ్ ఫైర్ సెషన్‌లాగా సాగిపోయినట్టు నాకు అనిపించింది. ఆరోగ్యపరంగా ఐస్‌ఎస్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇలాంటి అనేక విషయాలను వాళ్లతో పంచుకున్నాను. చివరగా.. తలుచుకుంటే మీలో ఒకరు చంద్రుడి మీద అడుగుపెట్టవచ్చు అని అన్నాను. నా మాటలకు వాళ్లు కేరింతలు కొడుతున్న శబ్దం నాకు క్యామ్ రేడియోలో వినిపించింది.

జూలై 13, ఆదివారం 2025

ఈరోజు ఐస్‌ఎస్‌కు వీడ్కోలు పలికే రోజు. నన్ను, నా దేశాన్ని అంతరిక్షంలో సమున్నతంగా నిలిపిన ఈ యాత్ర చరిత్రాత్మకమైనది. ఇది నాకు మాత్రమే కాకుండా యావత్ భారతావని సమ్మిళిత సాధనకు ఓ మైలురాయి లాంటిది. ఈ మిషన్ మనిషి తలుచుకుంటే ఏదైనా సాధించగలడు అని నిరూపించింది. ఐస్‌ఎస్‌లో మేం చేసిన పదులకొద్దీ ప్రయోగాలు మనదేశంలో యువతకు స్ఫూర్తిని ఇస్తుందని ఆశిస్తున్నాను. తాద్దుల్లేకుండా కన్నకలలను నిజం చేసుకోవడానికి ఇదొక మార్గదర్శిగా మిగిలిపోతుంది. ఇలా అనుకుంటూ వీడ్కోలు ప్రసంగం చేస్తుండగా 1984లో వ్యోమగామి రాకేశ్ శర్మ రోదసి నుంచి పలికిన 'సారే జహాసే అచ్చా..' గుర్తుకొచ్చింది. నేను కూడా అదే పలికాను. బరువెక్కిన హృదయం ఒకవైపు, అనిర్వచనీయమైన ఆనందం మరోవైపు నన్ను కుదిపే స్తుండగా ప్రసంగాన్ని ముగించాను. ఐస్‌ఎస్‌లో ఉన్న వారందరికీ వీడ్కోలు చెప్పాను.

శుక్లా డైరీలో కొన్ని పేజీలు..!

వందల్లో సూర్యోదయాలు

శుభాంశు శుక్లా ఐఎస్ఎస్‌లో ఉన్న కాలంలో భూమి చుట్టూ 310 సార్లు ప్రదక్షిణలు చేశారు. సాధారణంగా భూమి మీద 18 రోజుల్లో 18 సార్లు మాత్రమే సూర్యోదయాన్ని చూడగలం. కానీ శుక్లా అంతే సమయంలో 300కు పైగా సూర్యోదయాలను ప్రత్యక్షంగా వీక్షించారు.

భారతీయ అంతరిక్ష కేంద్రం-బీఏఎస్‌కు బీజం

గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా మరో ముగ్గురు వ్యోమగాములతో కలిసి భూమికి 400 కి.మీ.ల ఎత్తులో ఉన్న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం-ఐఎస్ఎస్‌కు చేరుకోవడం, అక్కడ 18 రోజులు గడిపి 60కి పైగా ప్రయోగాలు చేయడం, భూమికి సురక్షితంగా తిరిగి రావడం భారత అంతరిక్ష ప్రస్థానంలో కొత్త మలుపునకు ఊతమిచ్చింది. మానవులను రోదసికి పంపించి అక్కడ వారితో ప్రయోగాలు చేయించడానికి ఉద్దేశించిన గగన్‌యాన్ ప్రాజెక్టుకు మార్గం సుగమం చేసింది. అదే సమయంలో గగనంలో భారతీయ అంతరిక్ష కేంద్రం-బీఏఎస్ ఏర్పాటుకు బీజం వేసింది. శుక్లాను ఐఎస్ఎస్‌కు పంపించడానికని మనదేశం చేపట్టిన మిషన్‌కు ఉన్న చరిత్రాత్మకమైన, సాంకేతికపరమైన, నిర్వహణాపరమైన ప్రాముఖ్యతను తక్కువ చేసి చూడకూడదు. భారత ప్రభుత్వానికి, భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ-ఇస్రోకు నాసాతో, అమెరికన్ ప్రైవేట్ స్పేస్-టెక్ కంపెనీ యాక్సియోమ్ స్పేస్‌తో చేతులు కలపడం ద్వారా మిషన్‌ను సాకారం చేయడంలో ఎంతో ముందు చూపు ఉంది. ఈ భాగస్వామ్యం అధునాతన రోదసీ పరిశోధనలకు ఒక సంకేతంగా నిలుస్తుంది. ముమ్ముందు అంతరిక్ష పరిశోధనల్లో అంతర్జాతీయ సహకారం, ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యాలు మరింత పెరగడానికి తోడ్పడుతుంది.

భారత్ దేశీయ పరిజ్ఞానంతో మానవులను రోదసిలోకి పంపించడానికి అవసరమైన సామర్థ్యాలను సాధించడమనే దీర్ఘకాలిక లక్ష్యాన్ని తనకు తానుగా ఏర్పరుచుకుంది. అదే సమయంలో భూమికి దగ్గర్లోని కక్ష్యలో బీఏఎస్‌ను ఏర్పాటు చేసుకోవడాన్ని కూడా ఆ లక్ష్యంలో భాగంగా చేసుకుంది. ఇస్రో గగన్‌యాన్ మిషన్‌కు కీలకమైన మానవ అవసరాలకు తగినట్టుగా ఎల్‌వీఎం3 పేరిట అత్యంత శక్తిమంతమైన వాహక నౌకకు ఒక సమగ్రమైన రూపాన్ని ఇచ్చే పనిలో ఉంది. బీఏఎస్ గగన్‌యాన్‌ను అనుసరిస్తున్నట్టుగా రోదసిలో భారత్ ప్రస్థానం ముందుకు సాగనుంది.

అయితే మానవసహిత అంతరిక్ష మిషన్ అత్యంత క్లిష్టమైనది. మిషన్‌కు ప్రణాళిక చేసుకోవడం దగ్గర నుంచి రోదసిలో మనుగడ సాగించడానికి అవసరమైన వ్యవస్థల నిర్వహణలో వ్యోమగాములకు


యాక్సియోమ్ మిషన్-4
నింగి నుంచి నీటికి..!
అన్‌డాకింగ్
14 జులై 2025,
సాయంత్రం
4.30 గంటలు
సాగర ప్రవేశం
15 జులై 2025,
మధ్యాహ్నం 03.01 గంటలు
శాండియాగో తీర ప్రాంతం
ఐఎస్ఎస్‌కు సెలవు
డ్రాగన్ తలుపునకు తాళాలు పడ్డాయి. చివరిసారిగా తనిఖీలు జరిగాయి. పీడనం కలిగించే ధ్రువ్టర్లతో ఐఎస్ఎస్‌కు చెందిన హోర్మోని మాడ్యూల్ నుంచి డ్రాగన్ అన్‌డాక్ ప్రక్రియ పూర్తయ్యింది.
1
నిష్క్రమణ జ్వలనం
డ్రాగన్ ఇంధనాన్ని జ్వలింపజేయడం ద్వారా భూ కక్ష్యలోకి తిరిగి ప్రవేశించడానికి తన మార్గాన్ని సరిచూసుకుంది.
2
3
భూభ్రమణం
భూమి వాతావరణంలోకి తిరిగి ప్రవేశించడానికి తగిన స్థలకాలాదులకు సరితూగేలా భూభ్రమణం చేసింది.
4
సర్వీస్ మాడ్యుల్‌తో తెగతెంపులు
డ్రాగన్ భూమికి దాదాపు 350 కి.మీ.ల ఎత్తులో సర్వీస్ మాడ్యుల్ నుంచి విడిపడింది.
5
వేగ నియంత్రణ
డ్రాగన్ తన వేగాన్ని తగ్గించుకొని, ఒక పద్ధతి ప్రకారం భూమి వాతావరణంలోకి తిరిగి ప్రవేశించడానికి ఇంధనాన్ని మండించింది.
6
7
8
9
డ్రాగన్ శంఖువు ఆకారంలో ఉన్న తన ముందు భాగాన్ని ఉపసంహరించుకుంది. అధికమైన వేడిమిని, గురుత్వాకర్షణ శక్తులను భరించడానికని తన వేడిమి కవచాన్ని భూమివైపునకు తిప్పుతూ గుండ్రంగా తిరిగింది.
పారాచూట్ల మోహరింపు
డ్రాగన్‌కు భూమి మరో 5.5 కి.మీ.ల దూరంలో ఉండగా డ్రాగన్‌ను నిలకడగా ఉంచడానికి పారాచూట్లు రంగంలోకి దిగాయి. ఇక సముద్రం 1.8 కి.మీ.ల దూరంలో ఉండగా నాలుగు పారాచూట్లు తెరుచుకున్నాయి. డ్రాగన్ వేగాన్ని నెమ్మది చేశాయి. సురక్షితంగా సాగర జల ప్రవేశం చేయడానికి దారిచూపాయి.
10
సరిగ్గా మధ్యాహ్నం 03.01 గంటలకు శాండియాగోకు దగ్గర్లోని పసిఫిక్ సాగర జలాల్లోకి డ్రాగన్ దిగింది. తమ పనైపోయినట్టుగా పారాచూట్లు నీటిలో పరుచుకుంటూ వాలిపోయాయి.
11

శిక్షణ వరకు ఇలా కేవలం సాంకేతికంగానే కాకుండా నిర్వహణపరంగానూ అది ఎంతో క్లిష్టమైనది. భారత్‌కు ఈ నేపథ్యంలో గగన్‌యాన్ మిషన్ చేపట్టడానికి ముందు నిర్వహణాపరమైన అనుభవం ఎంతో కావాలి. ఈ ప్రయాణంలో గ్రూప్ కెప్టెన్ శుక్లా పాల్గొన్న లాంటి మిషన్లు అమూల్యమైన అడుగు జాడల్లాంటివి. ఈ దశలో ఇతర దేశాల అంతరిక్ష ఏజెన్సీలతో, ప్రైవేటు భాగస్వాములతో జట్టు కట్టడం ఎంతో ముఖ్యం. భారత్ ఈ క్రమంలో భారతీయ వైమానిక దళం నుంచి ఎంపిక చేసుకున్న శుక్లా సహా నలుగురు అధికారులకు గగారిన్ కాస్మోనాట్ ట్రైనింగ్ సెంటర్‌లో విస్తృతమైన శిక్షణ ఇప్పించడంలో రష్యాతో తనకు ఉన్న పటిష్టమైన దౌత్య సంబంధాలను వినియోగించుకుంటుంది. అమెరికాతో భారత్‌కు ఉన్న మంచి దౌత్య సంబంధాలు శుక్లాతో పాటుగా బ్యాకప్ గ్రూప్ కెప్టెన్ నాయర్‌కు టెక్సాస్‌లోని హూస్టన్‌లో నాసాకు చెందిన జాన్సన్ స్పేస్ సెంటర్‌లో

మిషన్‌కు అవసరమైన ప్రత్యేక శిక్షణ ఇప్పించడంలో ఉపయోగపడ్డాయి. మనదేశం భారత సంతతికి చెందిన తేజ్‌పాల్ భాటియా సీయీవోగా ఉన్న యాక్సియోమ్ స్పేస్ కంపెనీతో భాగస్వామ్యం కుదుర్చుకోవడం ద్వారా మిషన్‌ను కక్ష్యలోకి తీసుకొనివెళ్లడంలో కీలకమైన పాత్ర పోషించిన స్పేస్‌ఎక్స్ రాకెట్ అందుబాటులోకి వచ్చింది. ఇదంతా కూడా ఇస్రోకు గగన్‌యాన్ మిషన్‌కు అవసరమైన విస్తారమైన డేటాను సేకరించు కోవడంలోనూ, మిషన్‌ను మరింత మెరుగుపరుచు కోవడంలోనూ ఉపకరిస్తుంది. శుక్లా ఐఎస్ఎస్‌లో 18 రోజులు ఉండి భద్రంగా తిరిగి భూమికి చేరుకోవడంతో భారత్ ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ మిషన్‌కు మద్దతు లభించినట్టయింది. ఇస్రో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గగన్‌యాన్ మిషన్ ఉద్దేశం ముగ్గురు వ్యోమగాములను వ్యోమనౌకలో భూమి నుంచి 400 కి.మీ.లపైన కక్ష్యలో మూడు రోజులు పరిభ్రమించేలా చేసి, వారిని తిరిగి భూమి మీదకు సురక్షితంగా తీసుకురావడం.

వ్యోమగాముల కలల తీరం - ఐఎస్ఎస్

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం – ఐఎస్ఎస్ భూమిని ఆవరించి ఉన్న కక్ష్యలో పరిభ్రమించే అతిపెద్ద అంతరిక్ష వాహనం. ఇది వ్యోమగాములు, అంతరిక్ష యాత్రికులకు ఓ ఇల్లు. ఐఎస్ఎస్ ఓ అద్వితీయమైన ప్రయోగశాల. దీనిని అనేక దేశాలు కలసికట్టుగా పనిచేసి నిర్మించాయి. వ్యోమగాములు రోదసీలోనే విడివిడిగా ఉన్న భాగాలన్నింటినీ కలపడం ద్వారా ఐఎస్ఎస్‌కు రూపకల్పన చేశారు. ఇది భూమికి దాదాపు 402.336 కి.మీ.ల ఎత్తులో భూమి చుట్టూ పరిభ్రమిస్తుంటుంది. గంటకు 28,163.52 కి.మీ.ల వేగంతో తిరుగుతుంది. దానర్థం అది ప్రతి 90 నిమిషాలకు ఒకసారి భూమి చుట్టూ పరిభ్రమిస్తుంది. అమెరికా సమాఖ్య ప్రభుత్వానికి చెందిన ఓ స్వతంత్ర ఏజెన్సీ ఐన నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్–నాసా రోదసిలో మనుషుల జీవనాన్ని, వనితీరును తెలునుకు నేందుకు దీనిని వినియోగిస్తోంది. ఇలా తెలుసుకున్న విషయాలు భవిష్యత్తులో మానవులను కనీవినీ ఎరుగని రీతిలో రోదసీలోకి పంపించడాన్ని సుసాధ్యం చేస్తుంది.

ఐఎస్ఎస్ తొలి భాగానికి అంకురార్పణ నవంబరు, 1998లో జరిగింది. రష్యాకు చెందిన ఓ రాకెట్ రష్యన్ జార్యా అనే నియంత్రణ మాడ్యూల్‌ను అంతరిక్షంలోకి పంపించింది. అమెరికా దేశానికి చెందిన ఎండీవర్ అనే రోదసీ నౌక రెండు వారాల తర్వాత జార్యాను కక్ష్యలో కలుసుకుంది. అంతరిక్ష సిబ్బంది యూనిటీ నోడ్‌ను జార్యాతో జోడించారు. తర్వాతి రెండేళ్లలో ఐఎస్ఎస్ కోసమని మరిన్ని భాగాలను జోడించారు. మొట్ట మొదటగా ఐఎస్ఎస్ సిబ్బంది నవంబర్ 2, 2000లో చేరుకున్నారు. కాలం గడుస్తున్న కొద్దీ మరిన్ని భాగాల జోడింపుతో నిర్మాణం కొనసాగింది. నాసా, ప్రపంచమంతటా ఉన్న దాని భాగస్వాములు 2011 నాటికి అంతరిక్ష కేంద్రం నిర్మాణాన్ని పూర్తి చేశాయి. ఐఎస్ఎస్ పరిమాణంలో ఓ ఐదు పడక గదుల ఇల్లు లేదా రెండు బోయింగ్ 747 జెట్‌లైనర్లు అంత ఉంటుంది. ఇందులో ఆరుగురికి చోటు ఉంటుంది. అదే ఐఎస్ఎస్‌ను భూమి మీద తూచినప్పుడు దాని బరువు 45,359.237 కిలోలు లేదా 45.359 టన్నులు ఉంటుంది. దీనికి బిగించిన సౌర ఫలకాల అమరిక అంచుల నుంచి కొలిచిన ప్పుడు అది ఓ ఫుట్‌బాల్ స్టేడియం అంత ఉంటుంది. ఇదంతా అమెరికా, రష్యా, జపాన్, ఐరోపా దేశాలు పంపించిన ప్రయోగశాల మాడ్యూల్స్‌ను కలుపుకొని వేసిన లెక్కలు.

ఐఎస్ఎస్‌లో వ్యోమగాములు శాస్త్రీయ పరిశోధన చేసుకోవడానికి ఉపకరించే ప్రయోగశాలలకు తోడు అనేక ఇతర విభాగాలు ఉంటాయి. రష్యా ప్రప్రథమంగా పంపించిన మౌలిక వ్యవస్థలతో కూడిన మాడ్యూళ్లు ఇది పనిచేయడానికి ఎంతగానో అవసరపడతాయి. అవి మానవులు బస చేయడానికి చోటును కూడా సమకూరుస్తాయి. నోడ్స్ అని పిలిచే మాడ్యూళ్లు దీనిలో విభాగాలను ఒకదానితో మరొకదాన్ని అనుసంధానం చేస్తాయి. ఐఎస్ఎస్ తన రెక్కలను చాపుతున్నట్టుగా సౌర ఫలకాలు ఉంటాయి. ఇవి దీనికి విద్యుచ్ఛక్తి కోసమని సూర్యుడి నుంచి సౌర శక్తిని సేకరిస్తాయి. సౌర ఫలకాలు లంగోటీని పోలిన ట్రస్ అనే పొడవైన దాని ఆధారంగా ఐఎస్ఎస్‌కు అనుసంధానమై ఉంటాయి. ట్రస్ పైన అమర్చిన రేడియేటర్లు దీనిలో ఉష్ణోగ్రతను నియంత్రిస్తాయి.

ఐఎస్ఎస్‌కు అనుకొని వెలుపలి వైపు రోబొటిక్ బాహువులు బిగించి ఉంటాయి. ఇవి రోదసి కేంద్రం నిర్మాణంలో ఎంతగానో సాయపడటమే కాకుండా వ్యోమగాములు అందులో నుంచి వెలుపలకు వచ్చి శూన్యంలో నడుస్తున్నప్పుడు వారికి వెన్నుదన్నుగా ఉంటాయి. రోదసి యాత్రికులు వెలుపలకు తెరుచుకునే ఎయిర్‌లాక్స్ గుండా బైటకు వచ్చి అంతరిక్షంలో నడుస్తుంటారు. డాకింగ్ పోర్టులు ఇతర వ్యోమనౌకలను ఐఎస్ఎస్‌తో అనుసంధానం కావడానికి అనుమతిస్తాయి. ఈ పోర్టుల ద్వారానే కొత్త రోదసీ యాత్రికులు, సందర్శకులు ఇక్కడికి చేరుకుంటారు. వారు భూమి నుంచి ఐఎస్ఎస్‌కు చేరుకోవడంలో రష్యన్ సూయిజ్ సేవలందిస్తుంది. రష్యన్ సూయిజ్‌కు చెందిన రోబోటిక్ వ్యోమనౌక ఐఎస్ఎస్‌కు అవసరమైన వస్తువులను డాకింగ్ పోర్టుల ద్వారా సరఫరా చేస్తుంది. స్పేస్‌ఎక్స్‌కు చెందిన అంతరిక్ష నౌకలు కూడా ఇలాంటి పనిలోనే ఉంటాయి. భూమి నుంచి ఐఎస్ఎస్‌కు దేన్నయినా రవాణా చేయడం చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. ఉదాహరణకు ఒక గ్యాలన్ నీరు అంటే 3.78 లీటర్ల నీటిని ఐఎస్ఎస్‌కు చేర్చాలంటే 83,000 డాలర్ల ఖర్చవుతుంది. అందులో నలుగురు వ్యోమగాములు ఉంటారు. వారిలో ఒక్కొక్కరికి తాగడానికి, తదితర అవసరాలకు

రోజుకు 12 గ్యాలన్ల నీరు కావాలి. అంత నీరు పంపించాలంటే నాసాకు ఖర్చు తడిసి మోపెడంత అవుతుంది. అందుకని ఐఎస్ఎస్ అందుబాటులో ఉన్న ప్రతీ నీటి బొట్టును ఒడిసిపట్టే ఓ సంమిశ్రమైన నీటి వ్యవస్థను కలిగి ఉంటుంది. అది పునరుపయోగించే స్నానపు నీరు, అంతకు ముందు ఉండిపోయిన వ్యోమగామి చెమట, మూత్రం, తదితరాలను శుద్ధి చేసిన తర్వాత వచ్చే తాగు నీటిని వ్యోమగాములకు సమకూరు స్తుంది. ఐఎస్ఎస్ అదే సమయంలో అత్యవసరం కోసమని దాదాపు 530 గ్యాలన్ల నీటిని సైతం నిల్వ ఉంచి పెడుతుంది. నాసా నీటి వ్యవస్థలు ఐఎస్ఎస్‌లో నీటి ఎద్దడి లేకుండా మనుషుల నుంచి, పరిశోధన కోసమని తెచ్చిన జంతువుల శ్వాస నుంచి తేమ, చెమట, మూత్రం, నీటి సింకుల నుంచి వాడగా వచ్చిన నీరు, స్నానపు నీటిని సేకరిస్తుంటాయి. ఇదే విషయమై ఐఎస్ఎస్ నీటి వ్యవస్థను అలబామాలో మార్షల్ ఫ్లయిట్ సెంటర్ నుంచి నిర్వహించే లేనె కార్టర్ మాట్లాడుతూ "మీరు అది మూత్రాన్ని శుద్ధి చేయగా వచ్చిన నీరు అని అనుకోనంతవరకు అచ్చం మన దగ్గర బాటిల్‌లో దొరికే నీటిలాగే మంచి రుచిగా ఉంటుంది" అని అన్నారు. అలాగని అక్కడున్న వ్యోమగాములందరూ మూత్రాన్ని శుద్ధి చేయగా వచ్చిన నీటిని తాగుతారు అని అనుకుంటే పొరపాటే. ఐఎస్ఎస్‌లో రెండుగా ఉన్న నీటి వ్యవస్థల్లో ఒకటి అమెరికాది ఐతే మరొకటి రష్యాది. అమెరికా నీటిలో ఎలాంటి మలినాలు లేకుండా ఉండటానికి అయోడిన్ వాడుతుంటే రష్యా మాత్రం అయోడిన్‌కు బదులుగా వెండి లోహాన్ని వినియోగిస్తుంటుంది. భూమికి దాదాపు 400 కి.మీ.ల ఎత్తున ఉన్న ఐఎస్ఎస్‌లో ఉన్న మనుషులకు ఊపిరాడటానికి ఎలక్ట్రోలిసిస్ – విద్యుద్విచ్ఛేదనం అనే ప్రక్రియ పనికొస్తుంది. ఇది ఆక్సిజన్‌ను తయారు చేస్తుంది. ఇందుకోసమని ఆక్సిజన్ ఉత్పాదక వ్యవస్థ –ఓజీఎస్ ఐఎస్ఎస్‌లో ఉంటుంది. ఇది నీటిని ఎలక్ట్రోలైజ్ చేయడం ద్వారా ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇలా ఉత్పత్తి ఐన ఆక్సిజన్‌ను ఐఎస్ఎస్ కేబిన్‌లలోకి పంపిస్తారు. ఓజీఎస్ పర్యావరణ నియంత్రణ, జీవ మద్దతు వ్యవస్థ – ఈసీఎల్ఎస్ఎస్‌లో ఓ భాగంగా పనిచేస్తుంటుంది. ఈసీఎల్ఎస్ఎస్‌లో ఓజీఎస్‌తో పాటుగా నీటిని తిరిగి సేకరించే వ్యవస్థ – డబ్ల్యూఆర్ఎస్ ఉంటుంది. ఓజీఎస్, డబ్ల్యూఆర్ఎస్ ఈ రెండూ కూడా కాడెద్దుల్లా కలిసికట్టుగా పనిచేస్తుంటాయి.

ట్యూబుల్లో ఆహారం నుంచి క్యారెట్ హల్వా దాకా..!

మానవుడు రోదసిలోకి అడుగుపెట్టిన తొలి రోజుల్లో అంటే 1961లో తన ఆకలి తీర్చుకోవడానికి చిన్నపాటి అల్యూమినియం గొట్టాల నుంచి లేహ్యం లాంటి ఆహారాన్ని తినేవాడు. దశాబ్దాలు గడుస్తున్న కొద్దీ పెరుగుతున్న టెక్నాలజీకి తోడు ఇంటి దగ్గర ఏవైతే తింటున్నారో దాదాపు అలాంటి ఆహారాన్ని అంతరిక్షంలో వ్యోమగాములు ఇష్టంగా తినే మంచి రోజులు వచ్చేశాయి. రోదసిలో ఐఎస్ఎస్ ఆవిర్భవించిన కొద్ది రోజులకే అందులో బస చేసిన వారికి మన పుల్కాలను పోలిన టోర్టిల్లాలను రుచి చేసే భాగ్యం దక్కింది. టోర్టిల్లా అప్పటి నుంచి ఇప్పటి వరకు ఐఎస్ఎస్‌కు ఎంతో మంది యాత్రికులు వస్తూపోతున్నప్పటికీ అందరికీ ఇష్టమైన ఆహారంగా నిలిచిపోయింది. టోర్టిల్లాతో ఉన్న సౌలభ్యం ఏమిటంటే దీనితో అల్పాహారం, హామ్‌బర్గర్‌లు, జెల్లీ సాండ్‌విచ్‌లు చేసుకోవచ్చు. ఆ తర్వాతి కాలంలో పిజ్జాలు, కాయగూరలు, పండ్లు, ఐస్‌క్రీమ్ ఐఎస్ఎస్ తలుపు తట్టాయి. వ్యోమగాముల జిహ్వ చాపల్యాన్ని తీర్చాయి. శుభాన్షు శుక్లా తాజాగా ఐఎస్ఎస్‌లో తోటి వ్యోమగాములకు క్యారెట్ హల్వా రుచి చూపించారు.

ఐఎస్ఎస్‌తో ఏదైనా సాధ్యమే

మానవులు నిత్యం రోదసీలో ఉండటాన్ని ఐఎస్ఎస్ సుసాధ్యం చేసింది. ఇది తన కార్యకలాపాలను ప్రారంభించుకున్న నాటి నుంచి మనుష్యులు నిత్యం అందులో ఉంటూనే వస్తున్నారు. వ్యోమగాములు దీంట్లో ఉన్న ప్రయోగశాలలను ఉపయోగించుకుంటూ భూప్రపంచంలో కానీ మరెక్కడ కానీ చేయలేని పరిశోధన చేస్తున్నారు. ఈ పరిశోధన భూమిపైన మానవాళికి ప్రయోజనాలు చేకూరుస్తుంది. అంతరిక్షంలో చేస్తున్న పరిశోధనను మన దైనందిన జీవనంలో వినియోగించుకుంటున్నాం. పరిశోధన ఫలితాలను 'స్పినోఫ్స్' అంటారు. అంటే అనుత్పాదకతలు అని అర్థం.

మానవులు మైక్రో గ్రావిటీ – సూక్ష్మ గురుత్వాకర్షణలో ఎక్కువ కాలం ఉన్నప్పుడు వారి దేహానికి ఏమౌతుందనే దానిపైన శాస్త్రవేత్తలు అధ్యయనం చేస్తుంటారు. నాసా, భాగస్వామ్య దేశాలు అంతరిక్ష నౌకను ఆరోగ్యంగా ఎలా ఉంచేదీ నేర్చుకున్నాయి. నేర్చుకున్న పాఠాలన్నీ కూడా భవిష్యత్తులో చేపట్టే శోధనలకు కీలకమౌతాయి. నాసా ప్రస్తుతం ఇతర ప్రపంచాలను కనుక్కోవడానికి పనికొచ్చే ఓ ప్రణాళికపై కసరత్తు చేస్తోంది. అంతరిక్షంలో ఐఎస్ఎస్ ఏర్పాటుతో ఆ కసరత్తుకు దశాబ్దాల క్రితమే తొలి అడుగు పడింది. నాసా ఐఎస్ఎస్ నుంచి నేర్చుకున్న పాఠాలను రోదసిలో మునుపెన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో దూరతీరాలకు చేరుకునే మానవ సహిత యాత్రలను చేపట్టడానికి వాడుకుంటుంది.

– జాగృతి డెస్క్

వ్యోమగాముల కర్మాగారం

అమెరికాలో నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ – నాసా, స్పేస్ఎక్స్ తరహాలో మనదేశంలో భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ – ఇస్రో వ్యోమగాములను, శాస్త్రవేత్తలను తయారుచేస్తుంటుంది. వారి ద్వారా రోదసిలో పరిశోధనలను చేయిస్తుంటుంది. ఇస్రోలో చేరాలని ఆశించేవారు. ఏరోనాటిక్స్, ఆస్ట్రో ఫిజిక్స్, ఏరోస్పేస్, ఫిజిక్స్, మ్యాథమేటిక్స్, కంప్యూటర్ సైన్స్, కెమిస్ట్రీ లేదా బయాలజీలో ఇంజనీరింగ్ లేదా సాధారణ డిగ్రీ చేసి ఉండాలి. అదే ఇస్రోలో ఉన్నత హోదాల కోసమైతే ఏరోస్పేస్ ఇంజనీరింగ్ లేదా ఆస్ట్రోఫిజిక్స్ ఇంజనీరింగ్‌లో మాస్టర్స్ డిగ్రీ చేసి ఉండాలి. భారత్‌లో ఆస్ట్రోనాట్ ప్రోగ్రామ్‌లకు ప్రవేశాలు ప్రతిభ, ప్రవేశ పరీక్షల ద్వారా జరుగుతాయి. అందుకోసమని సీపీజీయాటీ, ఐఐటీ జేఏఎం, జీఏటీయీ లాంటి ప్రధానమైన ప్రవేశపరీక్షలు ఉన్నాయి. భారత్‌లో స్పేస్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో ఉత్తమ ఇన్‌స్టిట్యూట్‌లుగా ఐఐటీ–మద్రాస్, ఐఐటీ–బాంబే, ఐఐటీ–కాన్పూర్, ఐఐటీ–ఖరగ్‌పూర్, ఐఐటీ–హైదరాబాద్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఐఐఎస్‌టీ), నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) – ధిల్లీ పేరొందాయి.

బిహార్‌లో ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాకు సంబంధించి చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) సక్రమమేనని తాజాగా సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన నేపథ్యంలో బిహార్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో మాత్రమే కాదు దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ చేపట్టడానికి ఎన్నికల సంఘానికి అడ్డంకులు తొలగిపోయాయి. ముఖ్యంగా ఎన్నికల సంఘానికి ఇటువంటి ప్రక్రియ చేపట్టే అధికారం లేదంటూ పిటిషనర్లు చేసిన వాదనలను కోర్టు కొట్టివేసింది. ఇదే సమయంలో ఆధార్, రేషన్ కార్డులను కూడా ఓటర్ల గుర్తింపునకు ఆధారంగా తీసుకోవచ్చని స్పష్టం చేసింది.



బిహార్‌లో 70 లక్షల దొ

ప్రజాప్రాతినిధ్య చట్టం–1950 కింద ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను తయారుచేస్తుంది. ఈ చట్టంలోని 16వ సెక్షన్ కింద పౌరులు కాని వారిని ఎన్నికల జాబితానుంచి తొలగించి, సెక్షన్–18 కింద, 18 సంవత్సరాలు నిండిన వయోజనులను ఈ జాబితాలో చేరుస్తుంది. ఇదే చట్టంలోని 21వ సెక్షన్ ప్రకారం ఎన్నికల సంఘం సరైన కారణాల నేపథ్యంలో ప్రత్యేకంగా సమీక్షించి ఓటర్ల జాబితాను నవీకరించే అధికారాన్ని కలిగివుంటుంది. ఎన్నికల సంఘం చేపట్టే నిరంతర ప్రక్రియ ఇది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కింద బూత్ లెవెల్ ఆఫీసర్లు (బీఎల్ఓ) నియోజకవర్గాల్లోని ఇంటింటికి తిరిగి ఓటర్ల జాబితాను సరిచూసి అవసరమైన మార్పులు చేర్పులతో సవరిస్తారు. ఈ చట్టం కింద గతంలో ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాలో సవరణలు చాలాసార్లు చేపట్టింది. 1952–56, 1957, 1961, 1965, 1966, 1983–84, 1987–88, 1992, 1993, 1995, 2002, 2003, 2004 సంవత్సరాల్లో ఓటర్ల జాబితాలో సవరణలు జరిగాయి. కాగా వచ్చే ఏడాది మే–జూన్ నాటికి అసెంబ్లీ కాల పరిమితులు ముగియనున్న అస్సాం, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో ఎన్నికల సంఘం ఎస్ఐఆర్‌ను ఈ ఏడాదిలోగా ప్రారంభించనుంది. ముందుగా బిహార్‌లో ఎన్నికలు జరుగనున్న తరుణంలో తక్షణం ఇక్కడ ఎస్ఐఆర్ ప్రక్రియను చేపట్టింది. తదనంతరం పశ్చిమబెంగాల్‌లో ఈ ప్రక్రియను చేపడుతుంది.

బిహార్‌లో ఎస్ఐఆర్

ఈ ఏడాది బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం గత జూన్ 24 నుంచి రాష్ట్రంలో ఎస్ఐఆర్‌ను ప్రారంభించింది. ఇంటింటికి తిరిగి ఓటర్ల వివరాలను పరిశీలించినప్పుడు ఆశ్చర్యకరంగా జాబితాలో నేపాల్, బాంగ్లాదేశ్, మయన్మార్‌లనుంచి వలస వచ్చినవారి పేర్లు అధికంగా ఉన్నట్టు తేలింది. వీరు చూపించిన ఆధార్‌కార్డులు, డొమిసిల్ సర్టిఫికెట్లు, రేషన్ కార్డులు అక్రమ మార్గాల ద్వారా సంపాదించినవేనని తేలింది. ఇటువంటి కేసులను ఆగస్టు 1నుంచి 30లోగా విచారించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. విచారణలో అక్రమ వలసదారులని తేలితే వీరి పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తారు.

ఈ చర్య వల్ల రాష్ట్రంలో రాజకీయపరమైన ఉద్రిక్తతలు చోటుచేసుకుంటాయని అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ఈ విధంగా ఓటర్ల జాబితాలో పేర్లు నమోదైన వారంతా విపక్షాలకు అనుకూలురు కావడం గమనార్హం. ఇటువంటి అక్రమ వలసదారులకు, దొడ్డి దారిన ఆధార్‌కార్డులు, రేషన్‌కార్డులు ఇప్పించి ఓటర్ల జాబితాలో వీరి పేర్లను చొప్పించారన్న ఆరోపణలున్నాయి. ఈ పేర్లు తొలగిస్తే విపక్షాల ఓటుబ్యాంకు గండిపడటం ఖాయం. అందువల్లనే కాంగ్రెస్ సహా విపక్షాలు ఈ ఎస్ఐఆర్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. అసలు ఈ ప్రక్రియను ఇప్పుడు చేపట్టడమేంటని అవి ప్రశ్నిస్తున్నాయి. కేవలం బీజేపీకి ప్రయోజనం కలిగించేందుకే ఎన్నికల సంఘం ఇప్పుడు ఈ ప్రక్రియ మొదలుపెట్టిందంటూ గగ్గోలు పెడుతున్నాయి. అయితే ఎన్నికల సంఘం వాదన మరోలా ఉంది. గతంలో ఎస్ఐఆర్ చేపట్టి తర్వాత పట్టణీకరణ, వలసలు పెద్దఎత్తున చోటుచేసుకున్న నేపథ్యంలో ఇప్పుడు ఓటర్ల జాబితాల పరిశీలన తప్పనిసరని స్పష్టం చేస్తోంది. అంతేకాదు ఇటీవలి సంవత్సరాల్లో పట్టణాలకు విపరీతంగా వలసలు పెరిగిన నేపథ్యంలో ఓటర్ల జాబితాను తాజాగా రూపొందించడం అత్యంత అవసరమని స్పష్టం చేసింది. ఎన్నికల సంఘం వాదనను బీజేపీ సమర్థిస్తుండగా, విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పు అనుకూలంగా రావడంతో ఎన్నికల సంఘం ఈ ప్రక్రియను మరింత వేగంగా అమలు జరుపనుంది. బిహార్‌లో 2003లో ఎన్నికల సంఘం ఎస్ఐఆర్‌ను నిర్వహించింది. ఈ ప్రక్రియ కింద అనర్హులైన ఓటర్ల పేర్లను తొలగించి, అర్హులైనవారు, గతంలో జాబితాలో పొరపాటున తమపేర్లు తొల

ంగ ఓట్లు?

గింపునకు గురైనవారి పేర్లను ఎన్నికల సంఘం చేరుస్తుంది. అంతేకాదు వలస వచ్చినవారు లేదా ఇతర ప్రాంతాలనుంచి వచ్చి స్థిరపడినవారి పేర్లను తిరిగి నమోదు చేయడం కూడా ఎస్ఐఆర్‌లో భాగమే. ఎస్ఐఆర్ డిజిటల్ ఇంటిగ్రేషన్‌కు కూడా వెసులుబాటు కల్పిస్తుంది. ఈ విధానం కింద వలసవచ్చినవారు రిమోట్ ఓటింగ్ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. దేశంలో ఈ విధంగా మొబైల్ ఈ-ఓటింగ్ అమలు జరిపిన మొట్టమొదటి రాష్ట్రం బిహార్. మున్సిపల్ ఎన్నికల్లో ఈ-ఎస్ఈసీబీహెచ్ఆర్ యాప్ ద్వారా బ్లాక్ చైన్, ముఖం గుర్తింపు, బయోమెట్రిక్ స్కానింగ్, ఓటర్ ఐ.డి.ని పరిశీలించడం ద్వారా ఓటింగ్ ప్రక్రియను నిర్వహించారు.

88.18% మంది వివరాల సేకరణ

ఎన్నికల సంఘం అందించిన సమాచారం ప్రకారం బిహార్‌లో ఇప్పటి వరకు 6.6 కోట్ల మంది తమ వివరాలను అందజేశారు. అంటే మొత్తం ఓటర్లలో 88.18% మేర ఈ ప్రక్రియ పూర్తి చేసినట్లయింది. జులై 25వ తేదీలోగా రాష్ట్రంలోని ఓటర్లు తమ వివరాలను కమిషన్‌కు అందజేయాలి. మొత్తం ఓటర్లలో 1.59% మంది మరణించారు. అంటే వీరి సంఖ్య 12.5 లక్షలు! అయినప్పటికీ వీరి పేర్లు ఇంకా ఓటర్ల జాబితాలో కొనసాగుతున్నాయి. మరో 17.5లక్షల మంది అంటే 2.2% మంది బిహార్ నుంచి శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారు. వీరు బిహార్‌లో తమ ఓటుహక్కును వినియోగించుకోవడానికి వీల్లేదు. మరో 5.5లక్షల మంది అంటే 0.73 శాతం మంది పేర్లు రెండు సార్లు నమోదయి ఉన్నాయి. ఈ మొత్తాలను పరిశీలిస్తే 35 లక్షల ఓటర్ల పేర్లు జాబితానుంచి తొలగించడం దాదాపు ఖాయంగా కనిపిస్తున్నది. అంటే మొత్తం ఓటర్లలో 4.5%. ఈ తొలగింపుతో రాష్ట్ర ఎన్నికల రాజకీయమే పెద్ద కుదుపునకు లోనుకానున్నది. ముఖ్యంగా ఆర్జేడీ నాయకుడు తేజస్వి యాదవ్ మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గం నుంచి ఒక్కశాతం ఓట్లు తగ్గించినా, సగటున ఒక్కొక్క నియోజకవర్గానికి 3200 ఓట్లు తొలగింపునకు గురవుతాయి. ఈ రకంగా ఓట్లు తొలగించుకుంటూ పోతే మొత్తంమీద 5 శాతం ఓట్లు తగ్గిపోయే ప్రమాదముంది. ఇది ఎన్నికల ఫలితాలను తారుమారు చేస్తుందని హెచ్చరించారు.

అనధికారిక సర్వేలు

అనధికారిక సర్వేల ప్రకారం రాష్ట్రంలో 77 లక్షల మంది పేర్లు సందేహాస్పదంగా మారాయి. అయితే అధికారిక సమాచారం ప్రకారం 35 లక్షల మంది ఇటువంటి ఓటర్ల పేర్లు తొలగించే అవకాశ మున్నట్టు తెలుస్తోంది. వీరిలో చాలామంది ఇతర ప్రాంతాలకు వలసవెళ్లడమో లేక చనిపోవడమో జరిగింది. 2025 జూలై నాటికి ఎన్నికల సంఘం జాబితా ప్రకారం బిహార్‌లో మొత్తం ఓటర్ల సంఖ్య 7.89 కోట్లు. అయితే ఇందులో 7.12కోట్ల మంది మాత్రమే నిజమైన ఓటర్లని, మిగిలిన వారు సందేహాస్పదులన్నది ప్రైవేటు సర్వేలు వెల్లడిస్తున్నాయి! ఇదే నిజమైతే నకిలీ ఓటర్లు 9.7శాతం అధికంగా ఉన్నట్టే లెక్క! ఒక్కొక్క నియోజకవర్గానికి సగటున ఇటువంటి ఓటర్లు 30 వేల వరకు ఉన్నారు. అంటే ఎన్నికల ఫలితాలను ఇటువంటి దొంగ ఓటర్లు తీవ్రంగా ప్రభావితం చేసే స్థితిలో ఉన్నారు. గట్టిపోటీ ఉండే నియోజకవర్గాల్లో తక్కువ మెజారిటీతో అభ్యర్థుల విజయం సాధించడంలో ఈ ఓటర్ల ప్రభావం కీలకంగా ఉంటోంది. స్వాతంత్ర్యానంతరం బిహార్‌లో జరిగిన ఎన్నికలను పరిశీలిస్తే 20 శాతం సీట్లలో, ముఖ్యంగా 14 అసెంబ్లీ స్థానాల్లో అభ్యర్థుల గెలుపు మార్జిన్ 2.5 శాతం ఓట్లుగా తేలింది. వీటిల్లో ఏడు నియోజక వర్గాల్లో అభ్యర్థి విజయానికి కేవలం ఒక్క శాతం ఓట్లు దోహదం చేసినట్టు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో సరైన ధ్రువీకరణ లేని ఓటర్ల పేర్లను కొనసాగించకపోతే ప్రజాస్వామ్య ప్రక్రియకు అర్థం ఉండదు.

2003-2023 మధ్యకాలంలో 1.12 కోట్లమంది బిహార్‌కు చెందిన వయోజన ఓటర్లు ఇతర ప్రాంతాలకు వలసపోయినట్టు ప్రైవేటు సర్వేలు తెలుపుతున్నాయి. అంటే వార్షికంగా సగటున రాష్ట్రం నుంచి 5.5 లక్షల మంది ఇతర ప్రాంతాలకు వలస వెళుతున్నట్టు లెక్క! 2012-25 మధ్యకాలంలో కూడా ఇదే మాదిరి వలసలు తప్పక కొనసాగి ఉంటాయని అంచనాకు రావచ్చు. ఇటువంటి పరిస్థితుల్లో 2012-25 మధ్యకాలంలో 72 లక్షల మంది వలసదారుల పేర్లు అదనంగా ఓటర్ల జాబితాలో చేరినట్లు ఈ సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. అయితే ఈ సమస్య కేవలం బిహార్‌కే పరిమిత మనుకుంటే పొరపాటే. ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఝార్ఖండ్, ఒడిషా రాష్ట్రాలు కూడా ఇదే సమస్యను ఎదుర్కొంటున్నాయి. వీటిని పరిశీలిస్తే ఎన్నికల కమిషన్ ఎస్ఐఆర్‌ను చేపట్టడం ఇప్పటికే ఆలస్యమైందని చెప్పాలి. ఎందుకంటే గత ఎస్ఐఆర్‌ను బిహార్‌లో 2003లో నిర్వహించింది. అంటే 22 సంవత్సరాలు దాటిపోయింది.

మమతమ్మ గొంతులో పచ్చి వెలక్కాయ

పశ్చిమ బెంగాల్‌లో కూడా ఓటర్ల జాబితాలో పెద్దఎత్తున మార్పులు చేయాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించిన నేపథ్యంలో అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి గొంతులో పచ్చివెలక్కాయ పడిన చందంగా మారింది. పశ్చిమ బెంగాల్‌నుంచి లక్షల సంఖ్యలో ప్రజలు ఇతర రాష్ట్రాల్లో బ్లూ కాలర్ ఉద్యోగాల్లో కొనసాగుతున్నారు. ముఖ్యంగా వీరంతా అసంఘటిత రంగంలో పనిచేస్తున్నవారే. 2011 జనగణన ప్రకారం ఈవిధంగా ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లి పనిచేస్తున్న బెంగాలీల సంఖ్య కేవలం 24.1 లక్షలు కానీ ప్రస్తుతం ఈ సంఖ్య మూడుకోట్లు దాటిపోయి ఉంటుందని అంచనా. అయితే ఇతర రాష్ట్రాల్లో వివిధ రకాల వృత్తుల్లో వైట్‌కాలర్ ఉద్యోగాల్లో ఉన్నవారిని ఇందులో చేర్చలేదు. ఇటువంటి వారిలో ఓట్లకోసం బెంగాల్‌కు వచ్చేవారి సంఖ్య చాలా తక్కువనే చెప్పాలి. సీఈఐసీ అనే ఒక ప్రైవేటు సంస్థ నిర్వహించిన సర్వే ప్రకారం ఇతర రాష్ట్రాలకు వలసపోయిన బెంగాలీల సంఖ్య 3.34 కోట్లు! కానీ వెస్ట్ బెంగాల్ మైగ్రెంట్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డులో నమోదు చేసుకున్న వారి సంఖ్య 21.67లక్షలు మాత్రమే. పశ్చిమ బెంగాల్

ప్రభుత్వ సమాచారం ప్రకారం ఈవిధంగా వలసలు ప్రధానంగా ముర్షిదాబాద్, నాదియా, మాల్దా, బీర్‌భూమ్, 24 పరగణాల జిల్లాల నుంచి చోటుచేసుకున్నాయి. ఇవన్నీ దాదాపుగా బాంగ్లాదేశ్ సరిహద్దులో ఉండే జిల్లాలు కావడంతో, ఇక్కడికి బాంగ్లాదేశీయుల వలసలు అధికం. బాంగ్లాదేశీయులంటే 80 శాతం వరకు ముస్లింలే. అయితే వీరెవరికీ పశ్చిమబెంగాల్‌లో జీవనోపాధికి అవకాశాలుండవు కనుక, రెండు మూడు నెలలపాటు ఈ జిల్లాల్లో ఉండి తప్పుడు మార్గాల ద్వారా ఆధార్‌కార్డులు, రేషన్ కార్డులు సంపాదించి, వీటి ఆధారంతో ఇతర రాష్ట్రాలకు వలసపోవటం జరుగుతోంది. ఇటువంటి వారికి అవసరమైన సదుపాయాలన్నీ కల్పించేది తృణమూల్ కాంగ్రెస్ పార్టీనే. అంటే ఈ పార్టీ అధికారంలో ఉన్నంతవరకు తమ భద్రతకు ఢోకా లేదన్న అభిప్రాయం ఈ ముస్లింలలో ఉంటుంది.

ఎన్నికల సమయంలో తృణమూల్ కాంగ్రెస్ ఇతర ప్రాంతాల్లో ఉంటున్న ఈ బాంగ్లాదేశీ ముస్లింలను, అసవరమైన ఖర్చులన్నీ పెట్టుకొని స్వరాష్ట్రానికి రప్పించి ఓటుబ్యాంకుగా ఉపయోగించుకుంటోంది. అంతే కాదు, రాష్ట్రంలో ఇతర పార్టీలకు ఓట్లు వేసేవారిని లేదా ఇతర పార్టీల కార్యకర్తలను బెదిరించడం, హింసకు పాల్పడటానికి కూడా వీరు గూండాలుగా పనికి వస్తున్నారు. స్థానిక బెంగాలీ ముస్లింలు కూడా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం కద్దు. కానీ ఆ విధంగా వెళ్లేవారి సంఖ్య చాలా తక్కువ. అయితే బాంగ్లాదేశ్ ముస్లింలకు జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లక తప్పదు. స్థానిక ఎన్నికలు లేదా అసెంబ్లీ లేదా సాధారణ ఎన్నికలకు ముందు తృణమూల్ కాంగ్రెస్ పెద్ద ఎత్తున తన ఓటర్ల సమీకరణ కార్యక్రమాన్ని చేపడుతుంది.

ముఖ్యంగా ఇతర ప్రాంతాల్లో పనిచేస్తున్న బాంగ్లాదేశ్ వలస కార్మికులను (ముస్లింలు) వారి పేర్లు ఎక్కడ రిజిస్టరయి ఉన్నాయో తెలుసుకొని ఆయా ప్రాంతాలకు తరలిస్తుంది. ఆ విధంగా వారంతా తమకే ఓటువేసే విధంగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటుంది. ఇదే సమయంలో ఇటువంటి ఓటర్లకు చార్జీలు పెట్టుకొని కొంత ముట్టచెబుతుండటంతో వీరంతా గంపగుత్తగా తృణమూల్ కాంగ్రెస్‌కే ఓట్లు వేస్తున్నారు. నిజానికి అంతకుముందు వామపక్షాలు అధికారంలో ఉన్నప్పుడు కూడా ఇదే పద్ధతిని అనుసరించాయి. ఇప్పుడు ఎన్నికల సంఘం ఇటువంటి ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగిస్తే తృణమూల్ కాంగ్రెస్ పుట్టి మునగడం ఖాయం.

బాంగ్లాదేశ్‌లో మొత్తం ఓటర్ల సంఖ్య 7.5కోట్లు కాగా ముస్లిం ఓటర్లు 2.25 కోట్లు. ముస్లిం ఓటర్లు ప్రధానంగా రాష్ట్రంలోని 74 నియోజకవర్గాల్లో కేంద్రీకృతమై ఉన్నారు. మరో 28 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వీరు గెలుపును ప్రభావితం చేసే స్థాయిలో ఉండటం గమనార్హం. ఇటువంటి నియోజకవర్గాల్లో వలస కార్మికుల ఓట్లను తొలగిస్తే ఇది తృణమూల్ కాంగ్రెస్‌కు గట్టి దెబ్బ కాగలదు. దీనికి తోడు పశ్చిమ బెంగాల్‌లో హిందువుల ఓట్లు సుసంఘటితం కావడం ఇప్పటికే మొదలైంది. ఉదాహరణకు నాదియా జిల్లాలో ముస్లింల జనాభా 30 శాతం. వీరిలో చాలామంది ఇతర రాష్ట్రాల్లో జీవనం గడుపుతున్నారు. ఇదే జిల్లాకు చెందిన కాళిగంజ్ అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 2.48 లక్షలు. వీరిలో ముస్లిం ఓటర్ల సంఖ్య 1.43లక్షలు. వీరిలో 43 వేల మంది ఇతర ప్రాంతాల్లో పనిచేస్తున్నారు కనుక వారిని ఈ నియోజకవర్గానికి చెందిన సాధారణ పౌరులుగా పరిగణించరు. ఫలితంగా ఈ 43వేల ఓట్లను ఎన్నికల కమిషన్ తొలగిస్తే, ఈ నియోజకవర్గంలో తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు చాలా కష్టం కాగలదు. ఇదే పరిస్థితి చాలా నియోజకవర్గాల్లో కొనసాగుతున్న నేపథ్యంలో, వలస కార్మికుల పేర్లను తొలగించడం వల్ల రాష్ట్రం మొత్తం మీద వచ్చే ఎన్నికల్లో బీజేపీకి సానుకూలత ఏర్పడగలదు.

2021 అసెంబ్లీ ఎన్నికలను పరిశీలిస్తే దాదాపు 45 నియోజకవర్గాల్లో ముస్లిం ఓటర్లే మెజారిటీగా ఉండటంతో, వీరి ఓట్లతోనే తృణమూల్ కాంగ్రెస్ గెలిచింది. విశేష మేంటంటే ఈ నియోజకవర్గాల్లో పోటీ చేసిన బీజేపీ అభ్యర్థులు గరిష్టంగా 15వేల ఓట్ల తేడాతో ఓటమి చెందడం గమనార్హం. ఈ నేపథ్యంలో వలస ఓట్ల తొలగింపు బీజేపీకి ఎంతటి ప్రయోజనం కాగలదో ఆలోచించవచ్చు.

ఇదే సమయంలో తృణమూల్ కాంగ్రెస్ లక్షలాది బోగస్ ఓట్లను జాబితాలోకి చొప్పిం్డం మరో కారణం. ఎన్నికల సంఘం ఇటువంటి వాటిని కూడా విజయ వంతంగా తొలగిస్తే, అప్పుడు నిజమైన ఓటర్లు మాత్రమే ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకోగలగుతారు. ఇప్పుడు కోర్టు ఎన్నికల సంఘానికి అనుకూలంగా తీర్పు చెప్పడంతో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళన చేపట్టాలని తృణమూల్ కాంగ్రెస్ యోచిస్తోంది. ఏ విధంగానైనా ఈ వలస కార్మికుల పేర్లను ఓటర్ల జాబితానుంచి తొలగించ కుండా చూడాలన్న లక్ష్యంతో తృణమూల్ కాంగ్రెస్ పావులు కదుపుతోంది.

జమలాపురపు విఠల్‌రావు
సీనియర్ జర్నలిస్ట్

స్వతంత్ర భారతదేశంలో ప్రధానిని ఉత్తర ప్రదేశ్ నిర్దేశించేది. ప్రథమ ప్రధాని నెహ్రూ, ఆయన కుమార్తె ఇందిర, ఈమె కుమారుడు రాజీవ్, కోడలు సోనియా, రాజీవ్ కుమారుడు రాహుల్, ఈయన సోదరి ప్రియాంక వాద్రా వీరంతా ఉత్తర ప్రదేశ్ నుంచే లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించారు. ఇప్పటికీ వహిస్తున్నారు. నెహ్రూ, లాల్ బహదూర్‌శాస్త్రి, ఇందిర, చౌధురి చరణ్‌సింగ్, రాజీవ్ గాంధీ, వీపీ సింగ్, చంద్రశేఖర్ ఉత్తరప్రదేశ్ నుంచి ప్రధాని పదవి చేపట్టినవారే. ఇందులో లాల్ బహదూర్ శాస్త్రిని మినహాయిస్తే, మిగిలిన వారి హయాములలో ముస్లిం బుజ్జగింపు ఒక ప్రధాన అంశంగా కనిపిస్తుంది.

యూపీ

ఉత్తరప్రదేశ్‌లో ముస్లిం జనాభా మొత్తం జనాభాలో దాదాపు 19 శాతం. ముస్లింలను అంటకాగితే తప్ప అధికారం అసాధ్యం అన్న దృక్పథాన్ని అక్కడి బీజేపీయేతర నేతలలో పాతుకు పోయేటట్టు చేసినవారు వీరే. ఎక్కడ బుజ్జగింపు రాజకీయాలు తీవ్రంగా ఉన్నాయో అక్కడే అయోధ్య ఉద్యమం బలపడింది. సాంస్కృతిక జాతీయవాదం రాజకీయ పరిస్థితులను మలచింది. దేశంలో అతి పెద్ద బుజ్జగింపు రాజకీయాల కోటను రామబాణం తుత్తునియలు చేసింది. ఆ రామబాణమే కాంగ్రెస్‌ను మరణశయ్య మీదకు చేర్చింది. హిందూత్వం, ఉత్తమ పాలన, శాంతిభద్రతల అవసరం ఇప్పుడు ప్రజలు గుర్తించి దానికి ప్రాధాన్యం ఇస్తున్న బీజేపీ వైపు చూస్తున్నారు. మొత్తంగా ఉత్తరప్రదేశ్‌లో రాజకీయ చిత్రం మారిపోయిందన్నదే ఏకాభిప్రాయం. కానీ ఈ మార్పు భారతీయ సమాజం నుంచి ముస్లింలను వేరు చేసే విధంగా ఉందని కొద్దికాలం నుంచి వ్యాఖ్యానాలు వెలువడుతున్నాయి. ఇది కేవలం కుహనా మేధావులు, ఉదారవాదుల వాచాలత. చాలా కీలక అంశాలు వెల్లడించేందుకు ఈ యూపీ పరిణామం ఒక్కటి చాలు. ముస్లింలు భారతీయ సమాజం నుంచి తమకు తాము దూరంగా జరుగుతున్నారన్నదే అసలు వాస్తవం. నేరపూరిత రాజకీయాలను నమ్ముకుంటూ, పరిపాలనను, ప్రజాస్వామ్యాన్ని నిరోధించేందుకు ప్రయత్నిస్తున్నారు. మెజారిటీ ప్రజల మనోభావాలను

గుర్తించడానికి ఇప్పటికి తమకు ఇష్టం లేదన్న ధోరణినే ప్రదర్శిస్తున్నారు. ఈ ధోరణిని నిలబెడుతూ వస్తున్న ముస్లిం నాయకత్వం ఇప్పుడు మరుగున పడింది. కానీ ఇలాంటి దుస్థితి నుంచి బయటపడి కొత్త నాయకత్వం వెంట నడవవలసిన తరుణంలోను వారు నిర్మాణాత్మకంగా వ్యవహరించడం లేదు.

అయోధ్య పరిణామాలు విశ్వహిందూ పరిషత్‌కు అనుకూలంగా మారడానికి కాంగ్రెస్ తప్పిదాలే కారణమని 1990ల నుంచి ముస్లింలు నమ్మడం మొదలయింది. అలాంటి సమయంలో సామాజిక న్యాయం, సెక్యులరిజం పేరుతో ముస్లింలను తనవైపు ఆకర్షించుకున్న నాయకుడు ములాయం సింగ్ యాదవ్. ముస్లిములు–యాదవుల కలయిక పేరుతో ములాయం బుజ్జగింపునకు కొత్త రూపు తెచ్చాడు. ఈ ప్రయోగంతోనే రాష్ట్రంలో చిరకాలం అధికారంలో ఉన్నారు. ఈయన కుమారుడు అఖిలేశ్ కూడా తండ్రి బాటలోనే నడిచి కొంతవరకు విజయం సాధించాడు. నిజానికి 1982 వరకు ఇదే ఉత్తరప్రదేశ్ రాజకీయ చిత్రపటం.

ముస్లింల దారెటు?

కానీ అదే సమయంలో ఆరంభమైన అయోధ్య ఉద్యమం ఈ చిత్ర పటం రూపురేఖలు మార్చే ప్రక్రియకు కూడా శ్రీకారం చుట్టింది. రాష్ట్రం విషయంలో ప్రతి పరిణామాన్ని నిర్దేశిస్తూ వచ్చిన ముస్లింలు రాజకీయ చిత్రపటంలో ప్రాధాన్యం కోల్పోయారు. బీజేపీ, ఆపై ప్రస్తుత ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్ర రాజకీయాలకే కాదు, దేశ రాజకీయాలకి ముస్లింలే కీలకం అన్న అభిప్రాయం సంపూర్ణంగా పటాపంచలైంది.

ఇప్పుడంటే ఉత్తరప్రదేశ్‌లో ముస్లింలు ప్రాధాన్యం కోల్పోయి ఉండవచ్చు.అంతకు ముందు కేంద్ర రాష్ట్ర రాజకీయాలను ముస్లింలు విశేషంగా ప్రభావితం చేశారు. ఈ వెనకడుగు స్వయంకృతాపరాధంలో భాగమే. ఇంకా, ఇప్పటికీ వీడని విభజన దృష్టి, జిన్నా ఆలోచనా ధోరణి, మధ్యయుగపు మతోన్మాద దృష్టి, ఆధిపత్య దృక్కోణం, హిందువుల పట్ల ప్రదర్శించే చిన్నచూపు కూడా దానికి దోహదపడినాయి. ఇవన్నీ ఆ వర్గాన్నే సామాజికంగా, రాజకీయంగా కొన్ని అడుగులు వెనక్కి వేసేటట్టు చేశాయి. అయోధ్య విషయంలో వారు వేసిన తప్పటడుగు ఈ తప్పిదాలకు పరాకాష్ట. కుహనా సెక్యులరిస్టులు, కాంగ్రెస్, నకిలీ చరిత్రకారులు అంతా కలసి ముస్లింల ఉనికిని ఈ క్రమంలో పలచన చేశారు. రాష్ట్ర జనాభాలో ఐదు శాతం ఉన్న ముస్లింలు తమ ఉనికి గురించి తామే ప్రశ్నించుకునే స్థితిలో పడిపోయారు. దీనికి నిదర్శనమే శాసనసభలో వారి ప్రాతినిధ్యం. రాష్ట్ర జనాభాలో దాదాపు 19 శాతం ఉన్న ముస్లింలు శాసనసభలో 7.7 శాతమే ఉన్నారని ఇటీవల ఒక ప్రముఖ మీడియా సంస్థ వెల్లడించింది. అంటే మొత్తం 403 స్థానాలలో వారివి 31 స్థానాలు. సభలో ముస్లింలు దక్కించుకున్న అత్యధిక స్థానాలు (1947 నుంచి నేటి వరకు) 69. అది 2012లో జరిగింది. అతి తక్కువ స్థానాలు 2017లో వచ్చాయి. అవి 17 స్థానాలు మాత్రమే. యోగి ఆదిత్యనాథ్ అధికారం చేపట్టిన 2017లో ముస్లింలు గెలిచిన స్థానాలు 24.



యోగి ఆదిత్యనాథ్

ఆయన ఒక్క ముస్లిం అభ్యర్థి లేకున్నా అసెంబ్లీలో ఆధిక్యం సాధించి ముస్లింల ప్రాబల్యం అనేది ఒక భ్రమ అని తేల్చారు. ప్రభుత్వం ఏర్పాటు చేశారు. 2022లో 34 స్థానాలు వచ్చినా అవేవీ ముస్లింలు స్వయంగా గెలుచుకున్నవంటే నమ్మడం కష్టం. వారిలో 31 మంది సమాజ్‌వాదీ పార్టీ నుంచి గెలిచినవారే. వీరిలో మళ్లీ అబ్బాస్ అన్సారీ ఎన్నిక చెల్లదని కోర్టు తీర్పు చెప్పడం, ఆ స్థానం కోల్పోవడం జరిగాయి. శాసన మండలిలో వారి ప్రాతినిధ్యం కూడా అంతంత మాత్రమే. 2019లో ఆరుగురు, 2024లో ఐదుగురు ప్రవేశించారు. 2014లో ఎవరూ ఎన్నిక కాలేదు. ప్రస్తుత లోక్‌సభలో కూడా ఉత్తరప్రదేశ్ నుంచి వెళ్లిన వారు ఐదుగురు. ఇక్కడ 80 స్థానాలు ఉన్నాయి. ఈ ఐదుగురిలో నలుగురిని సమాజ్‌వాదీ, ఒకరిని కాంగ్రెస్ పంపాయి.

మారిన పరిస్థితులలో ముస్లిం–యాదవ్ కలయిక ఇక ముందు కూడా అధికారం తెచ్చి పెట్టే వ్యూహం కాలేదని అఖిలేశ్ యాదవ్ కాస్త ఆలస్యంగానే మొత్తానికి గుర్తించారు. అందుకే పీడీఏ (పిచాడా, దళిత్, అల్ప సంఖ్యాకులు) సమీకరణను ఆశ్రయించారు. ఇందులో అల్ప సంఖ్యాకులకు ఆఖరి స్థానమే కేటాయించారు. పైగా దళిత ఓట్ల మీద బీఎస్పీ ఆధిపత్యం సడలిపోవడం, హిందూ స్పృహతో ఓటు వేయడం అనే పరిణామాలు యూపీ రాజకీయాలలో ప్రవేశించాయి. మాయావతి కూడా ముస్లిం ఓటు కంటే ఓబీసీ, కాంగ్రెస్‌ను ఆశ్రయించుకుని ఉన్న దళిత, ఓబీసీ ఓట్ల వైపు మొగ్గు చూపారు. ఇందులో ఏదీ ఆమెకు ఉపకరించలేదు. ఏ వ్యూహమూ ఫలించలేదు. నామమాత్రపు రాజకీయ పక్షంగా మిగిలి ఉంది. మరొక కారణం, మైనారిటీల ఓట్లను దృష్టిలో ఉంచుకుని టికెట్లు ఇచ్చే విధానం కనుమరుగై గెలిచే

ఆజమ్‌ఖాన్

ముక్తార్ అన్సారీ


ఆతీక్ అహ్మద్

అభ్యర్థి, కుల సమీకరణల మేరకు టికెట్లు కేటాయించే విధానం ప్రవేశించింది. ఇలాంటి విధానం వల్ల లాభం పొందినవారే ఆజమ్‌ఖాన్, ముక్తార్ అన్సారీ, ఆతీక్ అహ్మద్. వీళ్లే చిరకాలంగా ఉత్తరప్రదేశ్ రాజకీయాలలో ముస్లింలకు ప్రతినిధులు. మైనారిటీ గొంతు అంటే వీళ్లే. కానీ ఇప్పుడు ఈ ముగ్గురిలో ఎవరూ సభలో లేరు. ఒకరు జైలుకి వెళ్లి అక్కడే చనిపోయాడు. ఇతడి ఎన్నిక చెల్లదని కోర్టు తీర్పు కూడా ఇచ్చింది. ఆతిక్ పోలీస్ ఎన్‌కౌంటర్‌లో చనిపోయాడు. ముగ్గురు కూడా ఆ మేరకు అత్యంత వివాదాస్పదులే. కానీ ముస్లింలలో పట్టు ఉన్నందున ఎస్‌పీ టికెట్లు ఇచ్చింది. అయితే ఇప్పుడు ముస్లింల వైపున కొంచెం క్రియాశీలకంగా ఉన్న నహీద్ హసన్ (కైరానా), ఇర్ఫాన్ సోలంకి (కాన్పూర్) కేసులలో మునిగి పీకల్లోతు కష్టాలలో ఉన్నారు.

యోగి ఆదిత్యనాథ్ 2017లో యూపీ రాజకీయాలలోకి వచ్చారు. అంతకు ముందు బీజేపీ నుంచి కల్యాణ్‌సింగ్, రాజ్‌నాథ్ సింగ్ తదితరులు పాలించినా, యోగి కాలానికి గుణాత్మకమైన రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. వర్గాలు, బుజ్జగింపు రాజకీయాల స్థానంలో పాలనపై దృష్టి, అభివృద్ధి అనే అంశాలకు బలం చేకూరింది. దీనికి హిందూత్వ తాత్త్వికతను ఇచ్చింది. మొత్తం యూపీ రాజకీయమంతా వీటి మీదే ఉందని చెప్పడం ఇక్కడ ఉద్దేశం కాదు. ఇప్పటికీ సమాజ్‌వాదీ పార్టీ తన ప్రభావాన్ని చూపిస్తూనే ఉంది. అది పూర్తి హిందూ వ్యతిరేక పార్టీ. పాలన పేరుతో మైనారిటీల గొంతు నొక్కడమే బీజేపీ ప్రభుత్వం ఉద్దేశమని విపక్షాలు ప్రచారం చేస్తున్నా ప్రజలు యోగినే అభిమానిస్తున్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు ప్రాధాన్యం ఇచ్చినా, దాని ఫలితాలు కనిపిస్తున్నా సమాజ్‌వాదీ నాయకులు మైనారిటీలను అణచివేయడంగానే అభివర్ణిస్తున్నారు. కానీ రాష్ట్ర ప్రజలు ఒక స్థిర నిశ్చయంతో ఉన్నారని విశ్లేషకులు చెబుతున్నారు. హిందూత్వను, అభివృద్ధిని, సమర్థ పాలనను సమపాళ్లలో నడుపుతున్న యోగి నాయకత్వాన్ని ప్రజలు ఇప్పుడే విస్మరించడం కష్టమని వారి అభిప్రాయం. ప్రస్తుతం యూపీ రాజకీయాలను హిందుత్వ నిర్దేశిస్తున్నది. ఈ అంశాన్ని దేశంలోని ఏ రాజకీయ పార్టీ విస్మరించినా వాస్తవికతకు దూరంగా ఉన్నట్టేనని విశ్లేషకులు చెబుతున్నారు. ఇంతకాలం ముస్లింలు అంటూ, ముస్లిం యాదవ్ కలయిక అంటూ పలికిన అఖిలేశ్ ఇప్పుడు మైనారిటీ అన్న పదమే పలుకుతున్నారు. అయోధ్య ఉద్యమాన్ని బోనులో నిలపడానికి, ముస్లిం ఓట్లను కాపాడుకోవడానికి 1992 నుంచి 2010 వరకు బీజేపీయేతర పార్టీలు కాపాడుకుంటూ వచ్చిన సెక్యులరిజం ఇప్పుడు పటాపంచలయింది. కారణం–అది బుజ్జగింపు రాజకీయాలలో భాగమే కానీ, నిర్మాణాత్మకమైన ఉద్యమంగా ఏనాడూ దేశంలో లేదు. ఆఖరికి నెహ్రూ కాలంలోను ఇదొక ఊహాజనితమైన ఆదర్శంగానే ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కూడా భావించాయని చెప్పడానికి అనేక ఆధారాలు ఉన్నాయి. నిజానికి రాజకీయ పండితులను, విశ్లేషకులను కూడా ఇవాళ్టి యూపీ రాజకీయ పరిస్థితి ఒకింత గందరగోళంలోకి నెట్టినట్టు కనిపిస్తుంది. చట్టసభలలో ముస్లిం ప్రాతినిధ్యం ఉండడం అవసరమనే వారు భావిస్తున్నారు. కానీ ముస్లింలకు టికెట్లు ఇచ్చి గెలిపించవలసిందని వీరు రాజకీయ పక్షాలను నేరుగా కోరలేరు. అలా కోరితే పరిణామాలు వేరుగా ఉంటాయి. ముస్లింలు బరిలో ఉంటే ఓటు వేయడానికి అన్ని వర్గాలు ముందుకు రాకపోవడం ఒక వాస్తవం. అలాంటి పరిస్థితిని సృష్టించుకున్నవారూ ముస్లింలే. ఎందుకంటే ముస్లింలు ముస్లింలకే ఓటు వేస్తారు. ఉదాహరణకు సమాజ్‌వాదీ పార్టీ హిందువుకు సీటు ఇచ్చి, బీఎస్‌పీ ముస్లింకు సీటు ఇస్తే ముస్లింలు సమాజ్‌వాదీ బంధాన్ని తుంగలో తొక్కి ముస్లింకు ఓటు వేస్తారు. కాంగ్రెస్ కూడా ఇదే పరిస్థితిని చూస్తున్నది. దీనికి బీజేపీని చాలాకాలం తప్పు పట్టినా ఇప్పుడు వాస్తవాలను గుర్తించక తప్పడం లేదు. ఇవన్నీ ఉన్నా, భిన్నత్వంలో ఏకత్వం సూత్రం బలహీన పడకుండా ఏదో ఒక దారిలో ముస్లింలను చట్టసభల లోకి పంపాలని విశ్లేషకులు అభిప్రాయపడే స్థితికి యూపీ రాజకీయం చేరింది. చిత్రం ఏమిటంటే, ముస్లిం మతోన్మాదాన్ని నివారించే బాధ్యత ముస్లింల మీద కూడా ఉందని ఏనాడూ ఒక్క మేధావి కూడా చెప్పడు. అలాగే మతమే చూడొద్దు, సంస్కృతి, సిద్ధాంతం ఆధారంగానో, అభ్యర్థి గుణగణాలను బట్టో ఓటు వేయండి, మీ చుట్టూ మీరే బరి గీసుకోకండి అని ముస్లింలకు చెప్పే ఏ విశ్లేషకుడు కానరాడు. ఏ మేధావి పట్టించుకోడు. నిజానికి ఎస్‌పీ వంటి పార్టీ వైఖరి ఏనాటికీ ముస్లింలకు మేలు చేసేది కాదు. 2024 ఎన్నికలలో ఈ పార్టీ అత్యంత వివాదాస్పదుడు, జైలులో ఉన్న ఎమ్మెల్యే ఆజంఖాన్‌ను ఎన్నికల ప్రచారంలో స్టార్ కేంపెయినర్‌గా నియమించుకుంది. ఇది బుజ్జగింపు ధోరణిలో వికృతికి పరాకాష్ట అయినా ముస్లింల ఆధిక్యం ఉన్న అని స్థానాలలోను సమాజ్‌వాదీ మట్టి కరిచింది. దేశం, బుజ్జగింపు రాజకీయాలు గుర్తించి తీరవలసిన మరొక పరిణామం కూడా ఉంది. అది కుందార్కి అసెంబ్లీ ఫలితం. ఇది సంభాల్ లోక్‌సభ పరిధి లోనిది. ఇక్కడ ఎంపీ జియా ఉర్ రహమాన్ బార్క్. ఈ అసెంబ్లీ నియోజక వర్గంలో 60 శాతం ముస్లింలు. కానీ ఇక్కడ బీజేపీ అభ్యర్థి రామ్‌వీర్ సింగ్ గెలిచారు. 76 శాతం ఓట్లు ఆయనకు వచ్చాయి. మూడు దశాబ్దాల తరువాత బీజేపీ గెలిచింది. ఇది బుజ్జగింపు రాజకీయ చరిత్ర నేర్వాల్సిన గుణపాఠం. ఇప్పుడు యూపీలో బీజేపీయేతర రాజకీయ శిబిరంలో నాయకత్వం లేదు. ప్రధానంగా ముస్లింలకు ఈ లోటు ఉంది. ఈ స్థానాన్ని భర్తీ చేసేందుకు ప్రధానంగా ఇద్దరు పోటీ పడుతున్నట్టు కనిపిస్తుంది. అందులో ఒకరు ఎంఐఎం పార్టీ నాయకుడు అసదుద్దీన్ ఒవైసీ. రెండోవారు ఆజాద్ సమాజ్ పార్టీ నాయకుడు చంద్రశేఖర్ ఆజాద్. కానీ ఎస్‌పీ సాగించిన విచ్ఛిన్నకర ధోరణికి వీరిద్దరు కొనసాగింపును మాత్రమే ఇవ్వగలరు. కాబట్టి ముస్లిం ప్రాతినిధ్యం పెరగడానికి మెరుగైన, పురోగమన దృక్పథం కలిగిన, మతోన్మాదం ప్రభావంలో లేని వారిని ఎంచుకోవాలి. ఆతిక్‌లను, ఆజమ్ ఖాన్‌లను, తాజాగా వెలుగులోకి వచ్చిన జలాలుద్దీన్ (చాహంగూర్ బాబా)లను ముస్లింలు ఇకనైనా వదిలించుకుంటే మంచిది. యూపీ ముస్లింలలో వచ్చే మార్పు దేశానికి మంచి చేస్తుంది. అది అంతిమంగా ముస్లిం సమాజానికే మేలు అవుతుంది. కాగా రాష్ట్రంలో పరిస్థితులను మెరుగు పరిచే క్రమంలో యోగి, తన పాలనలో ఉద్యోగ స్వామ్యం తెస్తున్న వికృతులను గమనించవలసి ఉంటుందని చాలామందే చెబుతున్నారు.

– జాగృతి డెస్క్

INTO YOUR LIFE, WE BRING LIGHT, WARMTH, & STRENGTH.

INTO YOUR LIFE, WE BRING SURYA ROSHNI.

Surya Roshni is the trusted companion bringing light, warmth, and care to every moment.
From purity in every sip to safe spaces, we bring innovation and reliability into your life.
Let's brighten up your world together!

Consumer Lighting | Steel & PVC Pipes | Fans | Appliances | Professional Lighting

I am SURYA | 50 YEARS OF TRUST | DURABLE PRODUCTS | ASSURED QUALITY

SURYA ROSHNI LIMITED | www.surya.co.in | surya | surya_roshni | surya.roshni | surya-roshni

Email: info@surya.in Tel.: +91-11-47108000

కథ

నేనొక రోజు రాత్రి తిరప్తి బస్టాండ్లో పడుకొని, తెల్లార్జావన బస్టాండు ముందుడే అంబేద్కర్ విగ్రహం ముందొచ్చి కూసున్నాను. తెల్లారి పొద్దు పుట్టింది.

ఆకిలికి కడుపులో పేగులు మెలి తిరగతా వుండాయి. వొచ్చి పోయే బస్సుల్తో జనాల్తో రోడ్డంతా తోమ్రంగా ఉంది. నాకెదురుగా టీ అంగిట్లో పర్సోళ్లు అంటే, కొండకొచ్చినోళ్లు టీ నీళ్లు ఉఫ్! ఉఫ్! అని ఆర్సి ఆర్సి తాగతా వుండారు.

ఆ టీనీళ్లన్నా తాగదావనుకొంటే నా చేతిలో చిల్లి గవ్వలేదు. పోనీ యవుర్నన్నా అడగదావనుకొంటే "యాం నీకు కన్ను గుడ్డా? కాలు గుడ్డా? దున్న పోతు మాదిరిగా వుండావు. పన్జేసుకొని బతకచ్చు గదా!" అంటారేవో ననే భయం.

రోడ్లో ఒక మడిసి బియ్యం మూట ఎత్తీ ఎత్తలేక అవస్త పడ్తావుంటే, నేనెత్తక పొయి బస్టాండ్లో దించేసి రూపాయో అర్ద రూపాయో ఇస్తాడనుకొని చూస్తే, ఆ మడిసి సల్లంగా బతుకు నాయనా! అని పొయినాడు. ఇదంతా చూస్తే నాకు ఇచిత్రంగా తోస్తాది ఆ మడిసి బియ్యం మూటను కొనగలిగినాడు కాని, మొయ్యలేడు. నేను మొయ్యగలను కాని, కొనలేను యట్టుందో చూడండి.

ఇట్ట ఆలాసెన జేసుకొంటా మల్లా వొచ్చి ఆడనే కూసున్నాను. నా బతుకు జూసి నాకే అయ్యో మనిపించి దుఃఖం తన్ను కొచ్చింది. కండ్లల్లో నీళ్లు కమ్మి జలజలా రాలతా వుంటే పై గుడ్డ తీసి తుడుసు కొంటా ఉండాను. ఇంతలో ఎవురో ఒక మడిసొచ్చి "ఏవూరయా! నీది అంబేద్కర్ విగ్రహం ముందు కూసోని యాడస్తా వుండావు" అని అడిగినాడు.

నేనా మాటకు సవాదానం చెప్పకుండా గమ్మొనై పొయినాను. అయినా ఆ మడిసి వొదల్లేదు. "ఏవూరని అడిగితే చెప్పనంటా వేంది"



రాజ్యభారం

మూరిశెట్టి గోవింద్

అని మల్లా అడిగినాడు.

నాకు కోపమొచ్చేసి "రొండ్రోజుల్నించి నేను పస్తు. నీకు చెప్పితే నువ్వేవన్నా అర్సబోతావా? తీర్సబో తావా? అని అడిగినాను.

ఆ మడిసి "ఆకిల్తో ఉండావా? అయితే రా! టీ తీసిస్తాను తాగుదువ" అని పిల్సకపొయి, నాకొక టీ తీసిచ్చి, ఆ మడిసొక టీ తాగినాక "ఇప్పుడు చెప్పు ఏ వూరు? నీది" అని అడిగినాడు.

నేను "అయా! నా పేరు యంగటేసు మావు యానాదోళ్లం. మాది పచ్చాపలం కాడ సామిరెడ్డి కండిగ" అన్నాను.

ఆయన మల్లా అడిగినాడు "నీది పచ్చాపల వయితే అంబేద్కర్ విగ్రహం ముందు కూసోని ఎందుకేడస్తా వుండావు"ని.

నేను "యాందిరా ఈ మడిసి వొదిలేటిగా లేదని, యాష్టగానే "నన్నీ గెతులు పట్టిచింది ఆ మహన్న బావుడే గదా! అందుకే ఆయన దగ్గిరే కూచోని నా గోష్టంతా సెప్పుకొని యాడస్తా వుండా" అన్నాను.

ఆయన నాకల్ల యగాదిగా చూసి "ఆయన నిన్ను గెతులు పట్టించినాడా? ఆయన రాసిన రాజ్యాంగవే గదా ఇప్పుడు నడస్తా వుండేది. మీ యానాదోళ్లకు రిజర్వేషన్లు వచ్చినాయంటే అది ఆయన దయవల్లే గదా!" అన్నాడు.

నేను "అదే గదయా! ఆయన జేసిన మిస్టీకు" అన్నాను.

ఆయన ఎట్ట మిస్టీకు మీకు రిజర్వేషన్లు తెచ్చింది మిస్టీకా? రాజ్యాదికారం కల్పించింది మిస్టీకా? అని అడిగినాడు.

నేను "అయా! ముందు నేను చెప్పేది ఇంటావా? మల్లి గావాలంటే నువ్వెనైనా మాటాడుదువు" అన్నాను.

ఆయన "సరే! నువ్వే చెప్పబ్బా!" అని నా పక్కన్నే కూసున్నాడు.

నేను "సెప్పేది మొదులు బెట్టినాను. అది యండాకాలం పన్లేవీ లేదు. మళ్లంతా కోసి వొబ్బుళ్లయి పొయి యలికలు పట్టే దానిక్కూడా యవురూ పలిచేదిలేదు. పాములు పట్టి తోళ్ళుదీసి అమ్మదావను కొంటే ఈ గవుర్మెంటోడు యప్పుడో తెగీ తెగని కత్తితో మా గొంతు కోసేసినట్టు పాములు పట్ట గూడదని రూలొకటి జేసేసినాడు. కూలి నాలీలికి పోదావన్నా పిల్సేవోళ్లు లేరు.

పోనీ గమ్మోనుందావనుకుంటే నేను గమ్మో నుంటాను నా కడుపు ఊరికా ఉంటిందా? ఉండదు గదా! మా ఇండ్లల్లో రేపు మాపుకని ఇరుపు పెట్టుకోం రేపెట్ట మాపెట్టని మాకు లేదు. ఆ పొద్దు గడ్సే దాని గురించే ఆలాసెన జేస్తాం యాం జేద్దావా? అని ఆలాసెన జేసి నేను మా ఇంట్లే దాన్ని యావే! ఆ తంగపారా! ఊదర దుత్తెత్తుకొని రా! యాడన్నా పొయి యలిక కలుగులు లోడకొద్దావ" ని సెప్పినాను.

ఆవె యత్తకొచ్చి ఇచ్చింది. ముందు నేను తంగపారా ఊదర దుత్తెకొని పోతావుంటే, యనక అలివేలు సిక్కం సంకకు తగిలించుకొని కత్తి చేత బట్టుకొచ్చింది ఇద్దురూ యలబారినాం. యలికలు పల్తె కాలంలో వడ్ల గిలకలు తిసకపొయి మనం గాదెల్లో దాసి పెట్టుకున్నట్టు అయి కలుగుల్లో దాసిపెట్టుకుంటాయి. పైరు పచ్చ లేని కాలంలో తినే దానికని. అట్టా కలుగొకటి లోడుకొంటే సాలు ఇంచు మించు పది పొళ్ల వడ్ల గింజలు దొరకతాయి. పైగా కూరకూ యత్తుక్కోవలసిన పనిలేదు ఆ యలికలే సరిపోతాయి.

అందుకని పాపిరెడ్డని ఉండాడు ఆయని మడికాడికి పొయి కలుగొకటి కనబడితే తొవ్వుకుంటా ఉండాము. మా ఇంట్లేది కలుగులో మట్టి తీస్తా వుంది. అప్పుడొచ్చి యవురో యంగటేసయ్యా! యంగటేసయ్యా! అని పిలిస్తే, యవురబ్బా! అని తిరిగి చూసినాను. పిల్సింది యవురో గాదు మాజీ సరపంచి కొండారెడ్డి.

ఆయనికి నాతో పెద్దగా పనుండదు ఉన్నా ఇంత గవురంగా యప్పుడూ పిల్సింది లేదు. వొరే! యానాదోడా! అనే పిలస్తాడు ఈ పొద్దేదేందో యంగటేసయ్యా! అని పిలిస్తే నాకే అరుసోద్దెవై పొయి "యాందయో! ఇట్టా వొస్తివి" అని అడిగినాను.

ఆయన "వొరే! నువు నక్క తోక తొక్కినావురా" అన్నాడు.

నేను "నానేడ నక్క తోక తొక్కినానయా!" అన్నాను.

ఆయన ఇసుక్కుంటా "వొరే! నీ బోటి బుర్ర లేనోణ్ణి యద్దల బేరానికి పంపిస్తే ఎర్రగా వుండే యద్దును ఎనపైకి నల్లగా వుండే యద్దును నలపైకి అడిగినాడంట అట్టుంది నీ యవ్వారం. నక్క తోకంటే నక్క తోక కాదురా! నీకు అదురుష్టం పట్టిందని అర్థం" అన్నాడు.

నేను నవ్వతా "దేనికయా! అదురుష్టం యలికి బొక్కలు పంది కుక్క బొక్కలు లోడుకొనే దానికా" అన్నాను.

ఆయన "ఈ సారి అదురుష్టం ఎలిక బొక్కలు లోడుకొనే దానికి గాదు గాని, ముందు నువ్వు ఎలబారు తరవాత చెప్పతాను" అన్నాడు.

ఆయన సెప్పేది నాకు ఒకిటీ అర్థం కాలా. అందుకే మల్లా అడిగినా "యాందయో! నక్క తోకంటావు అదురుష్టవంటావు ఇంతకూ యాంది ఇసోసవు" అన్నాను. ఆయన అసలు సంగతి బైట



పెట్టకుండా "ఈ తంగపారా ఊదర దుత్త ఆడ పారేసి ఇంటికి పొయి తెలంగా గుడ్లేవన్నా ఉంటే కట్టుకొని యలబారు మండలాఫీసుకు పోవాల" అన్నాడు.

నేను "తెల్లంగా గుడ్లలు నాకేడివయా! కావాలంటే ఇట్టనే వొస్తాను" అన్నాను.

ఆయన "ఇట్టనే రాకూడదురా! నువ్వీ ఇరవై యూళ్లకూ కాబోయే సరపంచివి" అని సెప్పినాడు. నేను "ఈ సరపంచులు గిరపంచులూ నాకెందుకయో! నేనేదో ఈ కలుగులు తొవ్వుకొంటే నాలుగు పొల్ల వొడ్లగింజలొస్తాయి ఈ పూట డిస్థింది నాకు" అన్నాను.

ఆయన "వారే! నీకు ఓకు వొంపులు తెల్దు, వొగాతగా లేదు. గాడిదకేం తెల్సు గందోడి వాసనని ఉండాది నీ కత యలబారు రా! పోదాం" అన్నాడు.

నేను "ఇంగెవుర్నన్నా సూడు నా వల్ల కాదయో!" అన్నాను. ఆయన వదల కుండా "వారే! ఈ పంచాయ తీలో ఉండేది నువ్వొక్కడివేరా యానాదోడివి. అంబేద్కర్ పోతా పోతా గమ్మోని పోకుండా. మీ యానాదోళ్లకు గూడా రాజ్యాధికారం ఉండాలని రాసేసి పొయినాడు. దానికి తగినట్టు ఈ గవర్న మెంటోడు ఎద్దీనిందంటే గాట్లో కట్టేయండని ఈ పంచాయతీలో యానాదోళ్లుండారా? లేదా? ఉంటే ఎంత? మందుండారనేది చూడకుండా మీకు రిజర్వేషన్ చేసి పంపిచ్చేసినారు. నువు రాక తప్పదు" అన్నాడు.

కొండంత రెడ్డొచ్చి కొంగు బట్టుకొంటే ఎట్ట గాదనేదని సామెత. ఆయనొచ్చి ఇన్ని చెప్పినాక గూడా పోకపోతే బాగుండదని నేను తంగపారా ఊదరదుత్త మా అలివేలు చేతికిచ్చేసి, పోతా పోతా దోవలో ఉండే బాయిలో గబుళ్లని దూకి

మల్లొక నాడు పాపిరెడ్డోళ్లని ఉండారులే వాళ్లు మడి కోస్తావుండారని తెల్సి మా ఇంట్లో దాన్ని పిల్సుకొని పొయినాను. ఇరవై ముప్పై మంది కోస్తావుండారు. మేవూ పొయి వొంగినాం కోస్తామని పాపిరెడ్డి బార్య మమ్మల్ని మడిలో కాలు పెట్టనియ్య లేదు "వొద్దంటే వొద్దు నువు సరపంచిగా వుండి మాకు పనికొస్తే పలానోళ్లు సర్పంచి అని గూడా చూడకుండా మడి కొయ్యించుకుంటా ఉండారని మమ్మల్నంటారు. కావాలంటే పదిపొల్ల గింజలిస్తాను" పొండి అనేసింది.

మట్టీ గిట్టీ కడుక్కొని పైకొచ్చినాను.

మారు కట్టుకొనే దానికి నా దగ్గిర గుడ్లేడివి? ఆయనే ఒక పంచా సొక్కాయి తెచ్చిచ్చినాడు. పంచెట్టనో ఒకట్ట మడ్సి మొలతాడులో దోపేసినాను. మట్టగోసి పెట్టుకొని తిరిగేనాకు యనిది మూర పంచ మడతేసి కట్టుకొనే కొద్దికి గాలి గూడా ఆడలేదు.

యలబారేటప్పుడు మా అలివేల్ను గూడా రమ్మని పిల్సినాను "నువు గూడా రాయే! పోదావని. అదేవో వస్తాననింది ఆయనే వొప్పుకోలేదు. "అదెందుకు రా! ఇంటి కాడుంటిందిలే నువు రా! సాలు" అన్నాడు.

నేను "అయా! దాన్నొదిలి పెట్టి నేను యాడికీ పొయింది లేదు. యాడికి పోవాలన్నా జతగా పోతాం వస్తాం" అన్నాను.

ఆయన "ఒక్క పూటకే దాన్ని నక్కెత్తక పోదు గాని, అది ఈణ్ణే ఉంటింది నువు యలబారురా!" అని నన్ను పిల్సకపొయినాడు.

పోవాలంటే నా దగ్గిర దమ్మిడీ యాడిది. ఆయనే రానూ పోనూ చార్జీ పెట్టి పిల్సక పొయినాడు. ఆడ మండలాఫీసులో ఆఫీసర్లు కొన్ని కాయితాల మింద నా దగ్గిర ఏలి ముద్రలెయ్యించుకొని పంపిచ్చేసినారు. అంతే ఆయనే నన్నొక పూటకూళ్ల అంగిడికి పిల్సకపొయి రొండు సంగటి ముద్దలు అంత తలకాయ కూర పెట్టించినాడు. కూర బలే రుతువుగా ఉండింది సందేళ ఇంటికొచ్చేసినాను.

మల్లొక వారానికి నన్ను పంచాయతీ ఆపీసుకు పిల్సకపొయి కుర్జీ ఏసి కూసోబెట్టి నాకొక శాలవా కప్పి పూల మాలేసి "నువ్వే సరపంచ" ని సెప్పినారు. మల్ల పంచాయతీ మీటింగు గూడా జరిగింది ఆడ గూడా నేనేవీ మాటాడలేదు అంతా ఆయనే మాటాడినాడు.

మల్లొక రొండ్రోజులు మనవూ సరపంచి అయి పొయినావని కలలు గంటా ఇంట్లో ఉండి పొయినాను. మనం సరపంచి అయిపొయినావని ఉంటాం కడుపు ఊరికా ఉంటిందా? ఉండదు గదా! అందుకే తెల్లార్తో లేసి యాడన్నా రొండు ఎలికి బొక్కలు లోడుకుంటే వడ్ల గిలకలన్నా వస్తాయని తంగ పారా ఊదర దుత్తెత్తుకొని యలబారి నెల్లేపల్లి గోయిందరెడ్డని ఉండాడులే ఆయని సేనికాడికి పొయినాను. ఆడ రొండు కలుగులు కనబడితే తొవ్వుకుంటా వుండాను.

ఇంతలో ఆ నెల్లేపల్లి గోయిందరెడ్డి పరిగెత్తుకొంటా వొచ్చి "వారే! యంగటేసా! ఏం జేస్తా వుండావురా! సరపంచిగా ఉండి ఎలికి బొక్కలు లోడ్తావా" అని అడిగినాడు.

నేను "యావయా! సరపంచికి కడుపుండదా? ఆకిలుండదా? పస్తయా! కడగా పో! నేనీ బొక్కలు లోడుకొంటే ఒక పూట పొద్దు పోతాది" అన్నాను.

ఆయన "వారే! వారే! దొరక్క దొరక్క నా చేనే దొరికిందా? నీకు. పలాని గోయిందరెడ్డి సరపంచి దగ్గిర కూడా ఎలికలు పట్టిస్తా వుండాడు అనుకొనే దానికా వొద్దు కడగా పోరా! సావీ!" అని పంపిచ్చేసి నాడు.

మల్లొక నాడు పాపిరెడ్డోళ్లని ఉండారులే వాళ్లు మడి కోస్తావుండారని తెల్సి మా ఇంట్లో దాన్ని పిల్సుకొని పొయినాను. ఇరవై ముప్పై మంది కోస్తావుండారు. మేవూ పొయి వొంగినాం కోస్తామని పాపిరెడ్డి బార్య మమ్మల్ని మడిలో కాలు



పెట్టనియ్య లేదు "వొద్దంటే వొద్దు నువు సరపంచిగా వుండి మాకు పనికొస్తే పలానోళ్లు సర్పంచి అని గూడా చూడకుండా మడి కొయ్యించుకుంటా ఉండారని మమ్మల్నంటారు. కావాలంటే పదిపొళ్ల గింజలిస్తాను" పొండి అనేసింది.

ఆవె పదిపొళ్ల గింజలిస్తే రొండు దినాలకు పొద్దు పోతాది మల్ల మావూలే గదా! అందుకని దానికి శాస్పిత పరిష్కారం సూద్దావని కొండారెడ్డి దగ్గిరికి పొయి "అయా! నువు జేసిన పనికి నీళ్లల్లో ఉండే చాపను గెడ్డనేసినట్టు అయిపొయింది నా పని. పేరుకు సరపంచినే గాని ఇంట్లో పొయి రగల్లేదు.

యవురికి పనికి పొయినా నువు సరపంచివి రాగూడదంటా వుండారు. పనీబాట లేకుండా నేనేట్ట బతకాల. నాకేవన్నా భూవులా నేలలా వొరగద్దానుండే వోడిని బాయిలో తోసేసినట్టు వొద్దూ వొద్దూ అని సెప్పతా వుంటే గూడా నన్ను తీసకపొయి ఈ రొంపిలో దించేస్తివి

ఇంట్లో పొయి రగిలి నాలుగు దినాలేమో అవతావుంది. నా పెండ్లామొక పక్క నన్ను "మింగను మెతుకు లేదు మీసాలకు సంపంగి సమురా ఈ సరపంచులూ గిరపంచులు మనకొద్దు ఈ మాట కొండారెడ్డికి సెప్పేయి మన బతుకేరవ మనం సూసుకొందాం అంటావుంది" అని సెప్పినాను.

ఆయన కొంసేపు ఆలాసెన జేసి "నిజవే! నువు సర్పంచిగా ఉండి పన్లకు పోయేది లోటు. ఆ లోటు నీకే గాదు మాకు గూడా. నువు సర్పంచి వనే సంగతి ఇక్కడ మాకు సుట్టు పక్కలుండే వోళ్లకు దా తెల్సు. తిరపతి అట్ట బోతే తెలియదు గదా! అందుకే నువు తిరపతి కల్ల బొయి పన్లు జేసుకొని వారానికొకసారి ఇంటికొచ్చి పో! వచ్చినప్పుడు యాడన్న సంతకాలు ఏలిముద్రలు పెట్టాల్సినవి ఉంటే పెట్టి పోదువులే" అన్నాడు.

నేను "ఆడ బొయి నేనేం పని చేసేదయా! ఆడేవన్నా యలికలు పట్టే పనుంటాదా? కుందేళ్లు యంట్రవలు దొరకతాయా? యాటాడే దానికి" అని అడిగినాను.

ఆయనికి కోపమొచ్చేసినట్టుంది "వొరే! నీ యానాది బుద్ది పోనిచ్చుకున్నావు గాదు. ఆడ చేసుకోవాల్నే గాని లెక్కలేనన్ని పన్లుంటాయి. తిరపతిలో రిక్షా తొక్కుకొంటే బతికి పోవచ్చు. రిక్షావోళ్లు, ఎక్కితే పది దిగితే పది రూపాయలు పెరుక్కొంటారు. లేదా మూట్లు మోసే పనికిపో ఇట్టుండే మూట అట్టేస్తే మూటకు రూపాయ పెరుక్కొంటారు" అని సెప్పినాడు.

ముందు నేను మా బాసేల్ని గూడా పిల్సక పోదావనుకున్నాను యందుకంటే మా యానాదోళ్లం యాడికి పొయినా జతగా పోతాం వొకర్నొదిలి ఒకరుండలేం. మల్ల పొయిన సోట యట్టుందో యావోనని దాన్తో "నువు ఈడనే వుంటే నేను వారం దినాలుండి ఇల్లూ గిల్లూ చూసుకొస్తాను. మల్ల గావాలంటే కాపరం పెడదావ "చెప్పేసి తిరప్తి కొచ్చేసినాను.

ఆడ నాకు తెల్సినోడుంటే "యాడన్నా ఒక రిక్షా బాడిక్కి తీసియబ్బా! తొక్కుకుంటాన"ని అడిగితే తొడక్కపొయి తీసిచ్చినాడు. దినానికి పణిండు రూపాయల బాడిగని. నేను రిచ్చా తీసకపొయి కిష్టాపరం ఠానా కాడ బెట్టుకొంటే పక్క రిచ్చా వోడు "నీది యా యూనియన్" అని అడిగినాడు.

నేను "రిచ్చా తొక్కాలంటే యూనియన్లో ఉండాల్నా" అని అడిగినాను. ఆ మడిసి "నువ్వు యాదో ఒక యూనియన్లో ఉంటేనే రిచ్చా తొక్కాల లేదంటే తొక్క గూడదు" అన్నాడు.

నేను "యూనియన్లో జేరాలంటే యాం జెయ్యాల" అని అడిగినాను. ఆ మడిసి "యూనియన్లో చేరాలంటే నూరు రూపాయలు గట్టి రసీదు తీసుకోవాల" అన్నాడు.

ఆ మాటతో నాకు అర్థవై పొయింది నేనా నూరు రూపాయలు కట్టలేను. రిచ్చా తొక్కలేనని, రిచ్చా తీసకపొయి ఇచ్చేసి వొచ్చేసినాను. రొండు దినాలు రైలు టేసన్లల్లో పడుకొని పస్తు ఆకిలికి నిద్ర పట్టలేదు. తెల్లార్తో లేసి కర్నాలీదికి పొయినాను అడేవన్న పని దొరకదేమోనని.

ఆడ లారీకి మూట్లెక్కిస్తా వుంటే "నేనూ యక్కిస్తా" ని పొయినాను.వాళ్లు "నువు యూనియన్లో ఉండావా" అని అడిగినారు. నేను లేదని సెప్పినాను. వాళ్లు "లేకపోతే కుదర్దన్నారు" వొచ్చేసినాను.

ఆయన "ఇప్పుడు బతికేదానికి నీకేం గావాల" అని అడిగినాడు. నేను "ముందు మాకు భూమో బుట్రో ఇచ్చి బతుకేరవ సూపెట్టి, మేం పస్తు లేకుండా ఉంటే, అప్పుడు కూటి మింద కూర మాదిరిగా ఈ పదవులు గిదవులు. మింగను మెతుకులేదు మీసాలకు సంపంగి సమురని తినే దానికి తిండి లేకుండా ఈ పదవులూ గిదవులెందుకు మాకు" అన్నాను.

పోనీ బష్టాండులోనన్నా మూటలు మోద్దావని పోతే ఆడ గూడా యూనియన్లో ఉండాల్నారు. "ఇంగ నేనెట్ట బతకాల" అని ఆయన్ని అడిగినాను.

ఆయన "ఇప్పుడు బతికేదానికి నీకేం గావాల" అని అడిగినాడు. నేను "ముందు మాకు భూమో బుట్రో ఇచ్చి బతుకేరవ సూపెట్టి, మేం పస్తు లేకుండా ఉంటే, అప్పుడు కూటి మింద కూర మాదిరిగా ఈ పదవులు గిదవులు. మింగను మెతుకులేదు మీసాలకు సంపంగి సమురని తినే దానికి తిండి లేకుండా ఈ పదవులూ గిదవులెందుకు మాకు" అన్నాను.

ఆయన పది రూపాయలు నా చేతిలో బెట్టి "మద్యాణం తిను మల్లీ వొచ్చి కనబతాను" అని పొయినాడు అంతే, మల్ల రానేలేదు. ఇద్దో వస్తాడు అద్దో వస్తాడని నేను చూస్తావుంటే, ఊర్లోనించి కొండారెడ్డి గసపోసుకుంటా వొచ్చి "ఏవిరా! ఎన్ని సోట్ల నిన్ను ఎతికేది" అని అడిగినాడు.

ఆ మాటతో నాకు కోపమొచ్చేసి "నా బతుకు బష్టాండై పొయ్యింటే ఇంగేడ ఉండమంటావయా!" అన్నాను.

ఆయన "సరే గాని యలబారు పోదాం" అన్నాడు.

నేను "వొచ్చి ఆడేం సెయ్యాలయా!" అన్నాను.

ఆయన "నిన్ను గురించి ఈ పొద్దు మెయిన్ పేపర్లో పెద్ద పెద్ద అక్షరాలతో ఏసుకున్నాను గదా! అంబేద్కర్ విగ్రహం ముందు కూసోని తన గోడు యళ్లబోసు కున్న ఎస్టీ సర్పంచి యంగటేసయ్యని అందుకే నిన్ను చూసేదానికి రేపు మనూరికి కలెక్టర్ వొస్తా వుండాడు యలబారు" అన్నాడు

అప్పుడర్థ వయ్యింది నాకు నిన్న మాట్లాడిన మడిసే నా గురించి పేపరుకిచ్చి ఇదంతా చేసి నాడని అంతే యలబారి ఇంటికి పొయినాను. మర్సరోజు కలెక్టర్ మా గుడిసెకొచ్చి నాతో గూడా కూసున్నాడు. నన్ను ఆయన పక్కన కూసోబెట్టుకొని నా భుజం మింద చెయ్యేసి "యంగటేసయ్యా! నీకు నేనుండాను బయపడొద్దు నువు బతికేదానికి అయిదెకరాల భూవిస్తాను" నీకు ఇల్లు కట్టిస్తాను సాలునా" అన్నాడు.

నేను "నాకు సాలు సారూ! నా మాదిరిగా మా యానాదోళ్లు ఇంగా శానా మందుండారు. ఆళ్లకు గూడా నాకు ఇచ్చినట్టే ఇస్తే, పైరు జేసుకొని బతకతారు" అని సెప్పినాను. ఆయన తప్పకుండా చేస్తాన" ని ఆఫీసర్లకు చెప్పేసి పొయినాడు.

మల్లొక రొండు నెల్లుకంతా ఎమ్మార్వో వొచ్చి నా పేరు మీద అయిదెకరాల భూమి పట్టా ఇచ్చి రైతుల్తో సవానంగా నాకు మిద్దిల్లు కూడా కట్టిచ్చినాడు. ఇప్పుడు నేనా అయిదెకరాల భూవి పైరు జేసుకొంటా నన్ను నమ్ముకున్నోళ్లకు మంచి జేస్తా ఆ అంబేత్కర్ దర్మాన బాగనే ఉండాను. ★

అతివృష్టికి చిగురుటా

సంవత్సరాలు గడుస్తున్నాయి. ప్రభుత్వాలు మారుతున్నాయి. కానీ, హైదరాబాద్‌ను పట్టిన ముంపు భూతం వదిలిపెట్టడం లేదు. రహదారులను విస్తరించాం, ఫ్లై ఓవర్లు నిర్మించాం, నిర్మిస్తున్నామని చెప్పుకున్న, చెప్పుకుంటున్న గత, వర్తమాన ప్రభుత్వాలు ఏటా వర్షాకాలంలో ఎదురవుతున్న ముంపు భూతాన్ని మాత్రం పారద్రోలలేకపోయాయి. ప్రభుత్వం ప్రజల కష్టాలను పరిష్కరించలేక పోతోంది. రాష్ట్రమంతా ఇదే పరిస్థితి. వర్షాలకు సంతోషించాలో, వరదల ఇబ్బందులకు బాధపడాలో తెలియని స్థితి ఒక్కరోజునే (18న) గరిష్ఠంగా 11.5 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఓ మాదిరి వర్షం పడిందంటేనే రోడ్లు కాలువలను తలపిస్తాయి. లోతట్టు ప్రాంతాలు చెరువులుగా మారిపోతాయి. నాలాలు పొంగి పొర్లుతాయి. ముంపు ప్రాంతాల్లోని ఇళ్లు, వాటిలోని సామగ్రి కూడా నీళ్లలో తేలియాడుతాయి. ఇక, ఇటీవల కురిసిన కుండపోత వర్షం పునారావృతమైతే చెప్పుకోవడానికి కూడా ధైర్యం చాలని పరిస్థితులు ఎదురవుతాయి. గడిచిన వారంలో హైదరాబాద్‌ను ముంచెత్తిన వర్షంతో రోడ్లన్నీ నదులను తలపించాయి. వాహనాలు నీట మునిగే పరిస్థితి నెలకొంది. చిన్నపాటి నుంచి ఓ మాదిరి పడినా రోడ్లమీద వాహనాలు ఎక్కడికక్కడే నిలిచి పోతున్నాయి. అవి ముందుకు కదిలే పరిస్థితి కనిపించదు. పది నిమిషాల్లో చేరుకోవాల్సిన గమ్యానికి గంటకు పైగా పడుతోంది. పని ప్రదేశాల నుంచి, ఇతర పనులకు బయటకు వెళ్లిన వాళ్లు ఇంటికి చేరాలంటే నరకం కనిపిస్తుంది. గంటల తరబడి వర్షంలో నానుతూ తడిసి ముద్దవుతున్నారు. వాహనాల్లో వెళ్లేకంటే.. నడిచి వెళ్తే తొందరగా ఇళ్లు చేరతామన్న భావన జనంలో వచ్చే పరిస్థితి నెలకొందంటే హైదరాబాద్‌లో వర్షం కష్టాలు ఏ స్థాయిలో తిష్టవేసుకు కూర్చున్నాయో అర్థం చేసుకోవచ్చు.

ప్రధానంగా జూలై 18వ తేదీ మిట్ట మధ్యాహ్నం దంచి కొట్టిన వర్షానికి హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలు ఒక రకంగా మునిగిపోయాయి. ఇక సైబరాబాద్ పరిధిలో ఐటీ ప్రాంతం ట్రాఫిక్‌లో చిక్కుబడి పోయింది. ఆ తర్వాత కూడా దాదాపు రోజూ పలుమార్లు ఏదో ఒక ప్రాంతంలో వర్షాలు కురుస్తూ ప్రజలకు పరీక్ష పెడుతున్నాయి. ఈసారి అయితే ఏకంగా ఫ్లైఓవర్‌పైనే వాహనాలు సగానికి సగం మునిగేలా వరద నీరు ప్రవహించిందంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.

వర్షాలు జన జీవనానికి అత్యవసరమే. కానీ, భారి వర్షాలు కురుస్తాయనీ, లోతట్టు ప్రాంతాలు మునుగుతాయనీ, రోడ్లమీద ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయనీ ముందే తెలిసినప్పటికీ అధికార యంత్రాంగం చేపడుతున్న ముందు జాగ్రత్త చర్యలు, ప్రభుత్వ పర్యవేక్షణ అంతంతమాత్రమే. జులై 18 నాటి వర్షం ఓ రకంగా హైదరాబాద్‌ను ముంచేసింది. ఏకధాటిగా కురిసిన భారీ వర్షానికి చాలా ప్రాంతాల్లో వరదనీరు చేరింది. చాలా చోట్ల జనం ట్రాఫిక్ జామ్‌తో నరకయాతన యాతన పడ్డారు. కుండపోత వర్షానికి జనజీవనం స్తంభించింది. గాలి దుమారంతో చాలా ప్రాంతాల్లో చెట్లు విరిగిపడటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఓ వైపు ముంచెత్తిన నీళ్లు, మరోవైపు రోడ్లమీద ట్రాఫిక్‌జామ్.. ఇంకోవైపు చిమ్మ చీకట్లో జనం తీవ్ర ఇబ్బంది పడ్డారు. చాలా ప్రాంతాల్లో రోడ్ల మీద నీటిలో వాహనాలు మునిగి పోయాయి. జనం నడిచి కూడా ముందుకు వెళ్లలేని పరిస్థితి. ఆయా ప్రాంతాలను పెద్ద మొత్తంలో ముంచెత్తిన వరద నీటితో ఇళ్లలోకి కూడా నీళ్లు చేరి సామగ్రి అంతా నీటిలో తేలియాడింది. చాలా ప్రాంతాల్లో జనం తమ ఇళ్లకు చేరుకోవడానికి స్థానికులు సహకరించాల్సి వచ్చింది. ఒక సాయంత్రం వేళ స్కూళ్లు విడిచిపెట్టే సమయానికి ఈ పరిస్థితి నెలకొనడంతో విద్యార్థులు కూడా ఇళ్లకు వెళ్లేందుకు ఇబ్బందులు పడ్డారు.

ట్రాఫిక్ జామ్ అనగానే గుర్తొచ్చేది సైబరాబాద్ పరిధిలోని ఐటీ కారిడార్ ప్రాంతం. సాధారణంగానే నిత్యం ఆ ప్రాంతంలోని రోడ్లన్నీ రద్దీ మయమవుతాయి. అలాంటిది వర్షాలు దంచికొట్టినప్పటి పరిస్థితిని ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. చిన్న వాన పడినా ట్రాఫిక్ జామ్‌తో ఇబ్బంది పడుతున్నారు. భారీవర్షానికి ఐటీ కారిడార్‌లో వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద నీరు చేరి రోడ్లు మొత్తం చెరువులను తలపిస్తున్నాయి.

ప్రధానంగా మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం ప్రాంతాల్లో వర్షం పడినప్పుడల్లా రోడ్లన్నీ వాహనాలతో నిండిపోతున్నాయి. ఓల్డ్ ముంబై హైవే మీద కూడా ఈ ప్రభావం కనిపిస్తోంది. గచ్చిబౌలి బయోడైవర్సిటీ నుంచి ఐకియా మార్గంలో, గచ్చిబౌలి–నానక్ రామ్ గూడ, మియాపూర్– గచ్చిబౌలి మార్గాల్లో ఒక మోస్తరు వర్షానికి రోడ్లు కాలువలుగా మారిపోతున్నాయి. ముఖ్యంగా శిల్పారామం ఎదురు బస్టాప్, కొత్తగూడ బస్టాప్, మాదాపూర్‌బాటా షోరూం, నెక్టార్ గార్డెన్, రాయదుర్గం మెట్రో స్టేషన్ కింద, బయోడైవర్సిటీ జంక్షన్, ఐఐఐటీ ఎదురుగా, గచ్చిబౌలి ఏఈ ఆఫీస్, రాడిసన్ హోటల్, ఐకియా వెనకాల రోడ్లపై వరదనీరు నిలిచిపోతోంది. ఈ నీరు తగ్గి, వాహనాలు ముందుకు కదలడానికి సగటున 2 గంటల పడుతోంది.

మూడు, నాలుగు వరుసల రోడ్డులో కార్లు, బస్సులు, బైకులు ఒకటి, రెండు వరుసలలోనే వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంటోంది. జేఎన్‌టీయూ నుంచి ఐకియా మీదుగా బయోడైవర్సిటీ రూట్ రెండు వైపులా, షేక్‌పేట్ నుంచి ఖాజాగూడ మీదుగా గచ్చిబౌలి, లింగంపల్లి నుంచి గచ్చిబౌలి మార్గం అంతా ట్రాఫిక్ నిలిచిపోతోంది. లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి మునిగిపోతోంది. దీంతో ఐటీ కారిడార్‌కు వెళ్లే ఉద్యోగులు, వాహనదారులు నల్లగండ్ల ఫ్లై ఓవర్ మీదుగా హైటెక్ సిటీకి చేరుకుంటున్నారు. ఫలితంగా ఆ రోడ్డు రద్దీగా

ఫ్లైఓవర్‌పై వర్షపు నీరు

కుల్లా వాడవాడలు..

మారిపోతోంది. ఆల్విన్ ఎక్స్ రోడ్డు నుంచి గచ్చి బౌలి రూట్‌లో ప్రధాన రోడ్లలో వెళ్లే వాహనాలతో ఎంత ట్రాఫిక్ జామ్ అవుతుందో, ప్రత్యామ్నాయ మార్గంలోనూ అంతే ఉంటుంది.

ఫ్లై ఓవర్‌పై వర్షపు నీరు చేరడం కనీవినీ ఎరగం. గతంలో ఎన్నడూ లేని విధంగా ఫ్లై ఓవర్, అండర్ పాస్, జంక్షన్ నీట మునగడం చర్చనీయాంశంగా మారింది. దీనికి హైడ్రా మాన్‌సూన్, జీహెచ్ఎంసీ అధికారులు బాధ్యత వహించాల్సిందేనని వాహన దారులు పేర్కొంటున్నారు.. మ్యాన్‌హోల్స్ కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం వచ్చినప్పుడు ఎప్పటికప్పుడు వరద నీరు వెళ్లేలా ప్రతి ఫ్లై ఓవర్‌పై ప్రతి 20 అడుగులకు ఓ రంధ్రం ద్వారా, కిందికి ఓ పైపును అమర్చుతారు. కానీ నిర్వహణ లోపం కారణంగా అవి చెత్త, ప్లాస్టిక్ కాగితాలతో నిండిపోతున్నాయి.

దాదాపుగా అన్ని రంధ్రాల్లో అలా చెత్త పేరుకుపోవడంతో వరద నీరు కిందికి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఉదాహరణకు అంజయ్యనగర్ నుంచి కొండాపూర్ ఆర్టీఏ ఆఫీస్ వరకు ఉన్న కొత్తగూడ ఫ్లై ఓవర్‌పై దాదాపు మూడు అడుగుల లోతు నీరు చేరింది.

వరద నీటిని పరిగణనలోకి తీసుకోకుండా సరైన ప్లాన్ లేకుండా కొత్తగూడ జంక్షన్‌లో అండర్ పాస్‌ను ఏర్పాటు చేశారని విమర్శలున్నాయి. భారీ వర్షం వచ్చినప్పుడు వరద నీటితో నిండిపోవడం, వాహనాల రాకపోకలు స్తంభించడం జరుగుతూనే ఉంది. మోటార్లు కాలిపోవడంతో వరదను తొలగించే వీలు లేకపోవడం వల్ల అండర్ పాస్ పూర్తిగా నిండిపోయింది. డీజిల్ ఇంజన్లతో రాత్రంతా వరద నీటిని తోడాల్సి వచ్చింది. వరద నీటి తొలగింపు పేరుతో లక్షలు ఖర్చు చేస్తున్నా ఫలితం కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ఇప్పుడు కొత్తగా హైదరాబాద్‌లో హైడ్రా అలర్ట్‌లు మొదలయ్యాయి. నగర వాసుల మొబైల్ ఫోన్లకు హైడ్రా నుంచి వర్షం అలర్ట్ మెస్సేజ్‌లు వస్తున్నాయి. దీంతో, ఇప్పటికే అప్రమత్తం చేస్తున్న జీహెచ్ఎంసీ, డీఆర్ఎఫ్‌కు తోడుగా హైడ్రా కూడా అలర్ట్‌ల స్పెషలిస్ట్ అయిపోయింది. హైడ్రా పరిధి జీహెచ్ఎంసీ, ఓఆర్ఆర్ లోపల వర్షం కురిసే అవకాశం ఉందని, లోతట్టు ప్రాంతాల ప్రజలు, వాటర్ నిలిచిపోయే ప్రాంతాల్లోని ప్రజలు అలర్ట్‌గా ఉండాలని హైడ్రా నుంచి మొబైల్స్‌కు అలర్ట్ మెస్సేజ్‌లు వస్తున్నాయి. మరోవైపు.. కుండపోత వర్షాలు కురిసిన సమయంలో హుస్సేన్ సాగర్ నిండిపోతుండటంతో.. దిగువ ప్రాంతాలకు వరద నీటిని విడుదల చేస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకూ హెచ్చరికలు జారీచేస్తున్నారు. ముంచెత్తిన వర్షానికి రసూల్‌పురలోని విమాన నగర్‌లో వరద బీభత్సం సృష్టించింది ఓ కార్ల షోరూంలో సిబ్బంది మొత్తం చిక్కుకుపోయారు. అక్కడ దాదాపు నాలుగు అడుగుల మేర వరద చేరింది. సుమారు 30 మంది ఉద్యోగులు వరదలో చిక్కుకుపోయారు. తమను రక్షించాలని పోలీసులు, డీఆర్ఎఫ్, హైడ్రా అధికారులకు షోరూం సిబ్బంది సమాచారం ఇచ్చారు. రంగంలోకి దిగిన హైడ్రా సిబ్బంది వారిని వెనుక వైపు నుంచి రక్షించారు. చిన్న పడవలలో వారిని బయటకు తీసుకువచ్చారు.

ప్రభుత్వం ఈ పరిస్థితులను నివారించేందుకు విధాన పరమైన నిర్ణయం ఏదీ తీసుకోవడంలో జాప్యం కారణంగా వర్షం కష్టాలు హైదరాబాద్‌లో అనివార్యంగా మారిపోతున్నాయి. అటు లోతట్టు ప్రాంతాలు నీటిలో మునిగిపోవడం, ఇటు.. రోడ్లన్నీ ట్రాఫిక్‌తో నిండిపోవడం వంటి పరిస్థితుల కారణంగా వర్క్ ఫ్రమ్ హోం పద్ధతిని అమలు చేయాలని పోలీసు శాఖ ఐటీ కంపెనీలకు సూచిస్తోంది. ఈ మేరకు సైబరాబాద్ పోలీసులు ఎక్స్ వేదికగా ఈ విజ్ఞప్తులు చేస్తున్నారు. అంతేకాదు.. రోడ్లమీద ట్రాఫిక్ పరిస్థితులు తెలుసు కాబట్టి వాహన దారులు కూడా వర్షాలు వచ్చిన సమయంలో ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని, అవసరమయితేనే ఇళ్ల నుంచి బయటకు రావాలని సూచిస్తున్నారు.

సుజాత గోపగోని
సీనియర్ జర్నలిస్ట్, 6302164068

ప్రధాని నరేంద్ర మోదీ ఆ చిన్న దేశాలకు వెళ్లారు? ప్రపంచపటంలో అంతగా కనిపించని దేశాలతో సంబంధాలు పెట్టుకోవడం వల్ల ప్రయోజనం ఏమిటి? అని కాంగ్రెస్ సహా విపక్షాలు ప్రశ్నించాయి. ఇలా ప్రశ్నిస్తున్నవారు ప్రధాని మోదీ తాజాగా సాగించిన ఐదు దేశాలా పర్యటన గురించి తెలుసుకోవాలి. బ్రెజిల్‌లో బ్రిక్స్ 17వ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా జులై 2-9 తేదీల మధ్య 8 రోజుల పాటు 5 దేశాల్లో-ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా- పర్యటించారు మోదీ. గ్లోబల్ సౌత్ దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడం, వాణిజ్యం, రక్షణ, శక్తిరంగాల్లో సహకారాన్ని పెంపొందించడంపై ప్రధాని దృష్టి సారించారు. 3 దేశాల పార్లమెంట్లలో ప్రసంగించడంతో పాటు 4 దేశాల అత్యున్నత పౌరపురస్కారాలను అందుకున్నారు. అన్ని దేశాల్లో ప్రవాస భారతీయులు ఘన స్వాగతం పలికారు.

ఆ దేశాలు చిన్నవిగా అనిపించవచ్చు. వీటిలో మూడు దేశాల మొత్తం జనాభా హరియాణా జనాభా కన్నా తక్కువే. అయినా, వ్యూహాత్మకంగా భారత్‌కు వీటి అవసరం ఎక్కువ. 'మేము గ్లోబల్ సౌత్ గురించి మాత్రమే మాట్లాడటం కాదు, మేమే దాని నాయకులం కూడా' అనే సందేశాన్ని ఇచ్చింది భారత్. గత మూడు దశాబ్దాల్లో ఒక భారత ప్రధాని ఘనాలో అడుగు పెట్టడం ఇదే తొలిసారి.

భారత్‌కు మద్దతుగా నిలిచే దేశం ఘనా. పశ్చిమ ఆఫ్రికాలో నైజీరియా తర్వాత ఘనా రెండవ అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. ఈ దేశ జనాభా సుమారు 3.38 కోట్లే అయినా మనకు చాలా ముఖ్యమైన దేశం. పశ్చిమ ఆఫ్రికాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటి. ఘనా ఎగుమతులకు భారతదేశం అతిపెద్ద గమ్యస్థానం. ఘనా నుంచి దిగుమతుల్లో బంగారం 70 శాతానికి పైగా ఉంది. 15 దేశాల ప్రాంతీయ కూటమి అయిన పశ్చిమ ఆఫ్రికా రాష్ట్రాల ఆర్థిక సంఘం- ఈసీఓడబ్ల్యుఏఎస్‌లో ఘనా కూడా కీలక సభ్యురాలు. ఘనాతో భారతదేశ సంబంధాలు 1957లో ఘనా స్వాతంత్ర్యం పొందటానికి చాలా కాలం ముందు నుంచి ఉన్నాయి. ఘనా స్వాతంత్ర్య పోరాటానికి ఐక్యరాజ్యసమితిలో భారత్ మద్దతు ఇచ్చింది. ఘనాలో దాదాపు 15,000 మంది భారతీయులు నివసిస్తున్నారు. జనవరిలో ఘనా అధ్యక్షుడిగా ఎన్నికైన జాన్ మహామా, 2015లో ఇండియా-ఆఫ్రికా ఫోరం సమ్మిట్ కోసం భారతదేశాన్ని సందర్శించారు. ఇప్పటికే భారత్ ఘనాలో హెల్త్, ఐటీ, విద్య రంగాల్లో ప్రాజెక్టులకు మద్దతు ఇస్తోంది.

ఆఫ్రికాలోని మరో ప్రధాన దేశం నమీబియా. వజ్రాలు, యురేనియం, లిథియం, కోబాల్ట్, నాన్-ఫెర్రస్ ఖనిజాలు, నిక్షేపాలు అపారంగా ఉన్నాయి. మన దేశం ఎలక్ట్రిక్ కార్లు, సెమీకండక్టర్లు, క్లీన్ ఎనర్జీ, రక్షణ లక్ష్యాలకు ఈ వనరులు కీలకం. వజ్రాలు సానపెట్టే పరిశ్రమకు భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద కేంద్రం. అనేక భారతీయ వజ్రాల ప్రాసెసింగ్ సంస్థలు ఇప్పటికే నమీబియాలో పనిచేస్తున్నాయి. ప్రపంచంలో యురేనియం ఉత్పత్తి చేసే మూడు అగ్రశ్రేణి దేశాలలో నమీబియా ఒకటి. మన పౌర అణు కార్యక్రమాన్ని విస్తరించాలనే ప్రణాళికలో భాగంగా 2009లో నమీబియాతో యురేనియం సరఫరా ఒప్పందం జరిగినా అది పూర్తి స్థాయిలో ముందు సాగలేదు.

అట్లాంటిక్ మహా సముద్రంలోని ద్వీపదేశం ట్రినిడాడ్ అండ్ టొబాగో. ఈ దేశంలో 37.6% భారతీయ మూలాలు ఉన్నవారే నివసిస్తున్నారు. అతిపెద్ద జన సమూహం వీరిదే. ఎక్కువగా బిహార్ నుంచి వెళ్లిన వారే. భోజ్‌పురి భాషలో మాట్లాడతారు. బ్రిటిష్ వారి పాలనలో అక్కడి చెరుకు తోటల్లో పని చేయడానికి వెళ్లిన భారతీయులు అక్కడే స్థిరపడిపోయారు. మాతృదేశాన్ని వదిలి వచ్చినా తమ భారతీయ ఆత్మను మాత్రం వదులుకోలేదు. ప్రధాని మోదీ చెప్పినట్లుగా వారు గంగా, యమున నదుల నుంచి దూరంగా వచ్చారు గానీ రామాయణాన్ని ఫిన్‌టెక్ రంగంలో, భారతదేశం ఘనాతో యూపీఐ డిజిటల్ చెల్లింపుల విధానాన్ని పంచుకునేందుకు సిద్ధంగా ఉందని మోదీ పేర్కొన్నారు. సంస్కృతి, సాంప్రదాయ వైద్యంతోపాటు పలు రంగాల్లో సహకారాన్ని అందించే నాలుగు ఒప్పందాలపై ఇరు దేశాలు సంతకం చేశాయి.

ఘనా పార్లమెంట్‌లో కూడా ప్రధాని మోదీ ప్రసంగించారు. దక్షిణార్ధ గోళ దేశాల (గ్లోబల్ సౌత్) గొంతుకకు బలం, విలువ ఇవ్వకపోతే ప్రపంచ అభివృద్ధి సాధ్యం కాదని ఈ సందర్భంగా తేల్చి చెప్పారు. ప్రపంచ పరిణామాలు వేగంగా మారిపోతున్న నేపథ్యంలో ప్రపంచ పాలనా విధానంలో విశ్వసనీయమైన, ప్రభావవంతమైన సంస్కరణలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందని స్పష్టంచేశారు. ప్రస్తుత ప్రపంచ అనిశ్చిత పరిస్థితుల్లో స్థిరమైన భారత ప్రజాస్వామ్యం ఒక ఆశారేఖగా వెలిగిపోతోందని హర్షం వ్యక్తంచేశారు.

టీ అండ్ టీ - రక్త సంబంధం

ప్రధాని నరేంద్ర మోదీకి కరీబియన్ దేశమైన ట్రినిడాడ్

మోదీ పం
దౌత్యానికి

హృదయంలోనే నిలుపుకున్నారు. ప్రవాస భారతీయులు కేవలం వలసదారులు కాదు. గొప్ప నాగరికతకు దూతలు. నవరాత్రులు, మహాశివరాత్రి, జన్మాష్టమి గొప్పగా జరుపుకుంటారు. ట్రినిడాడ్‌లోని కొన్ని వీధులకు భారతీయ నగరాలైన బనారస్, పట్నా, కోల్‌కతా, ఢిల్లీ పేర్లు ఉన్నాయి.

ట్రినిడాడ్ అండ్ టొబాగో ప్రధానమంత్రి కమలా పెర్సాద్ బిసెసార్ పూర్వీకులు బిహార్‌లోని బక్సర్‌కు చెందినవారు. ప్రధాని మోదీ ఆమెను 'బిహార్ కీ బేటీ' అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. ట్రినిడాడ్ అండ్ టొబాగో దేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా కమలా పెర్సాద్ బిసెసార్ రికార్డుకెక్కారు. ఆమె 1987లో రాజకీయ రంగంలోకి ప్రవేశించారు. కామన్వెల్త్ దేశాలకు అధ్యక్షత వహించిన తొలి మహిళ. అదీగాక తొలి భారత సంతతి మహిళా ప్రధానిగా కూడా ఘనత దక్కించుకున్నారామె.

ఘనాతో సహ ప్రయాణం

ప్రధాని మోదీ ఈసారి తన విదేశీ పర్యటనను ఘనాతో ప్రారంభించారు. కొటోకా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో మోదీకి ఆ దేశ ప్రతినిధుల నుంచి ఘన స్వాగతం లభించింది. స్థానిక ప్రవాస భారతీయులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చిన్నారులు హైందవ భక్తి గీతాలు, జయహో నినాదాలతో ప్రధానిని ఆహ్వానించడం విశేషం.

భారత కంపెనీలు ఘనాలో దాదాపు 900 ప్రాజెక్టులలో 200 కోట్ల డాలర్లు పెట్టుబడిగా పెట్టాయన్నారు.

అండ్ టొబాగో (టీ అండ్ టీ)లో అపూర్వ స్వాగతం లభించింది. దేశ ప్రధాని కమలా పెర్సాద్ బిస్సేసర్ సహా 38 మంత్రులు, నలుగురు పార్లమెంట్ సభ్యులు మోదీ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమలా పెర్సాద్ భారతీయ సాంప్రదాయ చీర ధరించి విశేషంగా కనిపించారు.

ప్రధాని నరేంద్ర మోదీ కౌవా పట్టణంలో ప్రవాస భారతీయుల కార్యక్రమంలో ప్రసంగించారు. భారత్‌కి ట్రినిడాడ్ అండ్ టొబాగోకి ఉన్న సంబంధ బాంధవ్యాలతో సహా ఆ దేశ ప్రధాని భారత మూలాలకు సంబంధించి పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. మాకు ఈ దేశంతో కేవలం రక్త సంబంధం లేదా ఇంటి పేరుతోనో బంధం ఏర్పడలేదని అంతకుమించిన బాంధవ్యం ఇరు దేశాల నడుమ ఉందని అన్నారు. ఈ దేశ పురాతన చౌతల్(సంగీతం), ఖైతక్(వ్యాయామం) ఎంత ప్రాచుర్యం పొందాయో తెలుసునని అన్నారు. అలాగే బిహార్ కూడా

చతంత్రం.. దారిదీపం..!

శతాబ్దాలుగా వివిధ రంగాలలో ప్రపంచానికి మార్గం చూపించిందని చెప్పారు. 21వ శతాబ్దంలో కూడా బిహార్ నుంచి కొత్త అవకాశాలు ఉద్భవిస్తాయని అన్నారు.

ఈ సందర్భంగా మోదీ రాసిన పుస్తకంలోని 'ఆంఖ్ కా ధన్యా చే' పద్యాన్ని కమల పెర్సాద్ ఆలపించి అందరినీ ఆశ్చర్యపరిచారు. భారత్ నుంచి తీసుకొచ్చిన అయోధ్య రామమందిర నమూనా, సరయూ నది జలాలను, మహాకుంభమేళా జరిగిన త్రివేణి సంగమం నీటిని మోదీ ఆమెకు బహుకరించారు. ఈ పవిత్ర జలాలను ఇక్కడి గంగాధారలో చల్లాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాని మోదీ ఆ దేశ పార్లమెంట్‌లో ప్రసంగించారు. మానవాళికి

మోదీ, బ్రెజిల్ అధ్యక్షుడు డసిల్వా

శత్రువుగా మారిన ఉగ్రవాదంపై కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. అధ్యక్షురాలు క్రిస్టీన్ కార్లా కంగలూతో ప్రధాని మోదీ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సంవత్సరం ప్రవాసీ భారతీయ సమ్మాన్ అవార్డు అందుకున్నందుకు అధ్యక్షురాలు కంగాలూను ప్రధానమంత్రి అభినందించారు. ఆరోగ్యం, ఐసీటీ, సంస్కృతి, క్రీడలు, వాణిజ్యం, ఆర్థికాభివృద్ధి, వ్యవసాయం, న్యాయం, చట్టపరమైన వ్యవహారాలు, విద్య, నైపుణ్యాభివృద్ధి వంటి రంగాల్లో విస్తృత, సమ్మిళిత, భవిష్యత్ దృక్పథంతో కూడిన భాగస్వామ్యాలను నెలకొల్పడంపై ఇద్దరు నేతలు తమ సంకల్పాన్ని పునరుద్ఘాటించారు.

అర్జెంటీనాతో పరస్పర సహకారం

ట్రినిడాడ్ అండ్ టొబాగో నుంచి అర్జెంటీనాకు చేరుకున్న ప్రధాని మోదీకి బ్యూనస్ ఎయిర్స్‌లోని ఎజీజా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం లభించింది. భారత ప్రధాని అర్జెంటీనాలో ద్వైపాక్షిక పర్యటన చేపట్టడం గత 57 ఏళ్లలో ఇదే మొదటి సారి. అనంతరం అర్జెంటీనా నేషనల్ హీరో జనరల్ జోస్ డి శాన్ మార్టిన్ స్మారకం వద్ద మోదీ నివాళులర్పించారు. రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో భారత ప్రధాని మోదీ, అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిల్లీ సమావేశమయ్యారు. వ్యాపారం, వాణిజ్యాన్ని మరింత వైవిధ్యంగా తీర్చిదిద్దుకోవాలని.. రక్షణ, ఇంధనం, అరుదైన ఖనిజాలు తదితర కీలక రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత పెంపొందించుకోవాలనే అంగీకారానికి వచ్చారు.

భారత్–అర్జెంటీనా మధ్య గత 75 ఏళ్లుగా దౌత్య సంబంధాలు కొనసాగుతున్నాయని, ఐదేళ్ల క్రితం ఈ సంబంధాలు 'వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి వృద్ధి చెందాయని గుర్తుచేశారు. వ్యవసాయ రంగంలో మరింతగా సహకరించుకోవాల్సిన అవసరం ఉందని మోదీ, మిల్లీ అభిప్రాయపడ్డారు. ఒక దేశానికి చెందిన వ్యవసాయ ఉత్పత్తులను మరో దేశంలో ప్రజలకు సులువుగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. దీనివల్ల ఇరుదేశాల రైతులకు లబ్ధి చేకూరుతుందని వారు పేర్కొన్నారు. ఇందుకోసమని ఒక సంయుక్త కార్యాచరణ బృందాన్ని ఏర్పాటు చేయాలని, ఆ దిశగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని నిర్ణయించారు.

వాణిజ్యం, రక్షణ, అరుదైన ఖనిజాలు, చమురు, గ్యాస్, అణు ఇంధనం, వ్యవసాయం, సాంస్కృతికం, టెక్నాలజీ వంటి రంగాల్లో రెండు దేశాలు కలిసి పని చేస్తున్నాయి. పలు అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. పరస్పరం సహకరించుకుంటున్నాయి.

ఉగ్రవాదంపై ఒకే మాట

ఉగ్రవాదంపై భారత్, బ్రెజిల్ సంయుక్త సమరనాదం చేశాయి. బ్రిక్స్ 17వ శిఖరాగ్ర సదస్సుకు

ఘనాలో..

ఆతిథ్యం ఇచ్చిన రియో డి జనీరోలోని గలేవో అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ప్రధానమంత్రికి ఘన స్వాగతం లభించింది. ఈ సదస్సు ముగిసిన తర్వాత రాజధాని బ్రసిలియాలో ప్రధాని మోదీ బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డసిల్వాతో సమావేశమై ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఉగ్రవాదంపై భారత్, బ్రెజిల్ ఆలోచనా ధోరణి ఒకేలా ఉందంటూ వారు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. పెహల్గామ్ ఉదంతం తర్వాత భారత్‌కు సంఘీభావం తెలిపినందుకు బ్రెజిల్‌కు, డసిల్వాకు మోదీ ధన్యవాదాలు తెలిపారు.

వాణిజ్యం, అంతరిక్షం, పునరుత్పాదక ఇంధనం, ఆహారం, ఇంధన భద్రత, మౌలికవసతుల అభివృద్ధి, డిజిటల్ ప్రజా వసతులు, రక్షణ, భద్రత, ఆరోగ్యం, ఫార్మాసూటికల్స్, సంస్కృతి, ఇరుదేశాల ప్రజల మధ్య సత్సంబంధాలు తదితర కీలకాంశాలపై మోదీ, డసిల్వా లోతుగా చర్చించారు. కీలకమైన ఖనిజాలు, అధునాతన, నూతన సాంకేతికతలు, కృత్రిమ మేధ, సూపర్ కంప్యూటర్లు అంశాల్లోనూ సహకారం పెంపొందించుకోవడంపై చర్చించారు. 1200 కోట్ల డాలర్లుగా ఉన్న వార్షిక ద్వైపాక్షిక వాణిజ్యాన్ని ఐదేళ్లలో 2000 కోట్ల డాలర్లకు పెంచుకోవాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఇంధనం, వ్యవసాయం, డిజిటల్ రూపాంతరీకరణ, ఉగ్రవాదంపైపోరుపై సంయుక్త సహకారం కోసం ఆరు ఒప్పందాలు కుదుర్చుకున్నారు.

నమీబియా అభివృద్ధికి సహకారం

ఐదు దేశాల పర్యటనలో భాగంగా చివరిదైన నమీబియాకి ప్రధాని మోదీ జులై 8 తేదీన వెళ్లారు. తొలుత స్టేట్‌హౌస్‌లో నమీబియా అధ్యక్షురాలు నెటుంబో నంది ఎన్‌దైత్వాతో మోదీ సమావేశమయ్యారు. నమీబియాకు తొలి అధ్యక్షురాలిగా

ఎన్నికైనందుకు ఆమెను అభినందించారు. భారత రాజ్యాంగం సమానత్వం, స్వేచ్ఛ, న్యాయాన్ని బోధిస్తోందన్నారు. ఒక నిరుపేద గిరిజన మహిళ రాష్ట్రపతి అయ్యారంటే అది భారత రాజ్యాంగం గొప్పతనమేనని వ్యాఖ్యానించారు. సాధారణ కుటుంబంలో జన్మించిన తాను ప్రధానమంత్రి అయ్యానంటే అందుకు తమ రాజ్యాంగమే కారణమన్నారు. అధికారం, ఆధిపత్యం ద్వారా కాకుండా భాగస్వామ్యం, దౌత్యంతో భవిష్యత్తును నిర్ణయించేందుకు భారత్, నమీబియా కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. రిపబ్లిక్ ఆఫ్ నమీబియా పార్లమెంట్ సంయుక్త సమావేశంలో మోదీ ప్రసంగించారు.

ఇండియా–నమీబియా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 80 కోట్ల డాలర్లకు చేరిందని, ఇది క్రికెట్ గ్రౌండ్‌లో వార్మప్ మాత్రమేనని, ఇకపై మరింత వేగంగా పరుగులు చేయాలని పిలుపునిచ్చారు. నాలుగు ముఖ్యమైన ఒప్పందాలపై భారత్, నమీబియా సంతకాలు చేశాయి. ఆరోగ్యం, ఔషధ రంగాల్లో సహకారంతోపాటు నమీబియాలో ఆంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెంటర్, సీడీఆర్ఐ ఫ్రేమ్‌వర్క్, గ్లోబల్ బయోఫ్యూయెల్స్ అలయెన్స్ ఫ్రేమ్‌వర్క్ ఏర్పాటు కోసం రెండు దేశాల మధ్య ఈ ఒప్పందాలు కుదిరాయి.

మోదీకి పురస్కారాలు

ప్రధాని మోదీకి ఈ ఐదు దేశాల పర్యటనలో అపూర్వమైన గౌరవం దక్కింది. తమ దేశాల అత్యున్నత పురస్కారాలతో ఆయా దేశాధినేతలు గౌరవించారు. ఈ పురస్కారాలను 140 కోట్ల భారతీయుల తరపున వినమ్రంగా స్వీకరిస్తున్నట్లు ప్రధాని ప్రకటించారు.

ఘనా అధ్యక్షుడు జాన్ డ్రమానీ మహామా ప్రధాని మోదీకి 'ద ఆఫీసర్ ఆఫ్ ద ఆర్డర్ ఆఫ్ ద స్టార్ ఆఫ్ ఘనా'పురస్కారం ఇచ్చి సత్కరించారు. ప్రశంసనీయమైన రాజనీతిజ్ఞత ప్రదర్శించడంతోపాటు ప్రపంచ స్థాయి నేతగా ప్రభావం చూపుతున్నందుకు గాను మోదీని ఘనా ప్రభుత్వం ఈ పురస్కారంతో సత్కరించింది. ట్రినిడాడ్ అండ్ టొబాగో ప్రభుత్వం తమ అత్యున్నత పురస్కారం 'ద ఆర్డర్ ఆఫ్ ద రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్ అండ్ టొబాగో'ని మోదీకి ప్రధానం చేసింది. ఈ అవార్డును అందుకున్న తొలి విదేశీ నాయకుడిగా ప్రధాని మోదీ నిలిచారు. బ్రెజిల్ అధ్యక్షుడు డసిల్వా మోదీకి ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం 'ది గ్రాండ్ కాలర్ ఆఫ్ ది నేషనల్ ఆర్డర్ ఆఫ్ ది సదరన్ క్రాస్'ని ప్రధానం చేసి సత్కరించారు. 'నాకీ అవార్డ్ దక్కడం గర్వంగా, ఉద్వేగంగా ఉంది. ఇది నాకు మాత్రమేకాదు 140 కోట్ల భారతీయులకు దక్కిన పురస్కారం' అన్నారు మోదీ. నమీబియా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ ద మోస్ట్ ఏన్షియెంట్ వెల్విచియా మిరాబిలిస్' అందుకున్నారు.

గ్లోబల్ సౌత్‌కు అన్యాయం

భారత ప్రధాని బ్రెజిల్‌లోని రియో డీజనీరోలో నిర్వహించిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో గ్లోబల్ సౌత్ దేశాలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించారు. ప్రపంచ ఆర్థికవ్యవస్థ పురోగతికి ఎంతగానో తోడ్పాటు అందిస్తున్నఈ దేశాలు కీలక నిర్ణయాలు, ప్రయోజనాల విషయంలో బాధిత దేశాలుగా మిగిలిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. పర్యావరణ పరిరక్షణ, సాంకేతికత అభివృద్ధి తదితర అంశాలపై ప్రపంచ సంస్థల నుంచి గ్లోబల్ సౌత్ దేశాలకు కనీస సహకారం ఉండటం లేదన్నారు. గ్లోబల్ సౌత్ దేశాలు లేకుండా ఈ సంస్థలన్నీ సిమ్‌కార్డు ఉన్నా.. నెట్‌వర్క్‌లేని మొబైల్‌ఫోన్ల లాంటివని వ్యాఖ్యానించారు.

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి వంటి అంతర్జాతీయ వ్యవస్థలు, సంస్థలను తక్షణం సంస్కరణల బాట పట్టించి దక్షిణార్ధ గోళ దేశాలకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. 'కృత్రిమమేధ యుగంలో సాంకేతికత వారం వారం తాజాగా మారుతోంది. అలాంటప్పుడు 80 ఏళ్ల క్రితం ఏర్పడ్డ ఈ అంతర్జాతీయ సంస్థల్లో ఎప్పటికప్పుడు సంస్కరణలు జరగాల్సిందే. 20వ శతాబ్దినాటి టైప్‌రైటర్లతో 21వ శతాబ్దంలోని అధునాతన సాఫ్ట్‌వేర్ నడవదు. స్వీయ ప్రయోజనాలకంటే కూడా భారత్ మానవాళి ప్రయోజనాలకే పట్టం కడుతుంది. బ్రిక్స్‌దేశాలతో కలిసి సమష్టిగా అన్ని రంగాల్లో నిర్మాణాత్మకమైన ప్రాతినిధ్యం వహించేందుకు మేం సదా సిద్ధంగా ఉన్నాం' అని మోదీ అన్నారు.

"సమకాలీన ప్రపంచం, కాలానికి తగ్గట్లుగా మేం మారతాం అని ప్రస్ఫుటంగా తెలియజెప్పేందుకే బ్రిక్స్ కూటమిలోకి కొత్త దేశాలను ఆహ్వానిస్తున్నాం. మా బాటలోనే ఐరాస భద్రతా మండలి, ప్రపంచ వాణిజ్య సంస్థ, బహుళజాతి అభివృద్ధి బ్యాంక్‌లు సంస్కరణలను తీసుకొచ్చి తమ చిత్తశుద్ధిని చాటాలి" అని మోదీ హితవు పలికారు.

ఉగ్రవాదంపై ప్రపంచ దేశాలన్నీ సమష్టిగా పోరాడాల్సిన అవసరం చాలా ఉందని మోదీ పిలుపునిచ్చారు. పెహల్గామ్‌లో అమాయక పర్యాటకులపై పాక్ ప్రేరేపిత ఉగ్ర మూక జరిపిన పాశవిక దాడిని మరోసారి ఖండించారు. ఈ విషయంలో ప్రపంచ దేశాలన్నీ భారత్‌కు అండగా నిలిచాయన్నారు. మరోసారి అలాంటి దుస్సాహసానికి పాల్పడకుండా పాక్‌కు మర్చిపోలేని రీతిలో సైనికంగా గుణపాఠం చెప్పామన్నారు. ఉగ్ర మూలాలను పెకిలించివేయనిదే ప్రపంచ శాంతి అసాధ్యమన్నారు. వచ్చే ఏడాది జరగనున్న బ్రిక్స్ సదస్సుకు భారత్ అధ్యక్షత వహించనుంది. ఆ నేపథ్యంలో ప్రధాని మోదీ పర్యటన గ్లోబల్ సౌత్ దేశాల ఐక్యతను బలోపేతం చేయనుంది.

క్రాంతిదేవ్ మిత్ర
సీనియర్ జర్నలిస్ట్

మానవాళితో ఏఐయిజమ్, డేటాయిజమ్ జుగుల్బందీ..!

ప్రస్తుత కాలంలో ఏఐయిజమ్, డేటాయిజమ్ మానవాళితో జుగల్బందీ ఆడుతున్నాయి. మనిషిని అడుగడుగున శాసిస్తున్నాయి. ఆధ్యాత్మికత నుంచి అంతరిక్షం దాకా అంతటా ఈ రెండింటి పెత్తనమే సాగుతున్నది. ఖర్చును తగ్గించుకోవడానికి, అన్ని విషయాల్లో ముఖ్యంగా లాభార్జనలో మానవ ప్రమేయాన్ని లేకుండా చేసుకోవడానికి మనిషి వడివడిగా వేస్తున్న అడుగుల్లో నీడలా అనుసరిస్తున్నాయి.

మనవరకు వస్తే.. ఏఐని వాడుకోవడంలో భారత సైన్యం ముందంజలో ఉంది. జాతీయ భద్రత, రక్షణ సామర్థ్యాలను పెంచుకోవడం కోసమని ఈ టెక్నాలజీని వినియోగించుకుంటోంది. అయితే అదే సమయంలో ఇస్లామిక్ స్టేట్ లాంటి బెర్రరిస్టు మూకలు సైతం ఈ టెక్నాలజీని అందిపుచ్చుకున్నాయి. గత కొద్ది మాసాలుగా చోటు చేసుకున్న కొన్ని సంఘటనలు ఈ ముష్కర మూకలు తమ స్వార్థం కోసం ఏఐని ఎలా వాడుకున్నదీ తేటతెల్లం చేశాయి. ఒక్క ముక్కలో చెప్పాలంటే.. రానున్న రోజుల్లో మంచికి చెడుకు మధ్య జరిగే పోరాటానికి ఏఐ ఓ సాక్షిగా మారనుంది. ఇంకా చెప్పాలంటే టెక్నాలజీని వాడుకోవడంలో ఆధిపత్య పోరు ఆకాశాన్నంటుతుంది. ప్రపంచానికి ముప్పు చేయడానికి ఉగ్ర మూకలు ఏఐని వాడుతుంటే, ఆ ముప్పును మొగ్గలోనే తుంచేయడానికి భారత సైన్యం అత్యంత సమరోత్సాహంతో కొత్త టెక్నాలజీని వినియోగిస్తోంది. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకలించివేయడానికి తన శక్తి సామర్థ్యాలను ఏఐ తోడుగా పెంచుకుంటోంది. టెక్నాలజీ విషయంలో ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతోంది.

సంక్లిష్టమైన ముప్పులను ఎదుర్కోవడంలో టూల్స్ వినియోగిస్తోంది. మన సైన్యం ఓపెన్-సోర్స్ ఇంటెలిజెన్స్ - ఓఎస్ఐఎన్‌టి, బిగ్ డేటా, జనరేటివ్ ఏఐ లాంటి టెక్నాలజీలను వాడుతోంది. ఈ టెక్నాలజీలు సైన్యానికి రియల్ టైమ్ పరిజ్ఞానాన్ని, భవిష్యత్ దర్శనం చేయిస్తాయి. ఇది సరైన నిర్ణయం తీసుకోవడంలో, సకాలంలో స్పందించడంలో, ముప్పును గుర్తించడంలో ఎంతగానో ఉపయోగపడుతుంది. జాతీయ భద్రతను మరింత పటిష్టపరచడంలో ఏఐ ప్రాధాన్యతను భారత సైన్యం గుర్తించింది. భారతీయ బలగాలు ఓ పక్క వాటి సైబర్ భద్రతను మెరుగుపరుచుకుంటూనే మరో పక్క నిఘాను యాంత్రీకరణ చేసుకున్నాయి.

సైన్యంలోకి ఏఐ రాకతో మూడు సమ్మిళిత కమాండ్‌లు కాస్త అత్యంత శక్తిమంతమైన డేటా డ్రైవ్ హబ్‌లుగా అవతరించాయి. ఇది నింగీ నేలా నీటిపైన అనుసంధాన కార్యకలాపాలకు సాయపడింది. ఈ ఏకీకరణ మిలటరీ కమాండర్‌లకు రియల్ టైమ్ ప్రతిస్పందనను సమకూర్చడానికి తోడు మంచి సమన్వయం, సత్వరం నిర్ణయాలు తీసుకోవడానికి దారి చూపింది.

సైన్యంలో మానవ వనరులను తగ్గించాలనే మాట వినపడుతున్న సమయంలో అడుగుపెట్టిన ఏఐ అన్ని విషయాల్లోనూ ప్రాభవాన్ని చాటిచెపుతోంది. వామనుడిలా పాదం మోపిన ఈ టెక్నాలజీ అత్యంత బలశాలి ఐన త్రివిక్రముడిలా నేడు అవతరించింది. సైన్యం ఏఐ తోడుగా కొద్దిపాటి మానవవనరులతోటే మరింతగా సాధించగలదు. ఈ టెక్నాలజీ కొండంత భారాన్ని అవలీలగా మోసి అవతల పడేస్తుంది. సైన్యంలో రోజువారీ లక్ష్యాలను చిటికెలో పూర్తి చేస్తోంది. సైన్యం అప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకోవడంలో సాయపడుతోంది. పోరాట సంసిద్ధతను సైతం ఏఐ మెరుగుపరుస్తోంది.

ఏఐని భద్రతా ఏజెన్సీలు వినియోగించుకోవడం ఓ స్వాగతించాల్సిన పరిణామం. అదే సమయంలో ఏఐ నాణేనికి మరోవైపు ఓ చీకటి కోణం ఉంది. ఈ మధ్యకాలంలో ఉగ్రమూకలు మరీ ముఖ్యంగా కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న ఇస్లామిక్ స్టేట్ కొత్త ఊపిరి పోసుకోవడానికి ఏఐని విపరీతంగా వాడుకుంటోంది. ఈ ఉగ్రమూక ప్రస్తుతానికి ఈ టెక్నాలజీని ప్రచారానికి వినియోగిస్తోంది. తొలి ప్రయోగం అన్నట్టుగా ఇటీవల ఏఐ ఆధారిత వార్తా బులెటిన్‌ను ఇస్లామిక్ స్టేట్ క్రియేట్ చేసింది. ఆ బులెటిన్‌లో ఏఐ ద్వారా క్రియేట్ అయిన న్యూస్ ప్రజెంటర్ ఇస్లామిక్ స్టేట్ మతోన్మాదాన్ని ప్రచారం చేసే వార్తలను చదువుతుంటుంది.

అయితే ఇలాంటి మతోన్మాద ఉగ్రమూకలు ఏఐ వాడటాన్ని కేవలం వాటి ప్రచారంతోనే సరిపెట్టుకోవనేది నిపుణులు అంటున్న మాట. ఇస్లామిక్ స్టేట్ ఇప్పటికే ఈ టెక్నాలజీతో తన ఉగ్ర కార్యకలాపాలను సాగించడానికి మార్గాలను అన్వేషిస్తోంది. దాని అన్వేషణ ఫలించిన పక్షంలో ఇస్లామిక్ స్టేట్ ఏ భద్రతా ఏజెన్సీలూ, ఏ రకమైన నిఘా ఏజెన్సీలు కనిపెట్టడానికి వీల్లేదని విధంగా దాడులకు పాల్పడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఉగ్రమూకలు రిమోట్ కంట్రోల్డ్ వాహనాలతో దాడులు జరపడానికి ఏఐని వాడటానికి ప్రయత్నిస్తున్నాయనే ఇంటెలిజెన్స్ ఏజెన్సీల హెచ్చరికలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ విషయంలో ఇస్లామిక్ స్టేట్ అత్యంత దారుణంగా ఆలోచిస్తోంది. ట్రాఫిక్ నియంత్రణకు ఉద్దేశించిన వ్యవస్థలను హ్యాక్ చేయడానికి దారులు వెతుక్కుంటోంది. దానికే కనుక ఓ దారి దొరికిన పక్షంలో అది జరిపే దాడుల్లో ప్రాణ నష్టం అపారంగా ఉంటుందనే విషయం ఇంటెలిజెన్స్ ఏజెన్సీలకు ఇటీవల తెలిసివచ్చింది.

ఇస్లామిక్ స్టేట్ చేతిలో ఉన్న అత్యంత ప్రమాదకరమైన ఆయుధం మతోన్మాద ప్రచారం. ఈ ఉగ్రమూకకు కీలకమైన ఇరాక్, సిరియాలో నిలువనీడ లేకుండా పోయినప్పుడు అది తన కోసం పనిచేస్తున్న విదేశీ ఉగ్రవాదులను వారి స్వదేశానికి వెళ్లి ఒంటరి తోడేలు తరహాలో దాడులకు పాల్పడాలని ఆదేశించింది. ఇలాంటి దాడులకు పెద్దగా ఖర్చుండదనేది

ఉగ్రమూకల భావన. అయితే మతోన్మాద ప్రచారం ఎంత ప్రభావితంగా చేసారనేదానిపై ఈ తోడేలు తరహా దాడులు ఆధారపడి ఉంటాయి. సరిగ్గా ఇక్కడే ఉగ్ర మూకలకు ఏఐ ఉపకరిస్తోంది. మతోన్మాద ప్రచార సామాగ్రి ప్రధానంగా అరబిక్ భాషలో ఉంటుంది. ఏఐ ఆగమనంతో అరబిక్ ప్రచార సామాగ్రిని ప్రపంచంలో వాడుకలో ఉన్న అన్ని భాషల్లోకి అనువదించి కావలసినంత మందికి బ్రాడ్‌కాస్ట్ చేసే అవకాశం ఉంది. ఉగ్ర మూకలు కొత్త టెక్నాలజీతో ఆన్‌లైన్ ద్వారా కొత్తవారిని నియమించుకుంటున్నాయి. పథక రచన చేస్తున్నాయి. ఏఐ ఆధారిత చాట్‌బోట్‌ల ద్వారా వ్యక్తులను మతోన్మాదం వైపు ప్రేరేపిస్తున్న వైనం ఇటీవల వెలుగులోకి వచ్చింది. అయితే ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో భారత్ సహా ప్రపంచదేశాలు అంతే ధీటుగా క్షణక్షణం వ్యూహాలు మార్చుకుంటున్నాయి. ఇంతింతై వటుడింతై అన్నట్టుగా విస్తరిస్తున్న డేటాయిజమ్ మానవ మనుగడకు సవాల్‌గా మారింది. మానవ జీవితంపై ఏఐ దుష్ప్రభావాలను గురించి లోతైన,

ఆలోచనాపూర్వకమైన చర్చలు జరగాలి. అమెరికా అభివృద్ధి చేసిన ఓపెన్ ఏఐ కావొచ్చు చైనాకు చెందిన డీప్‌సీక్ కావొచ్చు.. ఇలాంటి ఏఐ వేదికలు వాటి సొంత దేశాల భావజాలానికి తగ్గట్టుగా కంటెంట్‌ను అందిస్తున్న వైనాన్ని వాటి వినియోగదారులు ఇప్పటికే రుచి చూశారు. ఏఐ వేదికల విషయానికి వస్తే అవి తమ ఏకపక్ష భావజాలాన్ని జనబాహుళ్యంలోకి తీసుకొస్తాయి. చివరకు ఆ ఏకపక్ష భావజాలమే ఓ ప్రామాణికమౌతోంది. ఈ ప్రక్రియలో వినియోగదారులు పొందేది మనుష్యుల చేతుల్లోని యంత్రం ద్వారా ధ్రువీకృతమైన ఓ 'కృత్రిమ నిజం'. నిజానికి ఓ బొమ్మ లేదా ఓ వీడియో రూపంలో నిర్మితమైన డీప్ ఫేక్ నుంచి ఎలాంటి సవాల్, సంక్షోభం ఉండదు. అసలైన సంక్షోభం పుట్టుకొచ్చేది అంతర్గతంగా నిర్మితమైన ఏకపక్ష భావజాలాల పునాదులపై కృత్రిమ నిజం కట్టబడి నుంచే.

ఈ డేటా కేంద్రీత జీవనం, నియంత్రిత మేధ నుంచి వచ్చే మరో సమస్య అది కొత్త రూపాల్లో పుట్టించే గుత్తాధిపత్యాలు. డేటా అనేది ఇప్పటికే వలసరాజ్య స్థాపన ప్రక్రియకు సరికొత్త ఉపకరణమైంది. సాంకేతిక చోదక మేధపై అర్థం లేకుండా ఆధారపడటమనేది మానవ మేధకు ఆత్మహత్యా సదృశం. ఐనప్పటికీ ఇప్పటికీ అన్ని దేశాలు అదే దానిపై బుర్ర లేకుండా పెట్టుబడులు పెడుతున్నాయి. ప్రస్తుతం నైతిక ఏఐ అనే సరికొత్త వాదన చలామణీలోకి వచ్చింది. అది ఇతర దేశాలకు ఉన్న పోటీ తత్వంతో కూడుకున్న మూలాధార ఏఐ నమూనాలను అభివృద్ధి చేసే సామర్థ్యాన్ని తోసిరాజంటోంది. అభివృద్ధి చెందిన దేశాలుగా పిలిపించుకునే దేశాలు ఓ వైపు అందరికీ అందుబాటులో టెక్నాలజీని తీసుకురావడంపై అభయం ఇస్తూనే మరోవైపు ప్రపంచం నుంచి అడ్డూ అదుపూ లేకుండా లాభాలు పిండుకునే పనిలోపడి ద్వంద్వ వైఖరిని పాటిస్తున్నాయి. ఇది వలసరాజ్య స్థాపనకు సరికొత్త రూపం తప్ప మరొకటి కాదు. అభివృద్ధి చెందుతున్న దేశాలు (గ్లోబల్ సౌత్) ఏకం కావాలి. ఏఐ అందరికీ అందుబాటులోకి వచ్చేలా చూడాలి. దానిని మానవాళి మేలు కోసం వాడుకోవాలి. నిరభ్యంతరంగా వాడుకునేలా ఉచిత డేటాను సమకూర్చని పక్షంలో ఏఐ మూలాధార వేదికలు పనికిమాలినవిగా మిగిలిపోతాయి. సోషల్ మీడియా వేదికలు, అంతర్జాతీయ ఎన్జీవోలు ఇప్పటికే దురుద్దేశాలతో ఇతర దేశాల అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకుంటూ దుర్వినియోగమౌతున్నాయి. డేటా వక్రీకరణ, గుత్తాధిపత్యం ఆధారిత సరికొత్త ప్రచ్ఛన్న యుద్ధంలో కృత్రిమ మేధ మానవత్వాన్ని కబళించివేస్తుంది. ఈ ఏడాది మొదట్లో ప్యారిస్‌లో కృత్రిమ మేధ-ఏఐపై తీసుకోవాల్సిన చర్యపై అసంపూర్తిగా ముగిసిన సదస్సు ఏఐను సహేతుకంగా వినియోగించుకోవడంలో అత్యవసరంగా ఓ ఏకాభిప్రాయాన్ని తీసుకురావాల్సిన ఆవశ్యకతను చెప్పకనే చెప్పాయి. మానవ వివేకము, భావోద్వేగాలు అతి పెద్ద ప్రశ్నార్థకంగా మిగిలిపోయాయి. ఈ నేపథ్యంలో ఏఐయిజమ్, డేటాయిజమ్ అనే సరికొత్త భావజాలాలతో అమెరికా, చైనా లాంటి అభివృద్ధి చెందిన దేశాలు ఆడుతున్న ఆటలో పావుగా మారకుండా ఉండాల్సిన అవసరం ప్రపంచదేశాలకు ఎంతైనా ఉంది.

– జాగృతి డెస్క్

వాహన చో

సంధ్యారాణి, సరిత. ఇద్దరి పేర్లూ 'స'తోనే ఆరంభం. 'స' అంటే సబల. అవును. ఇద్దరూ సబలలే! డ్రైవింగ్ వృత్తిని ఎంచుకున్నారు. ఒకరు ఒడిశాలో, మరొకరు తెలంగాణలో. 'ప్రథమ' గుర్తింపు తెచ్చుకున్నారు. ఉభయులూ ప్రభుత్వ వ్యవస్థకు చెందినవారే.వాహనాలు మాత్రం వేరు వేరు. సంధ్యారాణి మాల్ఖిది కారు!

ఒడిశాలోని కిందుఝార్ పర్యాటక ప్రాంతంలోని ఆలయాలు, జలపాతాల సందర్శనకు రోజువారీ పర్యాటకుల సంఖ్య ఎక్కువ. అనేక రకాల వాహనాల సంఖ్యా అధికం. ట్రాక్టర్ల వంటి భారీ వాహనాలు మిక్కుటం.అక్కడి చాలా మందికి వాహనాలు నడపడమే ఉపాధి. అటువంటి వాతావరణంలో పుట్టిపెరిగిన సంధ్యకి సహజంగానే యంత్ర పరిజ్ఞానం అలవడింది. విద్యుత్ ఉపకరణాల పనిచేసే తండ్రి నుంచి సాంకేతిక ప్రజ్ఞ జత చేరింది.

తెలివి, శక్తి కలగలిస్తే ఇంకేముందీ? ముందుగా ద్విచక్ర వాహనం నడపటం నేర్చేసుకుంది. అందులోని మెలకువలనీ అలవోకగా ఒంటపట్టించుకుంది.

పెళ్లి అయింది. భర్తదీ వాహనచోదక వృత్తి కావడంతో ఆమెలోని నైపుణ్యం మరింత మెరుగు పడింది. భారీ వాహనాల వైపు చూపు సారించింది. ఎంతటి దృష్టి కేంద్రీకరణ అంటే, ఏకంగా

దక సబలలు

సరితది బస్సు!! డ్రైవ్ అనేది దక్షత, ఏకాగ్రతల కలబోత. బండి నడవటం, ఒత్తిడిని దాటి పటిమ కనబరచడం అందరికీ సాధ్యం కాదు. ప్రత్యేకించి – ఎంతో అభిరుచి, నిపుణత ఉంటే తప్ప... డ్రైవింగ్ విద్య పట్టుబడదు.పట్టుదలకు మారు పేరైన ఆ ఇద్దరు వనితలకీ అంతా సుసాధ్యమైంది. రికార్డు సృష్టించేలా చేసింది.

బస్సుల్ని నడపగలగడం. తన ఆసక్తికి శక్తిని సమీకరించి, ఉపాధి మార్గంగా మలుచుకుంది. కొన్ని పాఠశాలల బస్సులకి ఆమే 'మహిళా' డ్రైవర్!

ప్రభుత్వ శాఖలో భారీ వాహనాలు నడిపేందుకు చోదకులు కావాలని ఒకనాడు ఓ ప్రకటనను పత్రికల్లో చూసిందామె. ప్రభుత్వ శాఖల పత్రికా ప్రకటన చూసిన ఆమె దరఖాస్తు చేసుకుంది.ఉద్యోగ విజయం సాధించింది. ఆడపిల్లకు డ్రైవింగ్ ఏమిటంటూ చుట్టు పక్కల వారి నుంచి విమర్శలు ఎదుర్కొంది. 'ద్విచక్ర వాహనం/కారు లాంటివి సరేకానీ; బస్సుల వంటి భారీ వాటిని అమ్మాయిలు నడపటమేమిటీ? పురుషులకే ఎన్నో ప్రయాసలుంటాయి. ఆ డ్రైవింగులో! మహిళలు ఎలా భరిస్తారు అవన్నీ?'అని సందేహాలు, విమర్శలు రువ్వారు కొంతమంది. మరేదైనా పని చూసుకుంటే మంచిదని ఉచిత సలహాలు, సందేశాలు వినిపించారు.

ఎందరు ఎన్ని మాటలన్నా, ఎన్నెన్ని వ్యాఖ్యానాలు చేసినా– లేనిపోని భయాలూ అనుమానాలను రేకెత్తించినా నిరసనలనీ రుసరుసలనీ రంగరించినా జంకలేదు ఆమె. ఎందుకంటే – తనకు భర్తే చేదోడు వాదోడుగా నిలిచాడు. ఆత్మవిశ్వాసం పెంచగలిగాడు.

'మన కర్తవ్యం మనదే. శ్రద్ధగా నిర్వర్తిస్తే చాలు' అని ఉత్సాహాన్ని నూరిపోశాడు. అందుకే సంధ్య సఫలీకృతమైంది. రవాణా/వాణిజ్య ఉన్నతాధికారి వద్ద కారు డ్రైవరుగా పనిచేస్తోంది ప్పుడు. ఈ బండినే కాదు– ఎంత పెద్ద వాహనాన్నీ నడుపుతానని సగర్వంగా చెప్తోంది ఇప్పటికీ!

ఏమిటి ఆమె బలం? తనమీద తనకున్న నమ్మకం. జీవిత భాగస్వామి నుంచే ప్రోత్సాహం లభిస్తున్నప్పుడు ఇక తిరుగేముంటుంది?

వాహనం చోదకంలో తనను తాను నిరూపించుకొన్న... ఒడిశా రాష్ట్ర ప్రభుత్వ శాఖలో మొదటి మహిళా డ్రైవర్ సంధ్య ఎందరికో స్ఫూర్తి.

డిగ్రీ చేసింది. రెండు/ మూడు / నాలుగు చక్రాల వాహనాలను తోలడంలోనూ తనదైన నేర్పును చాటుకుంది. లైసెన్సులు పొంది, విస్తృత శిక్షణలు అందుకుని, నెంబరు వన్‌గా నిలుస్తోంది ఇప్పుడు!

ఇక సరితది మరో విజయగాథ. తెలంగాణ రోడ్డు రవాణా సంస్థలో తొలి మహిళా డ్రైవరు. హైదరాబాద్–మిర్యాలగూడ మార్గంలో ఆ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుకు డ్రైవరు ఆమె!యాదాద్రి– భువనగిరి జిల్లాలోని సంస్థాన్ నారాయణపురం ప్రాంతంలోఇన సిత్య తండా ఆమె సొంత ఊరు. ఆమెది వ్యవసాయ కుటుంబం. సాధారణ జీవితం.

ఆమెకు మొదటి నుంచీ డ్రైవింగ్ పట్ల మక్కువ ఎక్కువ. అయితే బస్సు డ్రైవింగ్ సరితకు కొత్తదేమీ కాదు.ఢిల్లీలో కొంతకాలంగా ఇతరత్రా బస్సు డ్రైవింగ్ విధులు నిర్వర్తించిన ఆమె స్వరాష్ట్రంలో ఉపాధిని ఆశించింది. ఆ కోరిక ఫలించింది.

ఆమెను కదిలిస్తే – వనితా సాధికారత గురించి మాట్లాడుతుంది. మహిళాశ్రీ పథకం (బస్సుల్లో స్త్రీలకు ఉచిత ప్రయాణం), ఇతరత్రా సదుపాయాలనూ విశదీకరిస్తుంది. ఇంతటి సంస్థలో వాహన చోదకు రాలిగా తాను ఉండటాన్ని భాగ్యంగా అభివర్ణిస్తుంది. 'అవకాశాలు ఎక్కడో ఉండవు. మన చుట్టూనే ఉంటాయి. వాటిని సవ్యంగా వినియోగించుకోవడమే మన పని. ప్రయత్నిస్తే అసాధ్యమంటూ ఏదీ ఉండదు. విజయం మన దరికి చేరక మానదు' అనేదే సరిత జీవన సూత్రం.

అది ఎలక్ట్రిక్ బస్సు. డీజిల్ / పెట్రోలు మాదిరి కాదు. బ్యాటరీలతో శక్తి వినియోగం. గాలి నాణ్యత దీనితోనే కదా మెరుగుపడేది! పర్యావరణ పరిరక్షణ దీనివల్లనే కదా సాధ్యమయ్యేదీ! శబ్దం తక్కువ. నిర్వహణ వ్యయమూ తగినంత ఉంటుంది. ప్రయాణికులకు, చోదకులకు సానుకూలం. 'ప్రజారవాణా'కు అనువైన ఆ బస్సును నడిపే అవకాశం తనకెంతో అదృష్టమంటోంది సరిత.

ఆర్టీసీ అనగానే మనకు గుర్తుకొచ్చేవి; సుఖమయ; ప్రమాదరహిత ప్రయాణాలు. 'ఆర్టీసీ బస్సు ప్రయాణం మరింత సుఖవంతం' అన్నదే సంస్థ నినాదం. వీటన్నింటి ప్రాతిపదికన – ఆ సంస్థలో ఉద్యోగ సాధన తనకు గర్వకారణమంటోంది డ్రైవరు సరిత. విద్య, విజ్ఞానం, వికాసం, వృత్తి, ఉపాధి, వాణిజ్య, క్రీడలు, సైన్యం వంటి రంగా పరిధి నానాటికీ విస్తరిస్తూనే ఉంది. ముందుకు రమ్మని యువతకు పిలుపునిస్తోంది.ఆ అవకాశాలను ఎందుకు వినియోగించుకోకూడదన్నది ఆమె ప్రశ్న.

మహిళా ప్రగతి గురించి ఎన్నో మాట్లాడుతుంటారు. పథకాలు, కార్యక్రమాలను వల్లె వేస్తుంటారు. ప్రణాళికల వివరాలతో హోరెత్తిస్తుంటారు. వీటి విశ్వసనీయత గ్రహించి, ఆలోచనను ఆచరణకు తెచ్చినపుడే పురోగమనం. సరిత ఇప్పుడు ఆ మార్గంలో పయనిస్తోంది. భారీ వాహన చోదకత్వాన్ని అలవరచు కుని, స్త్రీ శక్తికి పర్యాయమవుతోంది. గతంలో ఢిల్లీలో కారుడ్రైవరుగా పని చేసింది సరిత. ఒక అధికారిణి సహాయంతో పల్లె నుంచి మహానగరానికి చేరింది. అక్కడి రవాణా వ్యవస్థలో తన చోదక నైపుణ్యాన్ని, పాటవాన్ని కనబరిచింది. స్వరాష్ట్రానికి చేరి, వృత్తిపరంగా విజయవంతంగా దూసుకు పోతోంది. ఆమెది వ్యవసాయ కుటుంబం. సాధారణ జీవితం. అక్కడి నుంచి ఆరంభించిన ప్రస్థానాన్ని తనే ఇన్నిన్ని మలుపులు మలుపులు తిప్పిందంటే ఆశలూ, ఆశయాలూ, శక్తులూ యుక్తులూ, దీక్షాదక్షతలూ కలగలసిన సంధ్య, సరితలు ఆదర్శప్రాయులు.

జంధ్యాల శరత్‌బాబు
సీనియర్ జర్నలిస్ట్

మొదటి భాగం



మొదటి వ్యవసాయ శాస్త్రగ్రంథం –

'కృషి పరాశరము'– ఇది వ్యవసాయం గురించి చర్చించే గ్రంథం. రచయిత పేరు కూడా గ్రంథశీర్షికలోనే కలసి ఉంది–పరాశరుడు. ఇదే కాదు, మానవులకు ప్రధాన ఆహారం చెట్ల నుండే వస్తుంది గనుక 'వృక్షాయుర్వేదము'తో ఆ విషయాన్ని చర్చించినవారు కూడా పరాశరుడే. మరొకటి, 'పరాశర హోర'–వేల సంవత్సరాల క్రితమే జ్యోతిష్యానికి భూమికను నిర్మించిన గ్రంథం. ఇదీ పరాశరుడి రచనే. ఇలాంటి గ్రంథాల రచయిత పరాశురుడు సప్తర్షులలో ఒకరైన వసిష్టుని మనవడు, శక్తి మహర్షి కుమారుడు. అతడు నిత్య యాత్రికుడు. మత్స్యకన్యను (సత్యవతి) వివాహం చేసుకున్నాడు. వీరి కుమారుడే వ్యాసుడు. వ్యాసునితోనే ధృతరాష్ట్రుడు, పాండురాజు జన్మించారు. అంటే పరాశరుడు కౌరవ పాండవుల పూర్వికుడు. గొప్ప వేదపండితుడాయన. రుగ్వేదంలో అగ్నిదేవుడు, సోమదేవునికి సంబంధించిన కొన్ని మంత్రాలు ఆయన పేరు మీదనే ఉన్నాయి. భారతీయ విజ్ఞానాన్ని సుసంపన్నం చేసిన వారిలో పరాశరుడు కూడా ఒకరిగా అవతరించాడు. కాలానుగుణమైన చట్టాల గురించి వ్యాసుడు, ఇతర రుషుల మధ్య సంభాషణ రూపంలో 'పరాశర స్మృతి' ప్రారంభమవుతుంది. కలియుగంలో వర్తించే చట్టాలను తెలుసుకోవాలని అనుకున్నారు మునులు. పరాశరస్మృతి ఒకటో అధ్యాయం 22వ శ్లోకం యుగ స్వభావానికి అనుగుణంగా చట్ట నియమాలు మారుతూ ఉంటాయని చెబుతుంది. కృత నియమాలు త్రేతాయుగానికి భిన్నం. ద్వాపర నియమాలు కలి నియమాలతో సమానం కావు అంటూ హిందూ ధర్మశాస్త్రాన్ని బోధించాడు పరాశరుడు.

పరాశరుడు ఏ కాలంవాడు? వేదాలు, భారతం, అర్థశాస్త్రంతో ఆయనకు పరిచయం ఉన్నట్టు రచనల ద్వారా తెలుస్తుంది. పరాశరుడిని వ్యవసాయం, ఖగోళం, వాతావరణ, జ్యోతిష్య శాస్త్రాలపై అధికారం కలిగిన వ్యక్తిగా వరాహమిహిరుడు ప్రస్తావించడం కృషి పరాశరం రచయిత కాలాన్ని నిర్ణయించడానికి మూలాధారమైంది. కాశ్యప, గార్గిలతోపాటు ఆయన పేరు ఉండటం, వృక్షాయుర్వేద రచయితగా గుర్తింపు పొందాడు. కొందరు పండితులు పరాశర స్మృతి 1– 5వ శతాబ్దాల మధ్య వెలువడిందని నిర్ణయించారు.

సేద్యం ప్రాధాన్యం గురించి అద్భుతమైన మాట అన్నాడు పరాశరుడు. నాలుగు వేదాలు చదివినవాడు, శాస్త్రాలు తెలిసినవాడు, మేధావియైన బ్రాహ్మణుడు కూడా కృషికర్మ (సేద్యం చేయడం) తెలియకుంటే దారిద్ర్యం అనుభవిస్తాడంటారాయన. సంపద, బంగారం, వెండి, రత్నాలు, వస్త్రాలు పుష్కలంగా ఉన్నప్పటికీ తిండిగింజలకు ప్రజలు వ్యవసాయదారులను ఆశ్రయించ వలసిందే. మెడ, కంఠం, చెవి, చేతులకు ఎన్ని బంగారు ఆభరణాలు ఉన్నా, అవి కడుపు నింపవు. ఆభరణాలు లేకున్నా జీవనం గడుస్తుంది. అన్నం లేకుంటే జీవితమే లేదు. కానీ సేద్యగాడు ఎవరి ముందు చేయి చాచవలసిన అవసరముండదు అంటాడు పరాశరుడు.

సేద్యమంతా ప్రకృతి మీద ఆధారపడినదే. రుతువులే సేద్యానికి ఆద్యంతాలు. హలారంభ ముహూర్తం గురించి చెబుతూ పరాశరుడు– స్వాతి, ఉత్తరత్రయం, రోహిణి, మృగశిర, మూల, పునర్వసు, పుష్యమి, శ్రావణం, హస్త నక్షత్రాలలో పొలం దున్నడం శ్రేయస్కరమంటాడు. పశు సంబంధిత లావాదేవీలు అష్టమినాడు చేయరాదన్నాడు. మొక్కలు నాటేందుకు ఆషాఢం అన్నిటి కన్నా ఉత్తమం, శ్రావణం మధ్యస్థం, భాద్రపదమాసం అధమమని నిర్దేశించాడు (శ్లో॥ 169).



నాగరికత ఆరంభానికి ముందు మనుషులు అడవులలో తిరుగుతూ కందమూల ఫలాదులు తిన్నారు. కొన్ని జంతువులను పట్టి వధించి వాటి మాంసం తిన్నారు. సాధు జంతువులను మచ్చిక చేసి, పాలు మాంసం ఆహారంగా ఉపయోగించుకున్నారు. ఉపయోగపడని వృక్షాలను నరికి, ఆహార పదార్థాలిచ్చే కొన్ని జాతుల గింజలను ప్రత్యేకంగా గుర్తించి, చల్లారు. వాటి నుండి వచ్చే పంటను ఆహారంగా ఉపయోగించారు. వ్యవసాయ పనిముట్లను మొదట రాతితోనూ, కర్రతోనూ, తరువాత లోహాలతోనూ చేసుకున్నారు. ఆ దశలో వారు దిగంబరులు. శీతాకాల తీవ్రతను తట్టుకొనడానికి జంతు చర్మాలను తరువాత నార, ప్రత్తి పండించి వాటిని బట్టలుగా తయారు చేసుకొన్నారు. జీవితం సౌఖ్యవంతంగా ఉంచుకునేందుకు తోడ్పడే మందులు, లేపనాలు, పరిమళ ద్రవ్యాలు తయారు చేసుకున్నారు. మనుషులు తమకు కావలసిన అన్నవస్త్రాలకు అవసరమైన ద్రవ్యాలను ఉత్పత్తి చేసుకునే కళనే వ్యవసాయమంటున్నారు.

'కృషి పీరాశేరేము'

వ్యవసాయం అనే శబ్దానికి 'కృషి' లేక పరిశ్రమ అని మాత్రమే అర్థం. చివరికి 'కోటి విద్యలూ కొండ్రుకు లోపలనే' అన్నట్టు ఈ కళ భారతభూమిలో అభివృద్ధి చెందింది.

సేద్యకళలో 'క్షేత్రకృషి', 'జంతుకృషి' అని రెండు ప్రధాన శాఖలు. నేలను ఆయత్త పరచి, విత్తనాలు వేసి పలు పంటలను, చెట్లను పెంచడం క్షేత్రకృషి. పచ్చికను, ఇతర మేత దినుసులను వృద్ధి చేసి పశు సంపద పెంచడం జంతు కృషి. క్షేత్రకృషి మళ్లీ మూడు విధాలు. ఉద్యాన కృషి (హార్టీకల్చర్), సామాన్య కృషి (కల్టివేషన్) తరు కృషి (ఫారెస్ట్రీ).

కర్షకునికి వర్షం వలన ప్రయోజనం మొత్తం పరిమితిని బట్టిగాక, అది కురిసే కాలాన్ని బట్టి ఉంటుంది. ఒక్కొక్కసారి వర్షపాత పరిమితిని బట్టి కూడా ఉంటుంది. శీతాకాలంలో కురిసిన 1 అంగుళం వర్షం, వేసవిలో పడిన ఒక అంగుళం వర్షం కంటే ఎక్కువ ఉపయోగం. అరగంటలోనే కుమ్మరించే రెండు అంగుళాల కుంభవృష్టి కంటే, ఆ రెండు అంగుళాల వానే 24 గంటల పాటు ఆగి ఆగి కురియడం మేలు. నేల ఇదివరకే పదును తేరి ఉంటే చిన్న చిన్న జడులయినా ఉపయుక్తమే. పదును లేని నేలకి ఆ జడుల వలన ప్రయోజనముండదు. 40 అంగుళాల వర్షం 2-3 మాసాలలో ముంచెత్తడం కంటే, తక్కిన నెలలన్నీ వర్షం పడకపోవడం కంటే, కొంత తక్కువైనా, అంతే వర్షం 5-6 మాసాల పాటు అప్పుడప్పుడు కురిస్తే కనుక వివిధ పంటల సాగుకు అనుకూలంగా ఉంటుంది. (వ్యవసాయ శాస్త్రము పేజీ. 182).

చినుకు పడినప్పుడు వాయువు నుంచి కొంత అమ్మోనియాను పీల్చుకుంటుంది. మేఘం నుండి వర్షపు బిందువులు ఏర్పడినప్పుడు విద్యుచ్ఛక్తి చేత గాలిలోని నత్రజని, తేమ సంయోగం చెంది కొంత నత్రికామ్లం జనించి వర్షంతో పాటే పడుతుంది. ఇంకా, వర్షపుధారలు పడినప్పుడు గాలిలోని కొన్ని సేంద్రియ పదార్థపు రేణువులను కూడా తెస్తుంది. నత్రజని సస్యాలకు కావలసిన ఆహార ద్రవ్యాలలో ఒకటి. అందుచేత వర్షంతోనే నేలకు కొంత సారం చేరుతుంది. 1888లో చెన్నపట్టణం (నేటి చెన్నై)లో కురిసిన వర్షాలపై పరిశోధనలు చేసి ఎకరానికి 4 పౌనుల వంతున నత్రజని చేరినట్లు లెక్క కట్టారు. ఇంగ్లండ్‌లోని ఒక ప్రాంతంలో సగటున 7.21 పౌనుల నత్రజని ఇలా నేలకు చేరుతున్నదని, అందులో 6.46 పౌన్లు అమ్మోనియా రూపంలో ఉందని లెక్క తేల్చారు. ప్రపంచం మొత్తం ఈ పదార్థాలు ఇలాగే ఏటేటా పదికోట్ల టన్నుల వరకు పుడమికి చేరతాయని అంచనా వేస్తున్నారు.

'కన్నెర్రనైనా మిన్నెర్రనైనా నీళ్లు కారతాయి' అని సామెత. సూర్యబింబంతో ఆకాశం బాగా ఎర్రగా ఉంటే అది వర్షసూచనగా భావిస్తారు. చంద్రుని చుట్టూ సుస్పష్టంగా పెద్ద పరివేషం (గూడు) కడితే అది కూడా వర్షసూచనగా పరిగణిస్తారు. వర్షపాతానికీ, ఖగోళంలోని ఆ పరిణామాలకీ నడుమ సంబంధాన్ని శాస్త్రజ్ఞుడు చెప్పాలి.

రెట్ట మతశాస్త్రం అనే గ్రంథం కూడా వర్ష సూచనల గురించి వివరించింది. హెచ్చుగా మంచు కురిసినా; చింత, మామిడి, నేరేడు, బాగా పూసినా, కాసినా మోదుగ వంటి కొన్ని కాయలలోని గింజల సంఖ్యను బట్టి, తూనీగల వంటి కొన్ని కీటకాల అభివృద్ధి, పింఛం విప్పి నెమలి నర్తించడం మొదలైనవి వర్ష సూచనలుగా చూస్తారు. (పేజీ. 206).

మోదుగకాయలో మూడు గింజలుంటే, ఆర్ద్రకార్తి మొదలుకొని అనగా ఆర్ద్ర, పునర్వసు, పుష్యమి, అశ్లేష, మఖ, పుబ్బ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనురాధ, జ్యేష్ఠ, మూల పూర్వాషాఢ కార్తెలలో మంచి వర్షం కురుస్తుంది. ఆ మూడు ప్రదేశాలలో మొదటి గింజ మాత్రమే ఉంటే మొదటి కార్తెలోను, మధ్య గింజ ఉంటే మధ్య కార్తెలోను, కడపటి గింజ మాత్రమే ఉంటే కడపటి కార్తెలలోను చక్కని వానలు పడతాయని అంచనా వేసేవారు. ఆ మూడూ వట్టి గింజలైతే? వర్షం కొంచెమేనని పెద్దలు చెబుతారు.

మంచి కవీశ్వరులను పోషించినవాడా! అంతం లేని దయకు నిధియైన వాడా! వేంకటరాజా! మనిషి గోవులను పూజించినప్పుడు ఆ మంద నుండి ఎర్రని కాంతి గలదిగాని, కుంటిదిగాని, గుడ్డిదిగాని, బక్క చిక్కినది గాని, మనో దుఃఖము చేత నడవ జాలని ఎద్దుగాని, ఆవుగాని బయటకు వస్తే భూమి మీది ప్రజలు రోగాలతో చనిపోతారు. వానలు కురియవు. ఆ దేశ రాజుకు హాని వాటిల్లును అని రెట్టడనే ఆ శాస్త్రజ్ఞుడు చెప్పారు. (రెట్ట మతశాస్త్రము పేజీ-30 టు 33). పశు సంపదకు ఒక కాలం ఇచ్చిన మర్యాద ఇది.

డా. కాశింశెట్టి సత్యనారాయణ
విశ్రాంత ఆచార్యుడు

సనాతన ధర్మం, వాఙ్మయ పరిరక్షణ, పర రాష్ట్రంలో అమ్మభాష మనుగడకు తన వంతు సహకారం అందించాలన్న సంకల్పంతో ముందుకు సాగుతోంది తమిళనాడు రాజధాని చెన్నపురిలోని 'వేద విజ్ఞాన వేదిక'.ఇద్దరు మిత్రుల(నోరి రామకృష్ణయ్య, సూరి రామకృష్ణ శాస్త్రి) మానస పుత్రిక. బాలారిష్టాలు అధిగమిస్తూ, మరో ఇద్దరి మిత్రుల చొరవతో తన ప్రత్యేకతను చాటుకుంటోంది. తెలుగు భాష, సాహిత్యం, పురాణేతిహాసాల ప్రచారమే ప్రధానంగా, ప్రతిఫలాపేక్ష రహితంగా ఆ ఇద్దరి సౌజన్యంతో సాగుతూ సాహితీప్రియుల ప్రశంసలు అందుకుంటోంది. ప్రతి నెల చివరి ఆదివారం సాయంత్రం అక్కడి తెలుగు సంగీత సాహిత్యప్రియులకు ఆటవిడుపు సమయం. నగరంలోని ఆంధ్రా సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్-ఆస్కా- (ఆంధ్రక్లబ్) ప్రాంగణం సాహితీ మధురిమలతో పులకిస్తుంది. 'తరతరాల తెలుగు కవిత' పేరిటి దశాబ్దంన్నరగా అందుతోన్న విజ్ఞాన వినోదాల విందు. సొంత నిధులతో ఆధ్యాత్మిక,సంగీత,సాహిత్య సేవకు సాగిస్తున్న సంస్థ సారథులు, అధ్యక్ష కార్యదర్శులు జేకే రెడ్డి, కందనూరు మధు.

వేద విజ్ఞాన

ఎంత దూరం ప్రయాణమైనా ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుందన్న సూక్తికి మరో నిదర్శనం చెన్నైలోని 'వేద విజ్ఞాన వేదిక'. బాలారిష్టాలను అధిగమించి తన ప్రత్యేకతను చాటుకుంటోంది. దాదాపు మూడు దశాబ్దాల క్రితం నగరానికి చెందిన ఇద్దరు ఆధ్యాత్మికవేత్తలు నోరి రామకృష్ణయ్య, సూరి రామకృష్ణ శాస్త్రి ఆలోచనతో పురుడు పోసుకుంది ఈ సంస్థ. ఆ ఇద్దరు మిత్రులు వెస్ట్ మాంబళంలోని కోవిలూరు మఠాలయం సందర్శించేవారు. అక్కడికి వచ్చే పండితులను ఆదరించాలనే భావన కలిగి, నూతన వస్త్రాలతో సత్కరించి ఆత్మసంతృప్తి చెందారు. అంతేకాదు...అలాంటి పండితులు, విద్వాంసులతో ధార్మిక ప్రవచనాలు, సాహిత్య ఉపన్యాసాలు ఇప్పిస్తూ, సంభావించుకోవాలనే భావన కలిగింది. దానివల్ల వేద,పురాణేతిహాసాలలోని మంచి విషయాలను నలుగురికి తెలియపరచడంతోపాటు నగరంలోని తెలుగువారు ఒకే చోట చేరే వీలుంటుందని తలచారు. వెంటనే కార్యాచరణకు పూనుకున్నారు. త్యాగరాయనగర్, విజయ రాఘవన్ వీధిలోని సూరి వారి నివాసంలో అవతరించింది 'వేద విజ్ఞాన వేదిక'. నేటి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త సామవేదం షణ్ముఖశర్మది తొలి ప్రసంగం. అలా ఆరు, ఏడు ప్రసంగాలు నిర్వహించారు. అయితే, అంతగా జనాదరణ లేకపోవడం, ఇతర కారణాలతో ప్రసంగాలు కొన్నేళ్లు నిలిచిపోయాయి. వయసు మీరిన తాము సంస్థను నిభాయించుకురావడం కష్టమని, సాహిత్యం పట్ల అభిరుచిగల మీరు కొనసాగించవచ్చు కదా?అన్న వారి అభ్యర్థన మేరకు ప్రస్తుత కార్యదర్శి కందనూరు మధు చొరవ చూపారు.అందుకు నగరంలోని వ్యాపార ప్రముఖుడు, ఆధ్యాత్మికవాది ముక్కు వెంకటేశ్ అండగా నిలిచారు. 2010 మార్చిలో సంస్థ పునరుద్ధరణ జరిగింది.



కందనూరు మధు, జేకే రెడ్డి

నన్నయ నుంచి వర్తమానం వరకు కవుల సాహితీసేవ, వివిధ సాహిత్య ప్రక్రియలు, వాటి అంశాలను వివరించే అపురూప కార్యక్రమం 'తరతరాల తెలుగు కవిత'. స్థానిక సాహితీ, విద్యావేత్తలతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల నుంచీ రప్పించి ఉపన్యాసాలు ఇప్పించడం ప్రత్యేకత. నెలవారీ సాహితీ కార్యక్రమాలతో పాటు అన్నమయ్య, త్యాగరాజు తదితర వాగ్గేయకారుల ఆరాధనోత్సవాలలో ప్రత్యేక కార్యక్రమాలు. పుస్తకావిష్కరణలు.

రాజధాని కళాశాల (చెన్నై) తెలుగుశాఖ విశ్రాంత ఆచార్యులు దేవెళ్ల చిన్ని కృష్ణయ్య 'ఆదికవి నన్నయ సాహిత్యం' అనే అంశంపై ప్రసంగంతో ఈ ధారావాహిక వెస్ట్ మాంబళంలోని మఠాలయంలో పునఃప్రారంభమైంది. దాదాపు ఏడాదిన్నర తర్వాత ఆడిటర్ జేకే రెడ్డి జత కూడారు. ఆయన, కందనూరు మధు అధ్యక్ష కార్యదర్శులుగా, మరో ముగ్గురు (భమిడిపాటి సుబ్రహ్మణ్యం, చిలుకూరి వేంకటేశ్వర్లు, పసుమర్తి బద్రీనాథ్) సభ్యులుగా ట్రస్టు నమోదైంది. కొంతకాలానికి ఆ ముగ్గురు వృద్ధాప్యం, ఇతర కారణాలతో పదవుల నుంచి తప్పుకున్నారు. ప్రస్తుతం వీరిద్దరు ప్రధాన సారథులుగా, వారి కుమారులు సభ్యులుగా ట్రస్ట్ నడుస్తోంది.

ప్రసంగాల నిర్వహణ వేదిక మఠం దూరంగా ఉండడంతో అందరికి అందుబాటులో ఉండేలా నగరం నడిబొడ్డున గల ఆంధ్రా సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్-ఆస్కా- (ఆంధ్రక్లబ్)కు

వేదిక - వైశిష్ట్యం

అమ్మభాషపై చిన్నచూపా..!

మన భాష గొప్పదనం, అందులోని మాధుర్యం, సాహితీ విశేషాలను మా తల్లిదండ్రులు ఆస్వాదించారు. మాకు కొంత అనుభవంలోకి వచ్చింది. ఈ స్ఫూర్తితో ముందు తరాలు మాతృభాషను గౌరవిస్తూ, దానిపై పట్టును నిలుపుకోవాలన్నదే మా భావన. ఉద్యోగ ఉపాధుల కోసం రాష్ట్రం దాటి వచ్చిన..ముఖ్యంగా ఈ తరం యువతకు, భావితరాలకు అమ్మభాషపై మమకారం పెంచాలన్నదే మా ఈ చిన్ని ప్రయత్నం. భాష గొప్పతనాన్ని, దాని మాధుర్యాన్ని పదుగురికి తెలియచెప్పాలన్నది మా ఆకాంక్ష. చెన్నై నగరంలో తెలుగువారు సంఖ్యాపరంగా గణనీయంగానే ఉన్నా, తరం మారుతున్న కొద్దీ ఇళ్లలో కూడా అమ్మభాష వాడకం తగ్గుతోంది. ఇక్కడ పుట్టి పెరుగుతున్న వారు కొంతవరకు తెలుగు మాట్లాడగలగుతున్నా, రాయలేక పోతున్నారు. ఒకటి, రెండు తరాలు దాటితే తెలుగుకు ఈ మాత్రం కూడా ఆదరణ ఉండక పోవచ్చనే ఆందోళన కలుగుతోంది. కాగా, సంస్థ పునఃప్రారంభానికి విశేష చొరవ చూపిన ముక్కు వెంకటేశ్ నెలకే కన్నుమూయడం కలచివేసే అంశం. 'వేదిక' కార్యక్రమంలో పాల్గొన వలసిందిగా కోరేందుకు ప్రముఖ రచయిత్రి మాలతీ చందూర్ ఇంటికి వెళ్లినప్పుడు జారి పడిన ఆయన మళ్లీ కోలుకోలేదు. ప్రియ మిత్రుడికి నివాళి.

మార్చారు. సమావేశాల నిర్వహణలో ఆస్కా అందిస్తున్న తోడ్పాటుకు కృతజ్ఞతగా 'వేద విజ్ఞాన సంస్థ' దానిని భాగస్వామిని చేసుకొని సంయుక్తంగా సుమారు పదేళ్ల పాటు ప్రసంగాలు నిర్వహించింది. కొత్త పాలకవర్గం భాగస్వామ్యాన్ని ఉపసంహరించుకొంది. అయినా రుసుం చెల్లింపు ప్రాతిపదికన అక్కడి సమావేశ మందిరాల్లో (కృష్ణా, గోదావరి) 'వేదిక'సాహిత్య సమావేశాలు కొనసాగుతున్నాయి.

'ఓంకార జన్య శ్రీవాణీం గణేశాక్షర శోభినీం
చతుర్వేదమై వందే వేద విజ్ఞాన వేదికాం'

ప్రార్థనా శ్లోకంతో ప్రారంభమయ్యే సదస్సు గంటన్నరసేపు సాగుతుంది. కేవలం బోధన సంబంధిత వ్యక్తులతోనే కాక, వివిధ రంగాలకు చెందిన వారితోనూ ప్రసంగాలు ఏర్పాటవుతున్నాయి. ఉదా: 'ప్రాచీన కావ్యసాహిత్యంలో ఆధునిక వైద్యాంశములు (వైద్యనిపుణులు ఏవీ దక్షిణామూర్తి). వివిధ సాహిత్య అంశాలపై వెలువడిన ప్రసంగాలను మచ్చుకు పరిశీలిస్తే....ఆదికవి నన్నయ (ఆచార్య దేవెళ్ల చిన్ని కృష్ణయ్య), సాహిత్యంలో సంశయావస్థ (పొన్నపల్లి శ్రీరామారావు), తెలుగు పద్య వైభవం (చేగొండి వీర వెంకట సత్యనారాయణ), తిక్కన కవితా శిల్పం (ఆచార్య వి. రామచంద్ర), నన్నచోడుడి కవితా రాజసం (డాక్టర్ ఎల్‌బీ శంకరరావు), రాయల కవితా ప్రాభవం (ఆచార్య తుమ్మపూడి కోటేశ్వరరావు),తెలుగు సాహిత్యం వ్యక్తిత్వ వికాసం (డా.గరికపాటి నరసింహారావు), సంగీత గేయధార (డా.వీబీ సాయికృష్ణ యాచేంద్ర), దాశరథి సినీ సాహిత్యం...జనరంజక వీణానాదం (ఆచార్య విస్తాలి శంకరరావు), గడియారం వేంకటశాస్త్రి సాహితీ వైభవం (నరాల రామారెడ్డి), అల్లసాని అల్లిక జిగిబిగి (దశరథ రామిరెడ్డి), ధూర్జటి కవితా మాధురీ మహిమ(వెన్నెలకంటి), వేద విజ్ఞానము-ఆధునిక సమాజం (డా.గోదా వేంకటేశ్వరశాస్త్రి), తిమ్మన పారిజాతాపహరణం-మానసోల్లాస వ్యాఖ్యానం (గంధం బసవ శంకరరావు), సారంగు తమ్మయ్య కవి విరచిత వైజయంతీ విలాసము (డా.ఆకెళ్ల విభీషణ శర్మ), తెలుగు సాహిత్యంలో అలంకారములు-స్వభావం, ప్రాధాన్యం (డా.రాణి సదాశివమూర్తి)ఎఱ్ఱన సాహిత్య వైభవం (డా.శలాక రఘునాథశర్మ), విశ్వనాథ వారి రామాయణ కల్పవృక్షం-పద్యశిల్పం (డా.జోస్యుల కృష్ణభాబు) పానుగంటి వారి విశ్వరూపం-సాక్షి (రెంటాల శ్రీవేంకటేశ్వరరావు), మనసు కవి సినీజీవన ప్రస్థానం (ఎస్వీ రామారావు), గోదావరి-సంగీత సాహిత్య ఝరి (బాలాంత్రపు రామ్ నాథ్), జానపద భాషా వైభవం (డా.చిగిచెర్ల కృష్ణారెడ్డి), తెనాలి రామకృష్ణుని కవితా వైభవం (గన్నమరాజు గిరిజా మనోహర్ బాబు), కూర్మనాథ కవి కవితా వైశిష్ట్యం (డా.పుట్టపర్తి నాగపద్మిని), పోతన భాగవతం-కావ్యశిల్పం (డా.గంగిశెట్టి లక్ష్మీనారాయణ) కురువంశ కులవధువులు-ధర్మస్వరూపిణులు (డా.ప్రభల జానకి), త్యాగరాజ కృతులు-సంగీత సాహిత్యవిశ్లేషణ (డా.రాణి నాగశ్రీ శైలేశ్వరి)

ఇంకా, సాహితీవేత్తలు ఆచార్య జీవీఎస్సార్ కృష్ణమూర్తి, బేతవోలు రామబ్రహ్మం, నండూరి పార్థసారథి, అప్పాజోస్యుల సత్యనారాయణ, వాడ్రేవు చినవీరభద్రుడు, పాపినేని శివశంకర్, భువనచంద్ర, శ్రీరమణ, కోట రాజశేఖర్, కొప్పర్తి రాంబాబు, స్వాతి శ్రీపాద, గిరిజాలక్ష్మి, ఘంటసాల రత్నకుమార్,సుద్దాల అశోక్‌తేజ, వేదగిరి రాంబాబు, ఉప్పలధడియం వెంకటేశ్వర, ఎస్ఏటీకే ఆచార్య, డాక్టర్ కాసల నాగభూషణం, పసుమర్తి బద్రీనాథ్, మోదుగల రవికృష్ణ, కోట రాజశేఖం, అవధానుల మణిబాబు, తదితరులు విలువైన ప్రసంగాలు చేశారు. క్రమం తప్పకుండా కొనసాగుతున్న ఈ ధారావాహికపై కోవిడ్ ప్రభావం పడింది. ప్రపంచాన్ని గడగడలాడించిన కోవిడ్ సమయంలో ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ వేదిక ధారావాహికకు కొంతకాలం విరామం ప్రకటించక తప్పలేదు. ఆ తరువాత నుంచి ప్రసంగాలు అలరిస్తూనే ఉన్నాయి.

సదస్సు నిర్వహణ ఇలా....

- సమయపాలన. సభికుల రాకతో నిమిత్తం లేకుండా నిర్ణీత సమయానికే సదస్సు ప్రారంభం.
- వక్త/ ఉపన్యాసకుడి గురించి క్లుప్తంగా పరిచయం.
- సంప్రదాయకంగా నూతర వస్త్ర బహూకరణతో సత్కారం.
- వేదికపై వక్త ఒక్కరికే అవకాశం/ఆసనం
- సమావేశ మందిరంలో పూర్తి నిశ్శబ్దం, సెల్ ఫోన్ కూడా మూగబోవలసిందే.
- ప్రసంగం వేళ ఆహ్వానితులు అటు ఇటు సంచరించడం ఉండదు.

డాII ఆరవేల్లి జగన్నాథస్వామి
సీనియర్ జర్నలిస్ట్

టాగూర్ పూర్వికుల ఇల్లు

ఉమ్మడి వారసత్వం మీద బాంగ్లా ద్వేషం

నిన్న విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ పూర్వికుల ఇల్లు కూల్చారు. ఇప్పుడు ప్రఖ్యాత దర్శకుడు, ఆస్కార్ పురస్కార గ్రహీత సత్యజిత్ రే ఇల్లు. భారతీయ మూలాలు, ఉమ్మడి వారసత్వ చిహ్నాలను బాంగ్లాదేశ్ మతోన్మాదులు సహించలేక పోతున్నారు. వాటితో పాటే హిందూ దేవాలయాలు. రవీంద్రుడు సాహిత్యంలో నోబెల్ బహుమతి అందుకున్నారు. రే ఆస్కార్ అందుకున్నారు. వీరి పూర్వికుల ఇళ్లు ఒక ఆర్థికశాస్త్ర నోబెల్ గ్రహీత హయాంలో ఇలా వార్తల కెక్కాయి. ప్రస్తుతం ఇది టాగూర్ వంశీకుల ఘనతను తెలిపే ఒక వస్తు ప్రదర్శనశాలగా మార్చారు. అందులోని ఉద్యోగులతో ఘర్షణకు దిగిన కొందరు దుండగులు విధ్వంసం సృష్టించారని అధికారులు చెబుతున్నారు.

జూన్ రెండోవారంలో రవీంద్రుని పూర్వికుల ఇంటిలో దుండగులు విధ్వంసం సృష్టించారు. బాంగ్లాదేశ్‌లోని సిరాజ్‌గంజ్ జిల్లాలో షహజాద్ పూర్‌లో కచాహరిబరి పేరుతో పిలిచే ఈ పురాతన కట్టడం మీద కొందరు దుండగులు దాడి చేశారు.

రాజధాని ఢాకాలో హరికిశోర్ రాయ్‌చౌధురి మార్గంలోని సత్యజిత్ రే తాతగారి ఇంటిని కూల్చే పనిని బాంగ్లాదేశ్ ప్రభుత్వమే చేపట్టింది. ఈ సెమీ కాంక్రీట్ భవనం కూల్చే పని సాగుతున్నదని స్థానిక మీడియా వెల్లడించింది. వందేళ్ల నాటి ఈ భవనం, ఆస్తి సత్యజిత్ రే తాత, ప్రముఖ సాహిత్యవేత్త ఉపేంద్ర కిశోర్ రేకు చెందినది. రే కుటుంబం అంటే బెంగాలీ సంస్కృతికి సంబంధించి ఎంతో ముఖ్యమైనదని బెంగాల్‌లో జరిగిన పునరుజ్జీవనోద్యమంలో వారి పాత్ర చరిత్రాత్మకమని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇప్పుడు విలవిలలాడిపోతున్నారు. ఇది చాలా విషాదకర పరిణామమని కూడా వాక్రు చ్చారు. అలాంటి చరిత్రాత్మక గుర్తును కూల్చకుండా చర్యలు తీసుకోవలసిందిగా బాంగ్లాదేశ్ ఆపద్ధర్మ పాలకుడు మహమ్మద్ యూనస్‌కు మమత విజ్ఞప్తి కూడా చేశారు. రే తాతగారి ఇల్లును కూల్చి ఆ స్థలంలో శిశు అకాడమీని నిర్మిస్తారని అక్కడి ప్రముఖ మీడియా సంస్థ డెయిలీ స్టార్ తెలియచేసింది. ప్రభుత్వానికి గౌరవం లేకపోయినా స్థానికులు కొందరు ఈ

డీఎంకే, కాంగ్రెస్ నడుమ వేడి పుట్టించిన "ఏసీ"

డీఎంకే అనే పార్టీ నాయకులది నోరా మరేమైనానా? నోరైతే కాదు. ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మం మీద వాగినంత దారుణంగా కాకపోయినా, డీఎంకే నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న తిరుచ్చి శివ ఓ వ్యాఖ్య చేశాడు. ఇది ఆయన స్వీయానుభవం కాదు. డీఎంకే ప్రముఖ నేత, స్టాలిన్ తండ్రి కె. కరుణానిధి ఈయన చెవిలో వేశాడట. ఆ కబురు ఏమిటి? కాంగ్రెస్ ప్రముఖుడు, స్వాతంత్ర్య సమరయోధుడు కె. కామరాజ్ నాడార్‌కి ఏసీ లేని గదిలో పడుకోవాలంటే ఇబ్బంది పడేవారట. అందుకు కారణం అదేదో ఎలర్జీ ఉండేదట. అంటే ఆయన ఏసీ లేకుండా నిద్ర పోలేకపోయాడని వెక్కిరించడమే. దీనిని తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు కె. సెల్వపెరుంథగై, కాంగ్రెస్ ఎంపీ జ్యోతిమణి కోరస్‌గా తిరుచ్చి శివ ప్రకటనను ఖండించారు. ఈ ఏసీ గొడవ ఎలాగూ ఆ రెండు మిత్రపక్ష ఇండీ కూటమి పార్టీల మధ్య వేడి పుట్టించక తప్పదని ఇప్పటికే బీజేపీ, అన్నాడీఎంకే అంచనాకు వచ్చేశాయి. డీఎంకే ఎన్నికల కోసమో, బీజేపీని తిట్టడం కోసమో, సనాతన ధర్మాన్ని కించ పరచడానికో పరోక్షంగా కాంగ్రెస్ పార్టీ మద్దతు తీసుకుంటుందని గాని, ఆ పార్టీ సభ్యులు ఎవరికీ ఉత్తరాది పార్టీ అంటే అస్సలు గిట్టదు. తిరుచ్చి శివ వ్యాఖ్యలు అందుకు నిదర్శనం. పైగా వాళ్లు ఏం మాట్లాడినా బహిరంగ సభలలోను, విలేకరుల సమావేశాలలోను, పెద్ద పెద్ద సదస్సులలోనే కూస్తారు. ఇప్పుడు శివ కూడా పెరంబదూర్‌లో జరిగిన బహిరంగ సభలో ఇలా కాంగ్రెస్‌కు కడుపు మండించే వ్యాఖ్యలు చేశాడు. శివకు 23/24 ఏళ్లు ఉన్నప్పుడు కరుణానిధి తన కారెక్కించుకుని అదేదో కార్యక్రమానికి తీసుకు వెళుతూ పిచ్చాపాటీగా చెప్పిన మాటలలో ఈ ఏసీ గొడవ కూడా వచ్చిందని అన్నాడు శివ. అన్నట్టు, ఆ 'చల్లని' కబురు తనకే చెప్పడం వెనుక కరుణానిధి దూరదృష్టి ఎంత ఉందో కూడా శివ చెప్పాడు. తాను బహిరంగ సభలలో ధణుతెగరకొడతాను కాబట్టి, ఏదో ఒకరోజున మంచి వేడివాడీ భాషతో ప్రజలకు ఈ విషయాన్ని అందిస్తానన్న నమ్మకంతోనే చెప్పాడని శివ చెప్పుకున్నాడు. విద్యుత్ కొరత గురించి ప్రత్యేకంగా సభలు పెట్టి విమర్శించిన కె కామరాజ్ తాను వెళ్లబోయే చోట, బసచేసే చోట ఏసీ ఉండేలా చూడాలని అనేవారని కూడా కరుణానిధి చెప్పారట. ఇదంతా కామరాజ్ నాడార్ నిరాడంబరత్వాన్ని అవమానించడానికేనని చాలా విమర్శలు వస్తున్నాయి. కామరాజ్ నిరాడంబర జీవిగా చరిత్రలో నిలిచారు. ఇప్పటి కాంగ్రెస్ నాయకులకి తెలియదుకానీ, కామరాజ్ జీవించి ఉండగానే కరుణానిధి ఆయనను చాలా కటువైన పదాలతో విమర్శించేవాడని రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు అన్నామలై ట్వీట్ చేశారు. కామరాజ్ గురించి ఇన్ని అబద్ధాలు చెబుతున్నా కాంగ్రెస్ నాయకులు ఇప్పటికీ నోరు ఎందుకు మెదపడం లేదని, డీఎంకే లేకుండా ఎన్నికలలో పోటీ చేసే దమ్ము లేదు కాబట్టే నోరు ఎత్తడం లేదా అని అన్నామలై విలేకరుల సమావేశంలో కూడా ప్రశ్నించారు. కాంగ్రెస్ వాళ్లు ఇప్పటికైనా తమకు వెన్నెముక అనేది ఉందని గట్టిగా నిరూపించుకోవాలని అన్నాడీఎంకే సవాలు విసిరింది. ఏమైనా, ఎయిర్ కండిషనర్ వేడి కూడా పుట్టించగలదు.

సత్యజిత్ రే పూర్వీకుల ఇల్లు

భవంతిని కూల్చడానికి అభ్యంతరం వ్యక్తం చేశారు. మైమెన్‌సింగ్ ప్రాంతంలో ఎంతో ఖ్యాతి కలిగిన రే వంశీకుల భవంతి కూల్చడం సరికాదని వారి వాదన. ఆ ప్రాంతంలో ప్రముఖమైన శశి లాడ్జి వద్ద ఉన్న ఈ ఆస్తిని చిరకాలంగా అధికారులు పట్టించుకోలేదు. దీనితో భవనం శిథిలమైంది. భవనాన్ని కూల్చడమంతా నిబంధనలకు అనుగుణం గానే, అన్ని అనుమతులతోనే జరుగుతున్నదని అధికారులు తెలియచేశారు. పురావస్తు శాస్త్రవేత్తల అంచనా ప్రకారం ఈ భవనం నిర్మించి వందేళ్లు దాటుతుంది. ఉపేంద్ర కిశోర్ రే కిశోరీగంజ్, కటియాది జిల్లాలోని మాసువా ప్రాంత జమిందారు. భారత్, ఇతర దేశాల నుంచి వచ్చిన ఒత్తిడి కారణంగా ప్రస్తుతానికి రే ఇల్లు కూల్చే పనిని ఆపారు. ఉదారవాదులకీ, కమ్యూనిస్టులు/ రే అభిమానులకీ ఈ వార్త సంగతి పట్టలేదా?

ఇదేరకం జిహాద్?

జిహాద్‌లు ఎన్ని రకాలు? చెప్పడం కష్టమే. కర్ణాటకలో ఇప్పుడు పెళ్లి జిహాద్ గాని నడుస్తున్నదా? విశాల్‌కుమార్ గోకావి విషయం చూడండి! ఇతడు గదగ్ జిల్లాకు చెందినవాడు. నా పెళ్లాం నన్ను బలవంతంగా మతం మార్చేసింది బాబోయ్ అంటూ గోల పెడుతున్నాడు. ఆ మేరకు పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. తహ్‌సీన్ హోసామని అనే అమ్మాయితో కలసి ఇతడు మూడేళ్లు సహజీవనం చేశాడు. చివరికి నవంబర్ 2024న రిజిస్టర్డ్ వివాహం కూడా చేసుకున్నాడు. అయితే రిజిస్టర్డ్ పెళ్లేమిటి? సంప్రదాయబద్ధంగా మళ్లీ పెళ్లాడదాం అందట తహ్‌సీన్. అయితే చిక్కేమిటీ అంటే, ఆ పెళ్లి ముస్లిం సంప్రదాయంలో జరగాలంది. వైవాహిక జీవితంలో గొడవలెందుకు అనుకున్నాడు కుమార్. సరే అని మాత్రమే అన్నాడు. ఆ మేరకు ఈ సంవత్సరం ఏప్రిల్ 25న పెళ్లి జరిగింది. కానీ కుమార్ పేరు కాస్తా ముస్లిం పేరుగా మారిపోయింది. మౌల్వీ



మతం మార్చినట్టు కూడా చెప్పేశాడు. హోసామని వివాహం ముస్లిం సంప్రదాయం ప్రకారం జరిగింది, ఇదిగో రుజువు అంటూ ఒక వీడియో దేశం మీద పడింది. జరిగితే జరిగిందిలే అనే గోకావి అనుకున్నాడు. కానీ ఇతడి కుటుంబం ఒత్తిడి మేరకు హిందూ సంప్రదాయం ప్రకారం పెళ్లి జరగాలన్నాడు. అందుకు జూన్ 5న ముహూర్తం కూడా నిశ్చయించారు. ముందు సరేనన్న హోసామని తరువాత ఆమె కుటుంబ సభ్యుల ఒత్తిడితో కుదరదని చెప్పింది. ఇంతకీ మతం మార్చుకుని ఇస్లాంలోకి రాకపోతే నువ్వు నాపై లైంగిక దాడికి పాల్పడ్డావని కేసు పెడతానని బెదిరించిందట. ఇంకా ఏమిటంటే, ఇతడి భార్య, ముస్లిం అత్తగారు బేగం బాను క్రమం తప్పకుండా నమాజ్ చేయమని, జమాత్‌కు హాజరు కావాలని బలవంత పెడుతున్నారు. ఇక తప్పేదేముంది? పోలీసు వారు కేసు నమోదు చేశారు. అంచేత ప్రేమ గుడ్డిదేమో కాని, మతం లేనిదయితే కాదు. తస్మాత్ జాగ్రత్త. నిన్నగాక మొన్న ఉత్తర ప్రదేశ్‌లో అరెస్టయిన చాహంగూర్ బాబా కేసు ఇంకా జనం మరవక ముందే ఇది బయటపడింది. అన్నట్టు ఆ బాబా మత మార్పిడి వ్యవహారం ఇటీవలి చరిత్రలోనే అతి పెద్దదట.

మేఘాలయ యోధుడు తిరోత్ విగ్రహ ఆవిష్కరణ

బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జీవితకాల పోరాటం చేసిన యు తిరోత్ సింగ్ సయీం నిలువెత్తు విగ్రహాన్ని నాంగ్‌ఖాలా అనే చోట జులై 17న ఆవిష్కరించారు. తిరోత్ 190వ వర్ధంతి సందర్భంగా హెన్యూట్రప్ యూత్ కౌన్సిల్ ఆయన విగ్రహం ఆవిష్కరించింది. 19వ శతాబ్దంలో ఆయన ఆంగ్లేయుల పాలన మీద గెరిల్లా పోరాటం చేశారు. అదే ఖాసీ ఉద్యమం. ఆంగ్లేయుల అనుమతి లేకుండా నాంగ్‌ఖాలాలో రోడ్డు నిర్మాణం చేపట్టిన తిరోత్ ఈస్టిండియా కంపెనీ ఆగ్రహానికి గురయ్యారు. దీనితో 1829 ప్రాంతంలో పోరాటం ఆరంభించారాయన. 1833లో ఆయన అధికారులకు దొరికిపోయే వరకు కూడా ఆయన పోరాడారు. ఢాకా కేంద్ర కారాగారంలో బందీగా ఉన్న తిరోత్ జూలై 17,1835న కన్నుమూశారు. జూలై 17న ఇప్పటికీ తిరోత్ సంస్మరణ దినంగా పాటిస్తారు. విగ్రహ ఆవిష్కరణకు నాంగ్‌ఖాలా ప్రాంత తెగల పెద్దలు, స్థానికులు, హెన్యూట్రప్ యూత్ కౌన్సిల్ సభ్యులు హాజరై, తిరోత్ త్యాగాన్ని స్మరించుకుని ఘనంగా నివాళులు అర్పించారు. వలస పాలనకు వ్యతిరేకంగా తిరోత్ సాగించిన సమరమే ఇతివృత్తంగా ఉన్న పలు గీతాలను ఈ సందర్భంగా ఆలపించారు. తిరోత్‌కు జాతీయ స్థాయిలో మృతవీరుడి గౌరవం దక్కవలసి ఉందని యూత్ కౌన్సిల్ అధ్యక్షుడు రాయ్ కుప్రా సిన్రెమ్ కోరారు. 1857 ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం కంటే ఎంతో ముందే వలస పాలన మీద దండెత్తిన ఘనత తిరోత్‌కు దక్కుతుందని రాయ్ కుప్రా తన ఉపన్యాసంలో పేర్కొన్నారు. తిరోత్ పోరాటమంతా మేఘాలయ ప్రాంత వాసుల హక్కుల కోసం, భూమికోసం వారి గుర్తింపు కోసమే జరిగిందని ఆయన గుర్తు చేశారు.

చేపకూరలో 'బహిష్కరణ' మసాలా

హిందువుల మనోభావాలను కించపరుస్తూ, పండుగలలో వారు పాటించే ఆచారాలను చిన్న చూపు చూస్తూ దానికి సెక్యులరిజం అని పేరు పెడతామంటే అన్ని వేళలా కుదరదు. కన్వర్ యాత్ర విషయంలో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం పెట్టిన నిబంధనలను అవహేళన చేసే వారు సౌత్ ఏసియన్ యూనివర్శిటీ తీసుకున్న చర్యలను గమనించడం అవసరం. ఫిబ్రవరి 26వ తేదీ మహా శివరాత్రి. ఆ రోజు ఆ యూనివర్శిటీలో విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగింది. ఇందుకు సంబంధించి కాస్త ఆలస్యం అయినా అధికారులు సరైన తీర్పు చెప్పారు. ఆ రోజు పర్వదినం కాబట్టి మెస్‌లలో మాంసాహారం కుదరదని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ముందే చెప్పింది. అందుకు విరుద్ధంగా భారతీయతకీ, హిందూత్వకీ ఎల్లవేళలా వ్యతిరేకంగా ఉండే ఎస్ఎఫ్ఐ వెనక ఉండి మాంసాహారం వండించింది. మెస్ సెక్రటరీ చేప మాంసం కూడా ఏర్పాటు చేశాడు. ఇందుకు అభ్యంతరం తెలిపిన ఏబీవీపీ విద్యార్థుల మీద బాంగ్లాదేశీయుడు సుదీప్తో బసు దాడికి దిగాడు. ఘర్షణ యావత్తు ఆ బాంగ్లాదేశీ పరిశోధక విద్యార్థి కారణంగానే జరిగిందని, తప్పంతా అతడిదేనని అధికారులు నిర్ధారణకు వచ్చారు. విశ్వవిద్యాలయం నుంచి శాశ్వతంగా బహిష్కరించారు. జూలై 19న అధికారులు ఈ విషయం వెల్లడించారు. 24 గంటలలో వసతి గృహం వీడి వెళ్లాలని ఆదేశించారు. బసుతో పాటు, మెస్ కార్యదర్శి యాశాదా శావంత్‌కు రూ. 5000 వంతున జరిమానా కూడా విధించారు. నిజానికి బసు దుడుకు ప్రవర్తన కారణంగా 2022లో కూడా ఒకసారి సస్పెన్షన్‌కు గురయ్యాడు. ఇతరుల మీద ఏబీవీపీ తమ ఆహారపు అలవాట్లను రుద్దేందుకు ప్రయత్నిస్తున్నదని ఎస్ఎఫ్ఐ వాదిస్తోంది. సెక్యులర్ విలువల మీద కూడా పరిషత్ దాడి చేస్తున్నదట. సెక్యులరిజం పేరుతో ప్రతి హిందూ ఆచారం మీద దాడికి దిగడాన్ని ఏమంటారో ఈ భావి మార్క్సిస్టు గూండాలే చెప్పాలి. చూడబోతే జ్యోతిబసు వారసత్వం నిలపడం తన కర్తవ్యమని ఈ పిల్లసు భావించినట్టే ఉంది.

'ప్రతిపక్షాలను విభజిస్తున్న రాహుల్': వామపక్షాలు

బీజేపీ దేశాన్ని విభజించే పనిలో ఉందన్న మాట రాహుల్ గాంధీ నాలుక చివరి ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. కానీ ఇప్పుడు కొత్తగా విపక్షాలను విభజించే పనిలో రాహుల్ పడితే ఎలా అంటోంది సీపీఎం. మంచి ప్రశ్న. దేశం ఆలకించి జవాబు కోసం వెతకాల్సిన ప్రశ్న. శాసనసభ ఎన్నికలను ముందు పెట్టుకుని రాహుల్ గాంధీ ఇలాంటి ప్రకటనలు ఇస్తే మరి విపక్షంలో గందరగోళం సృష్టించడమే అవుతుంది కదా! అదే చెప్పాడు సీపీఎం నాయకుడు, రాజ్యసభలో ఆ పార్టీ నేత జాన్ బ్రిట్టాస్. కేరళకి వచ్చి, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌తో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు)ను పోల్చడంతో ఎర్రపార్టీ గొంతులో వెలక్కాయ పడినంత పనైంది. 'లోక్‌సభలో ప్రతిపక్ష నేత స్థానంలో ఉన్న రాహుల్ గాంధీ భుజస్కంధాల మీద ఉన్న అతిపెద్ద బాధ్యత ఏమిటి? సెక్యులర్ శక్తులను ఐక్యంగా ఉంచడం. అంతేకాని, వాళ్ల మధ్య విభజన తేవడం, గందరగోళంలోకి నెట్టడం కాదు' అని బ్రిట్టాస్ జూలై 19న రాజకీయ పాఠాలు చెప్పారు రాహుల్ గాంధీకి. అంతకు ముందు రోజు కాంగ్రెస్ 'యువనేత' కొట్టాయంలో చేసిన వ్యాఖ్యకు ఇది బ్రిట్టాస్ ఖండన. అయినా రాహుల్ ఎంతపెద్ద మాట అనేశాడు! అతడు ఆర్ఎస్ఎస్, సీపీఎంలతో సిద్ధాంతపరంగా పోరాడుతున్నాడట. ఆ రెండు సంస్థల మీద ఈ గాంధీ-నెహ్రూ వారసుడి పెద్ద ఫిర్యాదు ఏమిటి అంటే- ప్రజల సమస్యల పట్ల వీరికి ఎలాంటి ఉద్వేగాలు లేవట. ఆయన అలా అన్నారు, మరి మీరేమంటారు అని బ్రిట్టాస్‌ని అడిగారు విలేకరులు. అలా మాట్టాడడం పూర్తిగా అవివేకం అన్నాడు బ్రిట్టాస్. రాహుల్ ఎప్పుడు కేరళలో పర్యటించినా ఇలాంటి పనికిమాలిన విషయాలు మాట్టాడడానికి సమాచారం సిద్ధంగా ఉంటుంది. అందుకు కారణం, కేరళ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీయే అన్నారు బ్రిట్టాస్. మరొక చక్కని విశ్లేషణ కూడా చేశారు బ్రిట్టాస్. ఆర్ఎస్ఎస్‌తో పోరాటానికి రాహుల్ కేరళను రణభూమిగా ఎంచుకున్నారు. నిజానికి ఇది కాంగ్రెస్-సీపీఎంల రణక్షేత్రం అన్నారాయన. 2004 ఎన్నికలలో కాంగ్రెస్‌కు సీపీఎం బాసటగా నిలిచిందీ అంటే అందుకు కారణం, బీజేపీని అధికారానికి దూరంగా ఉంచాలనే ఉద్దేశంతో మాత్రమేనని అన్నారు. అయినా రామజన్మభూమి ఉద్యమంలో కాంగ్రెస్ నిర్వహించిన పాత్ర ఏమిటో కాస్త ఆయన నోటితోనే చెప్పమనండి, విని తరిద్దాం అని కూడా ఆయన విలేకరుల ఎదుటే సవాలు

విసిరారు. రామజన్మ భూమి ఉద్యమాన్ని ఎలా ఎదుర్కొన్నదో దేశానికి తెలియదా అని కూడా ప్రశ్నించారు. అయోధ్యలో తాళాలు తెరిపించి, తరువాత కూల్చడంలో పాత్ర కూడా కాంగ్రెస్ పార్టీ తీసుకుందని పెద్ద ఆరోపణే చేశారు. సీపీఎం నాయకుడు. కాబట్టి రాహుల్ కాస్త ఆచితూచి మాట్లాడడం అవసరమనీ, సెక్యులర్ శక్తుల మధ్య విభజనకు దారి తీసే విధంగా వ్యాఖ్యలు చేయరాదని కూడా బ్రిట్టాస్ హితవు పలికారు. రాహుల్ గాంధీ ఏం చెప్పినా, దాని ప్రభావం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలో విపక్షాల ఐక్యతమీద పడదని బ్రిట్టాస్ ప్రగాఢ విశ్వాసం వెలిబుచ్చారు. అసలు ఐక్యత ఉంటే కదా, దాని మీద ప్రభావం పడడానికి. ఇదిలా ఉండగా సీపీఎం దాయాది సీపీఐ అగ్రనేత డి. రాజా మరో దేవ రహస్యం విప్పారు. ఈయన వ్యాఖ్యలకు దేశంలో ఆట్టే గుర్తింపు ఉండదు.

ఇండీ కూటమికి చీపురు పార్టీ వీడ్కోలు

ఇకపై చీపురు పార్టీ ఇండీ బ్లాక్‌తో కలసి ప్రయాణం చేయదు అన్నాడు రాజ్యసభ సభ్యుడు సంజయ్‌సింగ్. జూలై 19వ తేదీనే ఇండీ బ్లాక్ నేతలు సమావేశం ఏర్పాటు చేసుకున్న తరుణంలో సరిగ్గా తుమ్మినట్టే ఉన్న ఈ ప్రకటన చేశాడు. ఇండీ కూటమిని ఉద్ధరించడానికి కాంగ్రెస్ చేస్తున్నదేమిటి అని కూడా సింగ్ నిలదీశాడు. అసలు ఇండీ బ్లాక్ 2024 కోసం ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక ప్రదర్శన. ఆ అంశంలో ఆప్‌కి పూర్తి స్పష్టత ఉంది. అప్పుడు అనుకున్నట్టే లోక్‌సభ ఎన్నికలలో ఢిల్లీ, హరియాణాలలో కాంగ్రెస్‌తో కలసి పోటీ చేశాం. అక్కడితో అది అయిపోయింది. ఇప్పుడు బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో మేం ఒంటరిగానే పోటీ చేస్తాం అని కూడా సింగ్ తేల్చి చెప్పేశారు. పంజాబ్, గుజరాత్‌లలో జరిగిన ఉప ఎన్నికలలో ఆప్ ఒంటిరిగానే పోటీ చేసింది కదా అని కూడా ఆయన వ్యాఖ్యానించారు. ఇండీ బ్లాక్ నిర్వహణ అంటే కాంగ్రెస్ పార్టీకి మరీ పిల్లల ఆటలా కనిపిస్తున్నదని సింగ్ విమర్శించారు. మొన్నటి లోక్‌సభ ఎన్నికలు అయ్యాక మళ్లీ ఇండీ కూటమి సమావేశం నిర్వహించారా అని సింగ్ నిలదీశారు. అసలు ఇండీ కూటమి విస్తరణకి ప్రయత్నమెక్కడ జరగుతోంది అని కూడా అన్నారు. ఇండీ కూటమిలో ఉండీ లేనట్టు ఉన్నవాళ్లని కూడా ఉండనిచ్చేటట్టు లేరని సింగ్ భావిస్తున్నట్టే ఉంది. కాంగ్రెస్ ఒకసారి అఖిలేశ్ యాదవ్‌ని విమర్శిస్తుంది. మరొకసారి ఉద్ధవ్ ఠాక్రేను, ఇంకొకసారి మమతా బెనర్జీని దుమ్మెత్తి పోస్తుంది. వీరందరినీ కలిపి ఉంచాలి. కూటమిలో కాంగ్రెస్ పెద్ద పార్టీ. కానీ అందుకు తగ్గట్టు ప్రవర్తించడం లేదు కదా అన్నారు ఆప్ ఎంపీ. గుజరాత్ ఉప ఎన్నికలలో తాము విజయం సాధించినా, ఆ విజయం ఆప్‌కి దక్కకుండా చేయడానికి బీజేపీయే కాంగ్రెస్ అభ్యర్థిని ప్రయోగించిందని ఆ పార్టీ నేత అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. నిజమే, ఢిల్లీలో చిత్తుచిత్తుగా ఓడిన తరువాత గుజరాత్‌లో గెలిచిన ఒక్క అసెంబ్లీ సీటు వాళ్లకి కొండంత అండగా కనిపించడంలో విశేషం లేదు. కానీ ఆ భాగ్యం కూడా లేని కాంగ్రెస్‌తో చీపురుకైనా ఇంకా ఏం పని?

ఎవరూ పట్టించుకోరు. కానీ పార్టీ 25వ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో రాజకీయ తీర్మానం ప్రతిని ఆయన విడుదల చేశారు. అంతటి ముఖ్యమైన (వారికి సమా) తీర్మానంలో ఈ రహస్యం ఇమిడి ఉంది. ఇండి కూటమి సాధించిన విజయం చాలా పరిమిత మని ఆయన చెప్పేశారు. ఎందుకు? 'సభ్య పక్షాలు చాలావరకు స్వతంత్రంగానే పోతున్నాయి. ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయి. బహుశా ఎన్నికలలో కాబోలు. సమష్టి తత్వంలోని బలం గురించి ఇంకా అవి గుర్తించవలసి ఉంది.' అన్నారు డి రాజా. రాహుల్ గాంధీ కేరళ వచ్చి వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గంలో సీపీఐ అభ్యర్థి మీద పోటీ చేసి ఉండవలసింది కాదని రాజా తిరిగి విలపించారు. బిడ్డ చచ్చినా పురుడు కంపు పోదంటే ఇదే. అక్కడ పోటీ చేసి ఓడిన వారు మరెవరో కాదు, డి రాజా సతీమణి. ఎవరు నమ్మితే ఏమిటి? నమ్మకపోతే ఏమిటి? అన్నట్టు మరొక వ్యాఖ్య కూడా చేశారు రాజా. ఇండీ కూటమిలో వచ్చిన వస్తున్న, వస్తూనే ఉండే రాజకీయ, సైద్ధాంతిక పరమైన విభేదాలను రూపుమాపడానికి సీపీఐ దారుణాతిదారుణంగా కృషి చేసిందని ఆయన గుర్తు చేశారు. పనిలో పనిగా రాజ్యాంగ విలువలను ఒక పక్క రక్షిస్తూ, బీజేపీ విభజన రాజకీయాల నుంచి దేశాన్ని కూడా కాపాడిందట. ఎటొచ్చీ ఇండీ పెద్దన్న కాంగ్రెస్‌ను తన అభ్యర్థి మీద వయనాడ్‌లో పోటీ చేయకుండా రెండుసార్లు కూడా ఆపలేకపోయింది. సైద్ధాంతిక ఏకత్వం లేకనే ఇవన్నీ జరుగుతున్నాయని పాపం ఇప్పుడు తనను తాను ఊరడించుకుంటున్నది సీపీఐ. సైద్ధాంతిక ఏకత్వం గురించి అన్ని పార్టీలు పట్టించుకోవాలని, ప్రధానంగా ఇండీ కూటమిలో పెద్దన్న కాంగ్రెస్ గుర్తించాలని తీర్మానం కోరింది. ఇంతకీ వామపక్షాలు కాంగ్రెస్ పార్టీని ఇంకా మోస్తాయా? ఇండీ కూటమి జీవించే ఉందని చెప్పే రుజువులు ఇంకా ఏమైనా మిగిలి ఉన్నాయా? ఈ ప్రశ్నలన్నీ ఎందుకు? అసలు రాహుల్ గాంధీ కాంగ్రెస్‌కు నాయకత్వం నుంచి తొలగించాలన్న మాట వాటి నుంచి రావచ్చు కదా?

విదేశీ ఉగ్రవాద సంస్థల జాబితాలో టీఆర్ఎఫ్

ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్)ను అమెరికా విదేశీ ఉగ్రవాద సంస్థలో జాబితాలో చేర్చింది. అంతేకాదు, స్పెషల్లీ డెజిగ్‌నేటెడ్ గ్లోబల్ టెర్రరిస్ట్‌గా కూడా ముద్ర వేసింది. ఈ నిర్ణయం పట్ల భారత్ హర్షం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ ఏమీ మాట్లాడకపోయినా, ఆ పార్టీ ఎంపీ శశిథరూర్ కూడా ఆ నిర్ణయాన్ని శ్లాఘించారు. పాకిస్తాన్‌ను నిట్టనిలువునా ముంచిన ఏప్రిల్ 22 నాటి పెహల్గామ్ కాల్పులకు కారణం ఈ సంస్థే. భారత్–అమెరికాల మధ్య త్వరలో జరగబోయే వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడడం విశేషం. పాకిస్తాన్ కేంద్రంగా పనిచేసే ఉగ్రవాద సంస్థ లష్కర్ ఏ తాయిబా చాటున పనిచేసే ఉగ్రవాద సంస్థ టీఆర్ఎఫ్. పెహల్గామ్‌లో టీఆర్ఎఫ్ ఆ ఘాతుకానికి పాల్పడి 26 మందిని పొట్టన పెట్టుకున్న మూడు మాసాలలోనే ఇలాంటి కీలక నిర్ణయం అమెరికా తీసుకుంది. 2008 నాటి ముంబై పేలుళ్ల తరువాత పాకిస్తాన్ కేంద్రంగా పనిచేసే ఉగ్రవాద సంస్థ భారత పౌరుల మీద జరిపిన అతిపెద్ద ఘాతుకం ఇదేనని చెబుతున్నారు. కాగా అమెరికా నిర్ణయం గురించి ఆ దేశ విదేశాంగమంత్రి మార్కో రుబియా వెల్లడించారు. ఈ నిర్ణయాన్ని బట్టి అమెరికా అంతర్జాతీయ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటానికి నేటికీ కట్టుబడి ఉందన్న అంశాన్ని ప్రపంచానికి చాటుతున్నదని రుబియో వ్యాఖ్యానించారు. పెహల్గామ్ కాల్పులు తమ పనేనని టీఆర్ఎఫ్ ప్రకటించింది కూడా. దీని నాయకుడు షేక్ సజ్జాద్ గుల్. అమెరికా తీసుకున్న ఈ నిర్ణయంతో పాకిస్తాన్ మీద మరింత ఒత్తిడి పెరిగే అవకాశం ఉన్నది. పాకిస్తాన్ ఉగ్రవాదుల తయారీ కేంద్రంగా ఉన్నదని మొదటి నుంచి భారత్ ఆరోపిస్తూనే ఉంది. 2024లో భారత భద్రతా దళాల మీద జరిగిన దాడుల వెనుక కూడా టీఆర్ఎఫ్ పాత్ర ఉంది.

కథ

స్నేహం

రత్నాకర్ పెనుమాక

మా మరదలు స్వేచ్ఛ ఇయ్యాల మజ్జానం బేగ్గేసుకుని ఒక్కతే వొచ్చింది ఇంటికి. సాధారణంగా ఒక్కతే రాదు. ఎప్పుడొచ్చినా ఆళ్లాయినతోనే వొత్తాది. ఎందుకంటే ఆళ్లుండే హైద్రాబాద్ నించి మా ఊరు సేరిలంక రావాలంటే రాత్రంతా రైల్లో ప్రయాణించి సామర్ల కోటలో దిగి ఆ తర్వాత బస్సెక్కి మురమళ్లలో దిగి ఆటో ఎక్కితే కానీ రాలేం. తను పెళ్లి చేసుకుని తొమ్మిది నెలలే అయింది. మా ఆయినగారు, ఇంట్లోవోళ్లు సైంటిస్ట్ సంబంధం తీసుకొత్తే తనకి నచ్చలేదు. అతను సినిమా హీరోలా ఉన్నా, బోల్డన్ని ఆస్తిపాస్తులున్నా, సుచి కాలేజీలో ఒకతన్ని ప్రేమించానని నాకైతే ఎప్పుడో చెప్పింది కానీ, ఇంట్లోవోళ్లకి మొన్న సంబంధం తీసుకొచ్చాకే చెప్పింది.

ప్రేమించిన అబ్బాయి పేద్ద అందగాడేమీ కాదు. సమానమైన పొడుగుతో అటు పొదవు ఇటు పొట్టి కాకండా, చామనఛాయతో తప్పిడి ముక్కుతో ఉన్నా, చాలా స్టైల్‌గా, సోగ్గా ఉన్నాడు. పెద్ద అందంగా లేపోయినా ఉన్న కాతంత అందానికే మెరుగులు దిద్ది అందంగా కనిపిత్తన్నాడు. అతనికి పెద్ద ఆస్తిపాస్తులు లేపోయినా, సుచితోపాటే సమానంగా చదువుకుని ఉజ్జోగం చేత్తన్నాడని, అన్నాట్లికంటే ముఖ్యంగా మా మరదలు మహా మంకుది. అందుకే మా మరదలి మాట ఇనక తప్పక, తను ప్రేమించిందని అతన్నే పెళ్లి చేసారు. ఇద్దరూ వేరే వేరే మల్టినేషనల్ కంపెనీల్లో ఆర్కిటెక్ట్‌లుగా పనిచేత్తా హైద్రాబాద్ తార్నాకలో ఒక ఫ్లాట్‌లో ఉంటన్నారు. ఏ ఫంక్షనూ మిస్సవరు. ఇంట్లో ఏ కారిక్రమం జరిగినా ముందుంటారు. చూట్టానికే కాదు, నిజంగానే ఆళ్లిద్దరూ ఎంతో ప్రేమగా ఉంటం వొల్ల కుటుంబంలో ఉత్తమ జంటగా గుర్తింపొచ్చింది.

ఆయిన చుట్టాలని ఈవిడి, ఈవిడి చుట్టాలని ఆయిన చేలా బాగా చూసుకోటం, కలుపుగోలుగా ఉంటం వొల్ల ఈళ్ళ పెళ్ళిచేసి చేలా మంచి పని చేసాం అనుకుంటన్నాం. నేను, సుచి వొదినా మరదళ్లమే అయినా నా పెళ్లయినఈ ఐదేళ్లలో మా ఇద్దరి అంతరంగిక ఇసయాలు కూడా దాచుకోకండా చెప్పుకునేంత అనుబంధం. తను ప్రేమిత్తన్న ఇసయం, తను ఆ అబ్బాయికి, అదే మా తమ్ముడు ఆదర్శ్‌కి చెప్పటానికి ముందే నాకు చెప్పింది. అందుకే ఆళ్లిద్దరి పెళ్లి అందరికంటే ఎక్కువ నన్నే సంతోషపెట్టింది. రోజూ వీడియో కాల్ చేసి మాటాడుకుంటాం. ఒక నెల రోజుల కితం ఒక ఇసయం చెప్పింది. అది మీకు చెప్పటానికి ముందు అసలు తనెందుకు ఒంటరిగా వొచ్చిందో కనుక్కుందాం రండి.

తనలా ఒంటరిగా రాటం ఇంట్లో అందరికీ ఇడ్డూరంగా ఉంది. వొచ్చిన ఎంటనే అడిగితే బాగోదని ఆ రోజంతా అందరం మామూలుగానే ఉన్నాం. సాయంత్రం ఆఫీసునించొచ్చిన ఆళ్లన్నియ్య నాతో "సుచి ఎందుకలా అకస్మాత్తుగా ఒక్కతే వొచ్చింది. నీకేమైనా చెప్పిందా. ఆదర్శ్ లేకండా రాటమేంటి? ఏమైందట? ఏదైనా సమస్యా? నీకు చెప్పిందా?" అనడిగాడు. "లేదండీ నేనూ అడగలేదు. తను చెబుతుందేమోనని చూత్తన్నా" అన్నాను. "సమయం చూసుకుని రేపు నెమ్మదిగా నువ్వే అడుగు" అని చెప్పి తువ్వాలు సబ్బు అట్టుకుని గౌతమీ నదికి తానానికెళ్ళాడు. మా అత్తగారు మాంగారు కూడా నన్నే అడగమన్నారు. ఎందుకంటే తనతో ఏ ఇసయమైనా మాటాడగలిగిన, అడగగలిగిన చనువు, స్నేహం ఉన్నది నాకు మాత్రమే, తన కోపం గురించి ఈళ్లందరికీ తెలుసు అందుకే ఇలాగ!

మరసటిరోజు నేను కాఫీ కాసుకుని ఇత్తడి గ్లాసులో ఏసుకుని వేడివేడిగా అట్టుకెళ్లి ఇత్తే బద్దకంగా మంచం మీంచి లేచి కాఫీ తాగింది. తాగుతుంటే అడిగాను. "సుచి ఒక్కతివే వచ్చావే, ఆదికి సెలవుల్లేవా?" అని. "ఏం ఆడు రాపోతే ఈ ఇంటికి నన్ను రానివ్వరా?" అంది కోపంగా. "అదేంటే అలా అంటావ్. పెళ్లయినా ఈ ఇల్లు నీ సొంతమే, నీ ఇంటికి నువ్వు ఎప్పుడ్కెనా రావొచ్చు. ఎలాగైనా రావొచ్చు. ఎప్పుడూ కలిసే వొచ్చేవోరు ఇలా వొక్కత్తివే వొత్తే ఇంట్లో అందరికీ కంగారుగా ఉంది. మీ ఇద్దరిమజ్జ ఏమైందో అని, అంతే!" అన్నాను. "సరే ఒదినా నాకు మనసు బాగున్నపుడు చెబుతాను. ఇప్పుడా ఇసయాలేమీ అడగొద్దు" అంది. "సరేలేవే నీకెప్పుడు చెప్పాలనిపిత్తే అప్పుడే చెప్పు అంత కంగారేమీ లేదులే. నువ్వు లేచి ఫ్రెష్ అయ్యి వొత్తే టిఫిన్ రెడీ చేత్తాను" అంటా లేచాను. ఆ రోజంతా మేవిద్దరం ఎంతో సంతోషంగా తన పెళ్లికి ముందు ఇసయాలు మాటాడుకుంటా గడిపాం.

మరసటిరోజు నేను కూరకి ఉల్లిపాయలు తరుగుతంటే తనూ వొంట గదిలోకొచ్చింది. కప్‌బోర్డులో ఉన్న పెళ్లి పత్రిక అట్టుకుని "వొదినా ఈ పత్రిక మా ఫ్రెండ్ వాసంతిదేనా లవ్ మేరేజ్ చేసుకుంటాదనుకుంటే పెద్దలు కుదిర్చిన పెళ్లి చేసుకుంటందేంటి?" అనడిగింది. "ఓ అదా, ఆళ్ల ఇంట్లో వోళ్లు ఒప్పుకోలేదంట అందుకని". "పోన్లే ఏ పెళ్లయినా అన్ని మనం అనుకున్నట్టు జరుగుతాయేంటి ఎవరి రాత ఎలా వుంటే అలా జరుగుతాది" అంది. వేదాంత ధోరణిలో! "అదేంటే అంత మాటనేసావ్. లవ్ మేరేజ్ చేసుకున్న నువ్వు ఎంత సంతోషంగా ఉన్నావో ఇంట్లో అందరికీ తెలుసు. ఆదర్శ్‌లాంటి కుర్రోణ్ణి మీ అమ్మ నాన్న తేగలరేంటి? ఇంట్లో అందరూ మిమ్మల్ని చూసి ఎంత ముచ్చట పడతన్నారో" అంటంటే "చాల్లే వొదినా అన్ని ఇసయాలు పైకి కనిపించినంత బాగుండవు" అంది సుచి.

"ఏవైందే అలా అంటన్నావ్, ఆదర్శ్ మంచోడు కాదా? ఎంతో ప్రేమగా ఉంటాడు. నువ్వే లోకం అన్నట్టుంటాడు, కదే అదంతా నటనేనా?" అనడిగాను. "కాదులే వొదినా కానీ..." అని చెబుతా ఆగింది. "ఏ తనకేమైనా మానసిక ఇకారాలున్నాయా, ఏవైనా నిన్ను బాధపెట్టే పైశాచిక ఆనందాల్లాంటియ్యి?" అనడిగాను. "అంటే వొదినా" అంటా ఆగింది. తనేదో చెప్పలేక ఇబ్బంది పడతందని గ్రహించి నేను లోగొంతుతో "చేలామంది మగోళ్లు బయటికి ఎంత బాగున్నా లొంగికంగా అసమర్థులుగా ఉంటారంట, అలాంటి అసంతృప్తి ఏమైనా ఉందా? ఎందుకంటే ఇలాంటి ఇసయాలు చెప్పుకోవటానికి నేను తప్ప ఇంకెవరున్నారు నీకు? చెప్పవే సుచి నేనెవరికీ చెప్పను. నీ కష్టం అర్థం చేసుకుంటానంతే" అంటా ఎన్ను నిమిరాను ఓదార్పుగా. "అయ్యో వొదినా అలాంటి సమస్య అసలు కాదు. ఆడు ఆ ఇసయంలో చేలా నిపుణుడు" అంది. సుచి ఆళ్లాయిన్ని "ఆడు" అనే సంభోదిత్తాది సొంతం అనే భావనతో అంతే కానీ కోపంతో కాదు.

సుచి చెప్పింది "మేము పెళ్లికి రెండు సంవత్సరాల ముందునించే ప్రేమించుకున్నాం. ఫీల్డ్ ట్రిప్ కెళ్లినపుడు, ప్రాజెక్ట్ కోసం ఎళ్లినపుడు ఇలా చేలాసార్లు ఒంటరిగా కలుసుకునే అవకాశం వొచ్చింది మా ఇద్దరికీ. కానీ తనెప్పుడు దాన్ని దుర్వినియోగం చేసుకోలేదు. పెళ్లి కాకండా కలిత్తే ఒకేళ పెళ్లి జరక్కపోతే ఆ అపరాధ భావన తనని జీవితాంతం ఎంటాడుతుందనీవోడు. పెళ్లయ్యాక కూడా మొదటిరాత్రి అంతా కబుర్లాడుకుంటానే గడిపాం. అప్పుడు తను చెప్పిన ఒక అద్భుతమైన ఇసయం ఏంటంటే మనిషికి ఉన్న భాషల్లో అన్నాట్లికంటే అద్భుతమైన భాష బాడీ లాంగ్వేజ్. ఒకరిమీద మనకి అభిమానం కలిగినపుడు ఒకరు శభాష్ అని నోటితో చెబుతారు. కొందరు భుజం తడతారు. అలాగే ఒకరికి ఒకరిమీద ఇష్టం కలిగినపుడు నువ్వంటే నాకిష్టం అని చెబుతారు. ఆ ఇష్టం ఇంకా ఎక్కువుంటే కొందరు కావిలించుకుంటారు. ఆ ఇష్టం ఇంకా ఎక్కువుంటే ముద్దు పెట్టుకుంటారు. అదే ఇష్టం, ప్రేమ ఒక ఆడమనిషి మీద మగోడికి భరించలేనంత ఎక్కువున్నపుడు అతని తీవ్రమైన ప్రేమకి భావవ్యక్తీకరణే సంభోగం. కాబట్టి సంభోగం రెండు శరీరాల కలయిక కాదు. రెండు మనసుల సంయోగం, సమభోగం, సంభోగం. అలాంటి భరించలేనంత మోహావేశం, కలిగిన సమయంలో సంభోగంలో పాల్గొందాం" అంటా ఆ రాత్రంతా కబుర్లాడుకున్నాం.

"మరి ఇంత బాగున్నపుడు ఇంకేంటి సమస్య?" అనడిగాను. తను ఓ మూడు సెకన్లాగి "నాకు రేప్ జరిగింది" అంది. ఆ మాట ఇనగానే అవాక్కయ్యాను. తేరుకోటానికి పది సెకన్లట్టింది. "అవునా?" "అవును" అంటా అసలు ఇసయం చెప్పింది. "ఎవరు చేసారే ఇంత దుర్మార్గం?" అనడిగాను. భయం భయంగా ఎలాంటి ఇవరాలు ఇనాల్సివస్తుందోనని భయపడతా... "ఇంకెవరు? ఆడే ఆ ఆదిగాడే" అంది. "ఏంటి మీ ఆయనే నీ మీద అత్యాచారం చేసాడా? భర్త భార్య మీద చేస్తే అది రేప్ ఎలా అవుతుందే?" అన్నాను. "రేప్‌కి నిర్వచనం ఏంటో తెలుసా? ఒక మనిషికి ఇష్టం లేకండా చేసే ఏ సంభోగ మైనా అత్యాచారమే అవుతుంది. అది భార్యైనా సరే! కోర్టులు దీన్ని నేరంగానే పరిగణిస్తున్నాయే వొదినా" అంది.

"అలా ఇష్టంతో పనిలేకుండా కొన్ని వొందలసార్లు మీ అన్నియ్య నన్ను కలిసుంటాడు. అలా అనుకుంటే మీ అన్నియ్య మీద కూడా కేసెట్టాలి" అన్నాను నవ్వుతా.

"ఎవరి అభిప్రాయం ఆళ్లది. ఎవరి ఆలోచన ఆళ్లది. నేను నీ అంత అమాయకురాలిని కాదు వొదినా. ఆడు, నేను ఓ మూడేళ్లదాకా పిల్లలు వొద్దను కున్నాం. అన్నివిధాల స్థిరపడ్డాక కానీ పిల్లల్ని కనకూడదని నిర్ణయించుకుని, నేను కాపర్

పిల్లల్ని కనే ఇసయంలో నాకు కొన్ని నిర్దిష్టమైన అభిప్రాయాలున్నాయ్ వొదినా! సంభోగ సమయంలో భార్యాభర్తలు ప్రేమగా సంతోషంగా కలిస్తే ఆ కలయిక వల్ల కలిగీ పిల్లలు మనుషుల పట్ల ప్రేమగా ఉంటారు. సెక్స్ సైకాలజి ప్రకారం భార్యాభర్తలు కలుసుకునీటపుడు ఏ ఆలోచనలతో కలుత్తారో పుట్టీ పిల్లల ఆలోచనలు కూడా అలాగే ఉంటాయంట. దీని ప్రకారం మా ఆరాత్రి కలయిక వల్ల కలిగీ సంతానం కచ్చితంగా ఏ సంఘ విద్రోహక శక్తిగానో మారీ ప్రమాదముంది. ఈ సమాజానికి నేను ఉత్తమ పౌరులనివ్వాలనుకుంటన్నాను.

టి ఏయించుకున్నాను. అది ఆడికి ఇబ్బందిగా ఉంది, అంటే ఓ రెండు నెలల కితం తీయించేసుకు న్నాను. మళ్లీ ఏయించుకుందాం అనుకున్నాం.

ఈలోగా ఓరోజు రాత్రి నాకు ఒళ్లంతా పులపరంగా ఉండి మజ్జానం ఆఫీసుకి సెలవెట్టుకుని వొచ్చేసాను. ఇసయం ఆడికి చెబుదామని ఎన్నిసార్లు చేసినా ఫోనెత్తలేదు. కేబ్ బుక్ చేసుకుని ఇంటికొచ్చి టాబ్లెట్లేసుకుని పడుకున్నాను. ఆడు రాత్రి ఎప్పుడులా కాకుండా లేటుగా వొచ్చాడు. వొత్తా వొత్తా మల్లెపూలు అట్టుకొచ్చాడు. మల్లెపూలు తెత్తే మా ఇద్దరికీ ఆరోజు కలుసుకోవాలనీది చెప్పకనే చెప్పుకునే ఓ కొండగుర్తు. ఆడు ఆఫీసునించి వొత్తానే ఎప్పుడూ లేంది ఫుల్‌గా తాగేసి వొచ్చాడు. కాలింగ్ బెల్ కొడితే లేవలేక లెగిసి నెమ్మదిగా తలుపు తీసేసరికి ఆడు మూడడుగుల దూరంలో ఉండగానే మందుకంపు, చేతిలో మల్లెపూలవోసన గొంతు నులిమేత్తా నా కడుపు దేవింది. నాకు అసలు నచ్చని వాసన ఆడి నోటిలోంచి. కళ్లు మూతలు పడుతన్నా బలవంతంగా లేపుతా అడుగులు అదుపు తప్పుతన్నా పడకండా నడవడానికి ప్రయత్నిత్తా లోపలికొచ్చి "డాళింగ్ సుచి ఈ రాత్రంతా స్వర్గం చూద్దాం పద ఈ పూలెట్టుకో నేను కాళ్లు మొహం కడుక్కుని వొత్తాను" అంటా లేప్‌టేప్ బేగ్ సోఫాలో అడేసి మల్లెపూలు కవర్ నా చేతికిచ్చి బాత్‌రూంలో కెళ్ళాడు.

ఓ పది నిమిషాల తర్వాత బట్టలు మార్చుకుని బెడ్‌రూంలో కొచ్చాడు. నేను ఎల్లి పడుకుంటంటే నా దగ్గరకొచ్చి "పూలెట్టుకోలేదే?" అంటా నావేపు చూసి "అలా చూత్తన్నావేంటి కోపంగా, ఓ మందు కొట్టాననా? సాయంత్రం మా కొలీగ్‌కి ప్రమోష నొచ్చిందని ట్రీటిచ్చాడు అందుకే తాగాను. రోజూ తాగుతానా ఏంటి? ఏదో అప్పుడప్పుడు ఇలా తప్ప నపుడు. ఈ పూలెట్టుకో నాకు చేలా హార్నీగా ఉంది లేట్ చెయ్యకు" అంటంటే, "నాకు మజ్జానం నించి ఫీవర్ సింప్టమ్స్ ఉన్నాయి. ఒళ్లంతా పచ్చి పుండులా ఉంది. ఈరోజొద్దు ప్లీజ్ పడుకో" అన్నాను ప్రాధేయ పడతా! కానీ ఆడికయ్యేమీ అర్థం కాట్లేదు. మందు మత్తులో ఆడికి నేను కోపంగా ఉండి అలా అబద్దం ఆడుతున్నానకుంటన్నాడు. కానీ నా బాధ అర్థం కాలేదు ఆడికి.

ఆడి కళ్లు కామంతోటి, మందుమత్తు తోటీ మూతలు పడుతంటే నా మొఖంలో భావాలు, నా బాధ ఆడికేం అర్థమౌతాది? అందుకే నేను వొద్దని ఎంత బతిమాలతన్నా ఇసకండా మొరటుగా నా మీదికి దూకి బలవొంతంగా నన్ను అనుభవించాడు. ఇన్నాళ్లు సమభోగం గురించి రొమెన్స్ గురించి ఎన్నో కొత్త కొత్త ఇసయాలు చెప్పి, నాకు స్వర్గం చూపించే వోడు ఆ రాత్రి ఆడి మందు కంపు నా కడుపులో దేవేత్తంటే ఒళ్లంతా పచ్చిపుండులా కమిలిపోతంటే కర్కశంగా, మొరటుగా, పాశవికంగా నన్ను అనుభ వించి నరకం చూపించాడు. ఆ బాధ నా శరీరాన్ని మూడు రోజులుదాకా, ఆడి ప్రవర్తన నా మనసును ఈ రోజుదాకా వేదిత్తానే ఉంది.

ఆ పొద్దుట ఏమీ ఎరగనట్టు మావూలుగా ఉన్నాడు. నేను మూడు రోజులు మాటాడలేదు ఆడితో. మూడోరోజు మాటాడాను. ఆడెంత బాధ పెట్టాడో చెప్పాను. అంతా ఇన్నాక కూడా ఆడి మాటల్లోకాని, ఆలోచనల్లోకానీ అపరాధ భావం గానీ, పశ్చాత్తాపం కానీ కనిపిచ్చలేదు. ఆ నెలంతా ఎలాగో గడిపాం ఇద్దరం. పోయిన నెల నెలసరి రాలేదు. అనుమానమొచ్చి టెస్టింగ్ కిట్ తెచ్చుకొని నీరుడు పరీక్ష చేసుకుంటే గర్భం వొచ్చినట్టు నిర్ధారణ అయ్యింది. కానీ ఆ ఇసయం తెలిసేసరికి నెల దాటింది. అందుకే అబార్షన్ తప్ప ఏరే మార్గం లేదని ఆడితో అబార్షన్ చేయించుకుంటానంటే వొద్దంటా పేద్ద గొడవెట్టాడు. ఇది జరిగిన దగ్గిర్నించి మా ఇద్దరి మజ్జ కలయికలు లేవు, ప్రేమగా మాటలు లేవు, ఒకే ఇంట్లో ఉంటా శత్రుదేశ సైనికుల్లా ఉంటన్నాం.

చివరగా "నువ్వు తీసుకెళ్లి అబార్షన్ చేయిత్తావా లేదా?" అనడిగాను. "నేను చేయించను సరికదా నువ్వు చేయించుకోవాలన్నా నా సంతకం లేకండా ఏ డాక్టరూ చెయ్యరు, ఎలా చేయించుకుంటావో నేనూ చూత్తాను" అంటా ఛాలెంజ్ చేసాడు. అందుకే సెలవెట్టుకొని వొచ్చాను, అబార్షన్ చేయించుకునే ఎళ్తాను" అంది.

"ఇలా ఇష్టం లేకండా భర్తలు కలవటం సర్వ సాధారణమే తల్లీ! దీనికంత రార్ధాంతం దేనికి? అబార్షన్ దేనికి? తనకి ఇష్టం లేనపుడు ఉంచుకో" అన్నాను. నా జీవితంలో జరిగిన ఇలాంటి సంఘటనలు గుర్తుచేసుకుని. దానికి "వొదినా మిగతా ఆడాళ్ల గురించి నాకు తెలీదు. నా దృష్టిలో ఆ రాత్రి జరిగింది అత్యాచారమే. ఆ కారణంతో ఆణ్ణేమీ ఇడాకులు అడగట్లేదు కదా! మానవ సహజంగా జరిగిన తప్పిదంగా పరిగణించి క్షమించేసాను.

పిల్లల్ని కనే ఇసయంలో నాకు కొన్ని నిర్దిష్టమైన అభిప్రాయాలున్నాయ్ వొదినా! సంభోగ సమయంలో భార్యాభర్తలు ప్రేమగా సంతోషంగా కలిస్తే ఆ కలయిక వల్ల కలిగీ పిల్లలు మనుషుల పట్ల ప్రేమగా ఉంటారు. సెక్స్ సైకాలజి ప్రకారం భార్యాభర్తలు కలుసుకునీటపుడు ఏ ఆలోచనలతో కలుత్తారో పుట్టీ పిల్లల ఆలోచనలు కూడా అలాగే ఉంటాయంట. దీని ప్రకారం మా ఆరాత్రి కలయిక వల్ల కలిగీ సంతానం కచ్చితంగా ఏ సంఘ విద్రోహక శక్తిగానో మారీ ప్రమాదముంది. ఈ సమాజానికి నేను ఉత్తమ పౌరులనివ్వాలనుకుంటన్నాను. సంఘ విద్రోహక శక్తులను కాదు!

అందుకే ప్రేమైక సమభోగం ద్వారా కలిగీ సంతానం కచ్చితంగా ఉత్తమంగా ఉంటాది. అందుకే ఇప్పుడు అబార్షన్ చేయించుకోవాలనుకుంటన్నాను" అంది.

దానికి నేను "సుచి మీ ఆయన సంతకం లేపోతే అబార్షన్ చెయ్యరేమో కదే, మరెలా?" అన్నాను.

"ఆడికి చట్టం తెలియనట్టుంది ఈ మజ్జే సుప్రీం కోర్టు ఒక జడ్జిమెంటిచ్చింది. అబార్షన్ చేయించు కోవటం, చేయించుకోకపోవటం స్త్రీ హక్కు దానికి ఎవరి అనుమతి అవసరం లేదు. స్త్రీ మేజర్ అయితే చాలు. కాబట్టి ఆడి పర్మిషన్ అవసరం లేదు వొదినా. ఈ ఇసయాలన్ని అన్నియ్యతోటి, అమ్మనాన్నల తోటీ చెప్పి ఒప్పించాల్సిన బాధ్యత నీదే" అంది సుచి.

నేను ఆళ్లందరికీ చెప్పి ఒప్పించాను. మా మాంగారు, మా ఆయినగారు ఆదర్శ్‌కి ఫోన్ చేసి రప్పించారు. సుచి ఎందుకు అబార్షన్ కావాలంటందో ఆదర్శ్‌కి అర్థమయ్యాలా చెప్పింది. తను కోరుకున్నట్టే అబార్షన్ చేయించుకుంది. వోరం రోజులుండి అన్ని కుదిరాక ఆది, సుచి హైద్రాబాద్ ఎళ్లారు. ఈ సంఘటన నాలో చేలా మార్పు తీసుకొచ్చింది. నాకు ఎక్కడ స్వేచ్ఛ ఉన్నా లేపోయినా సంభోగం దగ్గిర మాత్రం నా స్వేచ్ఛకు భంగం రానియ్యట్లేదు.

వచ్చేవారం కథ..

ముంచెత్తేముప్పు

- మీనాక్షి శ్రీనివాస్

అదిగో... హైదరాబాద్ అంతర్జాతీయ మారథాన్!

హైదరాబాద్ వార్షిక అంతర్జాతీయ మారథాన్ పరుగుకు భాగ్యనగరం మరోసారి ముస్తాబవుతోంది. ఆగస్టు ఆఖరి వారంలో రెండురోజుల పాటు జరిగే ఈ మహాపరుగులో వివిధ దేశాలకు చెందిన 29 వేల మంది రన్నర్లు పాల్గొనబోతున్నారు.

మానవజీవితానికీ..పరుగుకూ అవినాభావ సంబంధమే ఉంది. వయసుతో పని లేకుండా ఏదో ఒక రూపంలో ఉరుకుల పరుగుల జీవితం గడపడం అందరికీ అలవాటే. బుడిబుడి అడుగుల దశలో ప్రారంభమయ్యే తొలి పరుగు నుంచి వయోవృద్ధ దశ వరకూ కొనసాగుతూనే ఉంటుంది. పరుగు అనగానే మెరుపువేగంతో సాగిపోయే 100 మీటర్ల రేస్, 200 మీటర్ల రేస్‌లతో పాటు దమ్ముపట్టే శక్తికి పరీక్షగా నిలిచే 400 మీటర్లు, 800 మీటర్లు, 1500 మీటర్లు, 3వేలు, 5వేల మీటర్ల పరుగు అంశాలే గుర్తుకు వస్తాయి. అయితే ప్రాచీన ఒలింపిక్స్ నుంచి ఆధునిక ఒలింపిక్స్ వరకూ ఓ ప్రధాన క్రీడాంశంగా ఉంటూ వచ్చిన మారథాన్‌ను పరుగు అంశాలకే మహా పరుగుగా పరిగణిస్తారు.

26 మైళ్లు లేదా 42 కిలోమీటర్ల పరుగు...

గ్రీస్ సైనికుడు స్పిరిడన్ లూయిస్ జ్ఞాపకంగా నిర్వహిస్తున్న మారథాన్ పరుగుకు శతాబ్దాల చరిత్రే ఉంది. 1896కు ముందు, ఆ తరువాత జరిగిన, జరుగుతూ వస్తున్న ఒలింపిక్స్‌లోనూ మారథాన్ పరుగు ఓ కీలక అంశంగా ఉంటూ వస్తోంది. 204 దేశాల నడుమ జరిగే ఒలింపిక్స్ లేదా 70కి పైగా దేశాల నడుమ జరిగే కామన్వెల్త్ గేమ్స్, 40కి పైగా దేశాల మధ్య జరిగే ఆసియా క్రీడల ఆఖరిరోజున.. చిట్టచివరి అంశంగా మారథాన్ పరుగును నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

26 మైళ్ల 385 అడుగులు (42 కి.మీ. 195 మీటర్ల) దూరం సాగే మారథాన్ పరుగులో పాల్గొనాలన్న ఆలోచన ఒక ఎత్తయితే.. పోటీలో పాల్గొని పరుగు దూరం మొత్తాన్ని పూర్తి చేయగల గడం మరో ఎత్తుగా భావిస్తారు. ఇక.. మారథాన్ పరుగులో విజేతగా నిలవడం అంటే అసామాన్య విజయమనే చెప్పాలి. కాలానుగుణంగా మారథాన్ పరుగు పలు మార్పులు చేర్పులకు లోనవుతూ వస్తోంది.

స్త్రీపురుషుల నుంచి వయోవృద్ధుల వరకూ...

జాతీయ, అంతర్జాతీయ మారథాన్ పోటీలలో యువతీయువకులతో పాటు వయోవృద్ధుల వరకూ మారథాన్ పరుగులో పాల్గొంటున్నారు. బామ్మలు సైతం మారథాన్‌లో పాల్గొనటమే కాదు.. పరుగు మొత్తం దూరాన్ని పూర్తి చేయగలగడం విశేషం. ఈ పరుగు ప్రస్తుత జీవన విధానంలో ఓ ప్రధాన భాగంగా ఇమిడిపోయింది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏడాది 800 రకాల మారథాన్ పోటీలను నిర్వహించడం చూస్తే ఈ మహాపరుగుకు ఉన్న ఆదరణ అంతా ఇంతా కాదు. ఆరోగ్యపరమైన అంశాలపట్ల విశ్వమానవుల్లో స్పృహను పెంచడంతో పాటు జాగృతం చేయటానికి అంతర్జాతీయ మారథాన్ పరుగు పోటీలను ప్రధాన వాహకంగా చేసుకొంటూ వస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల మహానగరాలు వేదికలుగా వార్షిక అంతర్జాతీయ మారథాన్ పోటీలను నిర్వహించడం సాధారణ విషయంగా మారిపోయింది. లండన్ మారథాన్, న్యూయార్క్ మారథాన్, టోక్యో మారథాన్, బెర్లిన్ మారథాన్, బోస్టన్ మారథాన్, చికాగో, ముంబై మారథాన్ పోటీలను నిర్వహిస్తూ ఆయా నగరాల ఖ్యాతిని ఇనుమడింప చేస్తున్నారు.

దేశంలోనే రెండో అతిపెద్ద మారథాన్...

జనాభా పరంగా ప్రపంచంలోని రెండు అతిపెద్ద దేశాలలో ఒకటైన భారత్‌లో యువజనుల సంఖ్య కూడా ఎక్కువే. అయితే.. మనదేశంలో ముంబై మహానగరంలో మాత్రమే తొలిసారిగా అంతర్జాతీయ మారథాన్ పోటీలను నిర్వహించారు. ప్రతిఏటా జరిగే ముంబై ఈ పరుగులో 50 వేలకు పైగా వివిధ వయసుల వారు పాల్గొనటం ఓ రికార్డు. ఆ తరువాతి స్థానంలో హైదరాబాద్ నగరం నిలవడం దక్షిణ భారతావనికే గర్వకారణం.

HYDERABAD MARATHON
POWERED BY HYDERABAD RUNNERS

తెలుగు రాష్ట్రాల సిరి.. మన భాగ్యనగరిలో 2011 నుంచి ఓ అంతర్జాతీయ మారథాన్‌ను.. హైదరాబాద్ మారథాన్ పేరుతో నిర్వహిస్తూ వస్తున్నారు. 'ఆరోగ్యవంతమైన జీవితం కోసం చురుకైన పరుగు' అన్న భావన పాదుకొల్పడమే లక్ష్యంగా హైదరాబాద్ వాకర్స్ క్లబ్ గత దశాబ్ద కాలంగా హైదరాబాద్ అంతర్జాతీయ మారథాన్ నిర్వహిస్తోంది. ఆ పరంపరలో భాగంగా ఆగస్టు 23, 24 తేదీలలో 2025 అంతర్జాతీయ మారథాన్ పరుగును నిర్వహించడానికి రంగం సిద్ధం చేసింది. గతంలో ఎన్నడూ లేని విధంగా 29 వేలకు పైగా ఎంట్రీలు రావడం మరో రికార్డు. దేశంలోనే రెండో అతిపెద్ద మారథాన్‌గా హైదరాబాద్ అంతర్జాతీయ పరుగుకు గుర్తింపు దక్కింది.

మారథాన్ నిధులతో సామాజికసేవ...

కేంద్ర, రాష్ట్రప్రభుత్వ సంస్థలు, కార్పొరేట్, ఐటీ సంస్థల తోడ్పాటుతో హైదరాబాద్ అంతర్జాతీయ మారథాన్ పోటీలను ఘనంగా, విజయవంతంగా నిర్వహిస్తూ వస్తున్నారు.పోటీలలో పాల్గొనేవారు చెల్లించే ప్రవేశ రుసుం ద్వారా సమకూరే నిధిని పలు రకాల స్వచ్ఛంద సేవాసంస్థలకు ఇవ్వటం ద్వారా నిర్వాహక సంఘం తనవంతుగా సామాజికసేవలో పాలుపంచుకొంటోంది. మరికొద్ది రోజుల్లో జరిగే 2025 హైదరాబాద్ మారథాన్ సరికొత్త రికార్డులతో భాగ్యనగరం ఖ్యాతిని మరింతగా ఇనుమడింప చేయాలని కోరుకొందాం.!

కృష్ణారావు చాప్పరపు
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

కేరళను ఒకరి తరువాత ఒకరుగా పాలిస్తున్న కమ్యూనిస్టులు, కాంగ్రెస్ వారు ముస్లింలు ఆడమన్నట్టు ఆడతారని శ్రీ నారాయణ ధర్మ పరిపాలన (ఎస్ఎన్డీపీ) యోగమ్ ప్రధాన కార్యదర్శి వెల్లప్పల్లి నటేశన్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేరళ రాష్ట్రం 2040 నాటికి ముస్లిం ఆధిక్యంలోకి రావడం తథ్యమని హెచ్చరించారు. ఇది వాస్తవమే. కానీ ఎన్నికల ముందు ఇలాంటి వ్యాఖ్య బహిర్గతం కావడం ఆ రెండు బుజ్జగింపు బురదగుంటలకీ బాధగా ఉంది. ఉలిక్కిపడినట్టు నటిస్తున్నాయి. ముప్పయ్ ఏళ్లుగా యోగమ్ కార్యదర్శిగా సేవలు అందిస్తున్న నటేశన్‌ను పలు సంస్థలు జూలై 19న సత్కరించాయి. ఈ సందర్భంగా ఆయన పచ్చి నిజాలు కక్కేశారు. అదంతా కేరళలో స్థిర విహారం చేస్తున్న ముస్లిం ఆధిపత్యం గురించే.



'కేరళ ముస్లిం ఆధిక్య

వెల్లప్పల్లి నటేశన్

ప్రస్తుత కేరళ సీపీఎం ప్రభుత్వం కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ ఏది చెబితే అది చేస్తున్నదని, ముస్లిం నాయకుల కనుసన్నలలో నడుస్తున్నదని ఎస్ఎన్డీపీ ప్రధాన కార్యదర్శి నటేశన్ వ్యాఖ్యానించారు. ఎస్ఎన్డీపీ యోగమ్ అంటే కేరళలోని హిందూ ఎళవా కులానికి ప్రాతినిధ్యం వహించే బలీయమైన సంస్థ. సంఘ పరివారేతర నేత నుంచి కూడా ఇలాంటి వ్యాఖ్య రావడం సంచలనంగా మారింది. జూలై 19న కొట్టాయంలో ఆ సంస్థ ఏర్పాటు చేసిన సన్మాన సభలో మాట్లాడుతూ నటేశన్ తన ఆందోళన బయటపెట్టారు. నిజానికి అది హిందువులందరి ఆందోళనకు అద్దం పట్టేదే. లెఫ్ట్ డెమాక్రటిక్ ఫ్రంట్ అయినా, యునైటెడ్ డెమాక్రటిక్ ఫ్రంట్ అయినా ముస్లింల ప్రయోజనాల కోసం మాత్రమే పనిచేస్తాయని ఆయన విమర్శించారు. న్యాయస్థానం ఆదేశం మేరకు రాష్ట్రంలో పాఠశాలల వేళలు మార్చారు. సంస్థ కేరళ జెమ్మియాతుల్ ఉలేమా (సంస్థ) దీనికి అభ్యంతరం చెప్పింది. ఓనమ్‌కీ, క్రిస్మస్‌కీ ఇచ్చే సెలవులను కుదించమని ఆదేశించింది. పాఠశాలల్లో విద్యార్థుల కోసం జుంబా నృత్యం ప్రవేశపెడితే కూడా సంస్థ వ్యతిరేకించింది. ప్రభుత్వం ఏదైనా చట్టపరంగా ప్రవేశపెట్టదలిస్తే అది మలప్పురం (ముస్లిం ఆధిపత్యానికీ, ఉన్మాదానికీ కేంద్రం) అనుమతితో జరగాలని, లేకుంటే సమస్యలు తలెత్తుతాయని నటేశన్ వ్యంగ్యంగా చెప్పారు. బీసీల కోసం ఉద్దేశించిన పథకాలన్నింటినీ, బీసీ వర్గాల ప్రయోజనాలన్నింటినీ ముస్లింలు కబ్జా చేస్తున్నారని నటేశన్ బాహాటంగానే ఆరోపించారు. మలప్పురం వారు కూర్చోమంటే వారు సాష్టాంగపడుతున్నారు. రాష్ట్ర ఎటువైపు పోతోంది? మత నియంతృత్వం వైపునకా? అని కూడా నటేశన్ నిలదీశారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వీఎస్ అచ్యుతానందన్ గతంలోనే కేరళ ముస్లిం ఆధిక్య రాష్ట్రమవుతుందని హెచ్చరించిన సంగతిని గుర్తుంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మలప్పురం జిల్లాలో అసెంబ్లీ స్థానాలు పెరగబోతుంటే, మిగిలిన చోట్ల తగ్గుతున్నాయని నటేశన్ తెలియచేశారు. శాసనసభలో మళ్లీ ముస్లిం ఆధిపత్యమే పెరుగుతుంది. ఎళవా కులస్థులను కేవలం ఉపాధి కల్పన పథకాలకు మాత్రమే పరిమితం చేస్తున్నారని, ఇది ఆగాలని పిలుపునిచ్చారు. ఎళవా కులస్థులు ఏకమైతే కేరళను ఎవరు పాలించాలో శాసించగలం అని ఆయన అన్నారు. కొట్టాయంలో సంఘాల ఆధిపత్యం గురించి మాట్లాడుతూ ఇక్కడ కొన్ని సంఘాలు తమకు నచ్చిన వారిని ఎన్నికల బరిలో నిలబెడతాయని వారికి మనం ఓటు వేస్తామని మన హక్కుల ఏమిటో వెల్లడించే అవకాశమే లేదని చెప్పారు. తాను ఇక ముందూ సామాజిక న్యాయం గురించి, తమ వర్గం హక్కుల గురించి మాట్లాడుతూనే ఉంటానని, మైనారిటీల నుంచి వ్యతిరేకత వచ్చినా వెనుకాడనని ధంకా బజాయించారు. తన దిష్టిబొమ్మలు ఎన్ని తగలేసినా లెక్క లేదని, ఈ విషయం గురించి చెబుతూనే ఉంటానని ప్రతిజ్ఞ చేశారాయన. ఈ సంవత్సరం ఏప్రిల్‌లోనే నటేశన్ హేతుబద్ధంగానే మరొక పెద్ద దుమారం లేపారు. మలప్పురం అనేది ప్రత్యేక దేశమైపోయిందంటూ అంతా చెప్పడానికి భయపడే సత్యాన్ని వెల్లడించారు. అది ఒక వర్గం రాజ్యమైందని, వెనుకబడిన తరగతుల వారు భయం భయంగా బతుకుతున్నారని చెప్పారు. మలప్పురం జిల్లాలోనే ఎళవా వర్గానికి ఒక్క పాఠశాల కూడా ఎందుకు లేదని నిలదీశారాయన. కేరళ ప్రాంతానికి చెందిన చరిత్ర ప్రసిద్ధమైన సంస్కర్త శ్రీనారాయణగురు స్థాపించిన సంస్థ ఎస్ఎన్డీపీ. ఇంతకీ ఈ సభలో రాష్ట్ర సహకార మంత్రి వీఎన్ వాసవన్ కూడా ఉన్నారు. మొదట ఆయన యోగమ్‌కు నటేశన్ అందించిన సేవలను శ్లాఘించారు కూడా. ఆ సభలోనే పాల్గొన్న కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, బుజ్జగింపు రాజకీయాలు రాజ్యమేలుతున్నచోట నటేశన్ తన వర్గం హక్కుల గురించి సాహసోపేతంగా పోరాడడం విశేషమని కుండబద్దలు కొట్టి చెప్పారు.

ముస్లింల మీద ఈగ వాలినా సహించలేరు మార్క్సిస్టులు. అందుకే నటేశన్ పేరు ప్రస్తావించకుండానే ఆ పార్టీ కేరళ శాఖ కారాలూమిరియాలూ (ఎళవా వర్గానికి కోపం రాకుండా) నూరింది. రాష్ట్ర సెక్యులరిస్టు సంస్కృతిని తక్కువ చేసి చూపించే వారి పట్ల యావన్మందీ అప్రమత్తంగా ఉండాలని కొన్ని గంటలలోనే ఒక ప్రకటన జారీ చేసింది. సీపీఎం ప్రభుత్వం అన్ని వర్గాలను సమంగానే చూస్తున్నదని పెద్ద అబద్ధం ఆడింది. సామాజిక న్యాయం, సెక్యులరిజం సీపీఎం ప్రభుత్వ మౌలిక విధానాలు కూడానట. అసలు సీపీఎం నారాయణగురు బోధనల

రాష్ట్రం అయిపోతోంది!'

ఆధారంగానే ప్రభుత్వాన్ని నడుపుతున్నదని కూడా పొల్లు మాటలు చెప్పింది. ఎవరైనా తమ వర్గం హక్కుల గురించి ప్రస్తావించడం తప్పు కాదని, కానీ అవతలి మతాన్ని విమర్శించడం సరికాదని సుద్దులు వల్లించింది. ముస్లింలకే పెద్ద పీట వేసి, తమ వర్గాన్ని అన్యాయం చేస్తున్నారంటూ నటేశన్ వ్యాఖ్యానించడం, దానిని సీపీఎం వెంటనే ఖండించడం చూసి కాంగ్రెస్ కూడా ఆలస్యం చేయలేదు. మైనారిటీ ఓట్లన్నీ సీపీఎం కొల్లగొట్టుకుపోతుందేమోనని కాంగ్రెస్ భయం. కేరళ శాసనసభలో కాంగ్రెస్ నేత, ప్రతిపక్ష నాయకుడు వీడీ సతీశన్ కూడా నటేశన్ మీద దాడికి దిగారు. సమాజాన్ని విభజించే ఏ ప్రయత్నాన్నీ ప్రజలు అనుమతించరాదని వీరంగం వేశారు. నటేశన్ వ్యాఖ్యలే ఎన్ఎన్డీపీ సిద్ధాంతాలకి వ్యతిరేకమని కూడా తేల్చేశారు. ఇలా సమాజాన్ని విడదీసే ప్రకటనలను కుల సంఘాల నాయకులు చేయరాదని ఆగ్రహించారు. సమాజాన్ని చీలికలు పేలికలు చేసే విధంగా మాట్లాడే హక్కు ఒక్క రాహుల్ గాంధీకే ఉందన్నది కాంగ్రెస్ వాళ్లందరి నిశ్చితాభిప్రాయం కదా! సీపీఎం, కాంగ్రెస్ ఇంత మద్దతు ఇచ్చి, నటేశన్ భావ ప్రకటనా స్వేచ్ఛను ఇంతగా అణచి వేసేందుకు సమాయత్తమైపోతే, ముస్లిం లీగ్ ఎందుకు చూస్తూ ఊరుకుంటుంది? ఇలాంటి వ్యాఖ్యలు "అవాంఛనీయం" అని లీగ్ జాతీయ కార్యదర్శి పీకే కున్హాలీకుట్టీ అన్నారు. నటేశన్ వ్యాఖ్యలను పరిశీలించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కూడా సర్కారుకు ఫత్వా జారీ చేశారు.

నటేశన్ ఇవాళ ఇలా బహిరంగ యుద్ధం ప్రకటించి ఉండవచ్చు. కానీ కేరళలో ముస్లింలు ఆడమన్నట్టల్లా ఆడడమే కాదు, హిందూ మనోభావాలను కించపరచడం సీపీఎంకు నిత్య కృత్యమే. దానికి నిదర్శనం ఇటీవల గురుపూర్ణిమ సందర్భంగా కొన్ని ప్రైవేటు విద్యా సంస్థలలో జరిగిన కార్యక్రమం మీద చైనా భక్తులు రేపుతున్న వివాదం. ఆ రోజున కొన్ని పాఠశాలల్లో గురువులకు పాదాభిషేకం చేసే కార్యక్రమం నిర్వహించారు. ఇది సనాతన ధర్మంలో భాగం. శతాబ్దాలుగా వస్తున్న ఆచారం. వేదకాలం నుంచి భారతీయ సమాజంలో కనిపించే గొప్ప సంప్రదాయం. తనకు విద్యాబుద్ధులు నేర్పి, సమాజంలో గౌరవ ప్రదమైన పౌరునిగా నిలిచే అవకాశం ఇచ్చినందుకు గురువు పట్ల విద్యార్థి చూపే కృతజ్ఞతకు అది ప్రతీకాత్మక చర్య. దీనిని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యగా ముద్ర వేసి వీరంగం వేస్తున్నాడు. ఆ కార్యక్రమం మీద దర్యాప్తునకు కూడా ఆదేశించాడు. దిగుమతి చేసుకున్న మూర్ఖ సిద్ధాంతం ఇచ్చిన పిడివాదంతో బుర్రలు కుళ్లిన మార్క్సిస్టులు దీనిని విమర్శిస్తున్నారు. గురుపూజను బానిస మనస్తత్వానికి బీజం వేసే చర్యగా వ్యాఖ్యానిస్తున్నాడు పినరయి. ఇదంతా దేశ ప్రజలకు నవ్వు తెప్పిస్తున్నది. మార్క్సిస్టుల భేషజం గురించి, వారి హిందూ వ్యతిరేకత గురించి తెలిసిన వారు అక్షరాలా చీదరించుకుంటున్నారు. అయితేనేం! ఆ చీదరింపులు ఓట్లుగా మారితే అదే చాలు. కేరళ కాని, మరొకచోట గాని, మార్క్సిస్టులు స్థానీయతను కించపరచడమే వ్యూహంగా పెట్టుకున్నారు. పనిగట్టుకుని భారతీయ సనాతన ధర్మాన్ని ఎందుకు విమర్శించడం? తద్వారా మతోన్మాద ముస్లింల దురదకు ఉపశమనం కలిగించడం. గురుపూజ అంటే ఆధునికతకు బద్ధ శత్రువట. ఒకప్పుడు దేశాన్ని ముక్కలు చేద్దామని శతథా ప్రయత్నించిన మార్క్సిస్టులు ఇప్పుడు గురుపూజ వంటి ఆచారాలు సమాజాన్ని విడదీస్తాయని నీతులు చెబుతున్నారు.

మార్క్సిస్టులే అయినా కొందరిలో ఎక్కడో పిసరంత నిజాయితీ ఉంటుంది. అంతరాత్మ ఏదో క్షణంలో హెచ్చరిస్తుంది. వీఎస్ అచ్యుతానందన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు లవ్ జిహాద్ గురించి నిజాయితీగా ఆందోళన వ్యక్తం చేశారు. ఆ వ్యాఖ్యలు బహిరంగంగా చేసేవేనా? ముస్లిం సోదరుల మనసులు గాయపరచవా? అంటూ ఆనాడు చైనా భక్తులు ఆవేశపడ్డారు.

లవ్ జిహాద్ గురించి ఇప్పుడు అందరికీ క్షుణ్ణంగా తెలిసింది. అయినా చాలామంది ఇతర వర్గాల బుద్ధితక్కువ యువతీయువకులు ఆ రొచ్చులో దిగుతున్నారు, అది వేరే విషయం. అచ్యుతానందన్ అన్న మాటలలో ఎక్కడో సాంస్కృతిక పరిరక్షణ పట్ల సానుభూతి కనిపిస్తుంది. అలాగని అచ్యుతానందన్ ఎల్లవేళలా సద్బుద్ధితో వ్యవహరించారని అనడం పొరపాటు. బీజేపీని ఆయన మతతత్వ పార్టీ అనే అనేవారు. ఎందుకంటే, నిరంతరం లవ్ జిహాద్‌కు వ్యతిరేకంగా మాట్లాడుతుంది, పోరాడింది. నిజానికి లవ్ జిహాద్ అన్నమాట కేరళ హైకోర్టులోనే పుట్టిందన్న సంగతి చాలామందికి తెలియదు. ఆ పదం బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల సృష్టి కాదు. 2009లో అప్పటి కేరళ హైకోర్టు న్యాయమూర్తి కేటీ శంకరన్ ఈ మాటను సృష్టించారు. అంతకు ముందు రాష్ట్రానికి ఉన్న మతాంతరీకరణల చరిత్రను బట్టి, దాని విపరిణామాలను బట్టి మాత్రమే న్యాయమూర్తి ఆ మాటను సృష్టించగలిగారు. ఆఖరికి తన సొంత సీపీఎం మూర్ఖత్వాన్ని భరించలేక అచ్యుతానందన్ లవ్ జిహాద్ మీద వాళ్ల వైఖరిని నిరాకరించారు.

ఆలయాల విషయంలో మార్క్సిస్టులది అసహ్యకర, నీచ ధోరణే. ఏ మార్క్సిస్టు కార్యకర్తను కదిపినా హిందూ దేవుళ్లపై బూతులు లంఘించుకుంటాడు. దేవాలయాల భూములు పంచాలని కూస్తాడు. మిషనరీల భూములు, వక్ఫ్ ఆస్తుల గురించి నోరెత్తడు. కానీ హిందూ ఆలయాల సొమ్ము కమ్యూనిస్టు ప్రభుత్వం దిగమింగుతూనే ఉంది. దేవుళ్ల నైవేద్యాల ఖర్చును కూడా దారి మళ్లించి, సెక్యులరిజం గురించి జనాన్ని వాయిస్తూ ఉంటారు. ఈ విషయంలో మార్క్సిస్టుల జుగుప్సాకర వైఖరి దేశంలో చాలా రాజకీయ పార్టీలకు కూడా తీపిగానే ఉంది. కేరళ మార్క్సిస్టులకు మించిన గజదొంగలు తమిళనాడు డీఎంకే వారే.

కమ్యూనిస్టుల రైతు ప్రేమ, కార్మిక ప్రేమ అంతా సమయానుకూలంగా మాత్రమే ఉంటుంది. 2007లో పశ్చిమ బెంగాల్‌లోని నందిగ్రామ్‌లో అక్కడి కమ్యూనిస్టులు ఏం చేశారు? కర్మాగారాలకి తమ భూములు ఇవ్వమని చెప్పిన రైతుల మీద కాల్పులు జరిపారు. తమను వ్యతిరేకించిన పేదల గుడిసెలు తగలబెట్టిన ఘనత త్రిపుర కమ్యూనిస్టులది. దీనికే కమ్యూనిస్టు నిఘంటువులో ప్రజాపాలన అన్న నిర్వచనం కనిపిస్తుంది.

సంస్కృతి, ఆచార వ్యవహారాలు, విద్య అన్నీ కొడవలి కోసిన ఆకృతిలోనే ఉండాలి. దీనిని గవర్నర్ వ్యతిరేకించినా ఆయనను దుమ్మెత్తి పోస్తారు. పార్టీ కార్యకర్తలనీ, గూండాలనీ వైస్‌చాన్సలర్లుగా పంపించినా గవర్నర్ ఆమోదముద్ర వేయాలనే వాళ్లు ఆశిస్తారు. దీనిని వ్యతిరేకించిన మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌ను నిరంతరం విమర్శిస్తూనే ఉన్నారు. పార్టీ కార్యకర్తలని వీసీలుగా నియమించడానికి నిరాకరిస్తే, విద్యావిధానంలో ఆర్ఎస్ఎస్ ఎజెండాను ప్రవేశపెడుతున్నారని దుమ్మెత్తి పోశారు. ఇప్పటి గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ రాజ్‌భవన్‌లో భారతమాత పటం పెట్టినందుకు ఎంత కాకిగోల చేశారో కామ్రేడ్లు! భారతమాత చిత్రపటం పెట్టినా ఆర్ఎన్ఎస్ ఎజెండాయేనట. రాజ్‌భవన్ కాషాయీకరణ అట.

కేరళ దేవభూమి. దీనిని ముస్లిం మతోన్మాదులకు ధారాదత్తం చేస్తున్న ఘనత సీపీఎం, కాంగ్రెస్‌లకే దక్కుతుంది. అస్సాంలో 15 జిల్లాలు ముస్లిం ఆధిక్యంలోకి వచ్చాయి. కేరళ రాష్ట్రం ఆ బాటలో ఉంది. ఇకనైనా హిందువులు మేల్కొనాలి.

– జాగృతి డెస్క్

బాల జాగృతి

భక్తాగ్రేసరులు

శ్రీకృష్ణదేవరాయలు

శ్రీకృష్ణదేవరాయలు చక్రవర్తే కాదు...పరమభక్తుడు, కవికూడా. ఆయనకు చిన్నతనం నుంచే సంగీత సాహిత్యాల పట్ల మక్కువ. తన ఆస్థానం 'భువనవిజయం' సందర్శించే ఉద్దండ పండితులు, మహాకవుల నుంచి కావ్య నాటకాలంకారాల మర్మాలను అవగాహన చేసుకున్నారు. సంస్కృత, తెలుగు, కన్నడ, తమిళ, పారశీ, అరబ్బీ భాషల్లో ప్రావీణ్యుడు. తెలుగులో ఆముక్తమాల్యద సహా సంస్కృతంలోనూ రచనలు చేశారు. తన జైత్రయాత్రలో భాగంగా హంపి నుంచి కటక్ వరకు అనేక క్షేత్రాలు సందర్శించారు. తిరుమల, సింహాచలం సహా అనేక ఆలయాలకు భూరి విరాళాలు ఇచ్చారు. సాధారణ శకం ఫిబ్రవరి 10, 1513న తిరుమలేశునికి నవరత్న ఖచిత కిరీటం సమర్పించారని చరిత్ర చెబుతోంది. తిరుమల ఆలయం ప్రాంగణంలో ఇద్దరు భార్యలు తిరుమలదేవి, చిన్నాదేవి సమేతంగా ఆయన ప్రతిమలు నేటికీ దర్శనమిస్తాయి.

కథ

తోట నాయకుడు

చిన్ని, బంటి ఒకే బడిలో ఆరో తరగతి చదువుతున్నారు. చిన్ని తనకు అప్పజెప్పిన ప్రతి పనీ జాగ్రత్తగా చేసేది. కానీ బంటి మాత్రం కొంచెం అల్లరి పిల్లాడు. తన పనులు బాగానే చేసుకుంటూనే, పక్కవారి పనులు చెడగొట్టి సరదాపడేవాడు.

ఒకరోజు ఉపాధ్యాయులు బడిలో పిల్లలందరికీ తలా ఒక మొక్క ఇచ్చి వాటిని బడి తోటలో నాటాలని చెప్పారు. పిల్లలందరూ ఎవరి మొక్కను వారు చక్కగా నాటారు. చిన్ని, బంటి కూడా వాళ్ల మొక్కలు నాటారు.

బంటి తన మొక్క నాటడం అయిపోగానే చిన్ని మొక్క వైపు చూశాడు. చిన్ని అటు తిరగ్గానే ఆ మొక్క పీకేసి ఏమీ ఎరగనట్టు నుంచున్నాడు. పాపం చిన్ని చిన్నబోయింది.

అలా చేసింది బంటి అని తెలుసు. వెంటనే మాస్టారు దగ్గరికి వెళ్లి విషయం చెప్పింది. అంతేకాదు, ఒక ఉపాయమూ చెప్పింది.

మాస్టారు వచ్చి పిల్లలని వరసలో నిల్చోబెట్టి ఇలా చెప్పారు.. "పిల్లలూ, మన బడి తోటకు ఒక నాయకుడిని ఎన్నుకోవాలి. మీలో అందరికన్నా వేగంగా

పద్యము

మిరెము గింజ చూడ మీఁద నల్లగనుండు
కొఱికి చూడ లోనంజుఱు మనును
సజ్జనులగువారి సార మిట్లుండురా
విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం : మిరియము గింజ పైకి నల్లగా కనిపించినా, కొరికి చూస్తే కారంగా, మంటగా ఉంటుంది. అలాగే, మంచివాడు పైకి చూడడానికి అలంకారాలు లేకపోయినా, హృదయంలో మేధాసంపత్తి నిండి ఉంటుంది.

శ్లోకము

ఆదిత్యస్య నమస్కారాన్
యే కుర్వంతి దినే దినే
ఆయుః ప్రజ్ఞా బలం వీర్యం
తేజస్తేషాం చ జాయతే

భావం : ప్రతి దినం సూర్యనమస్కారాలు చేసేవారు ఆయుష్షు, ప్రతిభ, బలం, శక్తి, తేజస్సును పొందుతారు. సూర్యుడు ఆరోగ్య ప్రదాత (ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్) అని ఆర్యోక్తి.

జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

ప్రకాశం పంతులు	పంజాబ్ కేసరి
అశోకుడు	లోకమాన్య
జయప్రకాశ్ నారాయణ్	ఆంధ్రకేసరి
బాలగంగాధర్ తిలక్	లోక్‌నాయక్
లాలా లజపతిరాయ్	ప్రియదర్శిరాజా

సమాధానాలు : ప్రకాశం పంతులు–ఆంధ్రకేసరి; లాలా లజపతిరాయ్–పంజాబ్ కేసరి; జయప్రకాశ్ నారాయణ్–లోక్‌నాయక్; అశోకుడు–ప్రియదర్శిరాజా; బాలగంగాధర్ తిలక్–లోకమాన్య.

నిర్వహణ : నయనశ్రీ

శాస్త్రవేత్తలు

ఏపీజే అబ్దుల్ కలాం



ఈయన అంతరిక్ష, రక్షణ రంగాల్లో అనేక పరిశోధనలు చేశారు. ఇస్రో, రక్షణ పరిశోధనా-అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) పురోగతికి శ్రమించారు. కలాంను 'భారతదేశ మిస్సైల్ మ్యాన్'గా పిలుస్తారు. భారతదేశ మొదటి స్వదేశీ లాంచ్ వెహికల్ SLV-III, బాలిస్టిక్ మిస్సైల్స్ రూపకల్పన ఈయన కృషి ఫలితమే. 1998లో పోఖ్రాన్‌లో నిర్వహించిన అణుపరీక్ష విజయవంతం కావడంలో ఈయన పాత్ర ఎంతో ఉంది. భారతరత్న పురస్కార గ్రహీత కలాం.. మన దేశ 11వ రాష్ట్రపతిగా పని చేశారు.

మొక్క నాటిన బంటి అందుకు అర్హుడు. ఈ రోజు నుంచి బంటి చెప్పింది అందరూ వినాలి. బంటీ! ఎవరైనా మొక్కలకి నీళ్లు పోయకపోతే నాకు చెప్పు. సరేనా. ఇక ఈ తోట బాధ్యత నీదే" అన్నారు.

ఉన్నపళంగా మాస్టారు తనని నాయకుడిని చేయడంతో బంటి పొంగి పోయాడు. వెంటనే తోట పర్యవేక్షణ మొదలు పెట్టాడు. పీకేసిన చిన్ని మొక్కను తనే గబగబా నాటేసి "చిన్నీ, మొక్కని జాగ్రత్తగా చూడు" అన్నాడు.

తన పథకం పారినందుకు, మిత్రుడు మారినందుకు సంతోషించి మాస్టారు వైపు చూసి నవ్వింది చిన్ని. ★

జనరల్ నాలెడ్జ్

1. భారతదేశంలోని అతిపెద్ద మ్యూజియం ఏది?
2. wwwని విస్తరించండి?
3. మనస్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ఏ రాష్ట్రంలో ఉంది?

జవాబులు: 1. కలకత్తాలోని ఇండియన్ మ్యూజియం; 2. వరల్డ్ వైడ్ వెబ్; 3. అస్సాం

మెదడుకు మేత

ఆరామడల నుంచి
అల్లుడు వస్తే
అత్తగారు వడ్డించింది
విత్తులేని కూర..?

జవాబు: ఉల్లిపాయ

మంచిమాట

మనిషి వ్యక్తిత్వాన్ని వృత్తితో కాకుండా అతని ప్రవృత్తిని బట్టి అంచనా వేయాలి.

వారఫలాలు

28 జూలై-03 ఆగస్ట్ 2025

సింహంభట్ల సుబ్బారావు
6300674054

మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

ప్రముఖుల నుంచి ఆహ్వానాలు రావచ్చు. స్వల్ప ఆరోగ్య సమస్యలు ఎదురుకావచ్చు. వాహన యోగం. వ్యాపారులకు ఊహించని పెట్టుబడులు అందుతాయి. ఉద్యోగులకు విధుల్లో ప్రోత్సాహం. రాజకీయవేత్తలకు సంతోషకరమైన సమాచారం అందుతుంది. రచయితలు, పరిశోధకులకు తగినంత గుర్తింపు లభిస్తుంది. 28,29 తేదీల్లో స్నేహితులతో విభేదాలు. మనశ్శాంతి లోపిస్తుంది. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి.

వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

విద్యార్థులకు అనుకూల ఫలితాలు ఉంటాయి. పాత విషయాలు కొన్ని గుర్తుకు తెచ్చుకుంటారు. కొన్ని సమస్యలను నేర్పుగా పరిష్కరించుకుంటారు. కోర్టు కేసుల్లో విజయం సాధిస్తారు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారులకు పెట్టుబడులు అందుతాయి. ఉద్యోగులకు ఒత్తిడుల నుంచి విముక్తి. కళాకారులకు ఊహించని విధంగా అవకాశాలు దక్కుతాయి. 29,30 తేదీల్లో దూరప్రయాణాలు. ఖర్చులు అధికం. దుర్గాస్తోత్రాలు పఠించండి.

మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. నిరుద్యోగులకు శుభవార్తలు. భూములు, వాహనాలు కొంటారు. వివాహ, ఉద్యోగ యత్నాలలో కదలికలు. వ్యాపారులు ఆశించిన పెట్టుబడులు సమకూర్చుకుంటారు. ఉద్యోగులు విధుల్లో ప్రతిబంధకాలు అధిగమిస్తారు. పారిశ్రామికవేత్తలకు సంతోషకరమైన సమాచారం. క్రీడాకారులు, సాంకేతిక నిపుణులకు ప్రోత్సాహకరం. 30,31తేదీల్లో ఆకస్మికప్రయాణాలు. శ్రీరామరక్షా స్తోత్రాలు పఠించండి.

కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

బంధువులతో విభేదాలు నెలకొంటాయి. స్థిరాస్తి ఒప్పందాలను వాయిదా వేస్తారు. గృహ నిర్మాణాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారులకు స్వల్ప లాభాలు అందుతాయి. ఉద్యోగులు విధుల్లో ఆటంకాలు ఎదుర్కొంటారు. రాజకీయవేత్తలకు చికాకులు తప్పవు. రచయితలు, పరిశోధకులకు ఊహించని పిలుపు రావచ్చు. 31, 1 తేదీల్లో వింది‌వినోదాలు. కార్య జయం. హనుమాన్ చాలీసా పఠించండి.

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

రాబడి మెరుగుపడుతుంది. మీ ఊహలు, అంచనాలు నిజమవుతాయి. ఒక సంఘటన విశేషంగా ఆకట్టుకుంటుంది. బంధువులతో సత్సంబంధాలు నెలకొంటాయి. వ్యాపారులు పెట్టుబడులు పెంచుకుంటారు. పారిశ్రామికవేత్తలకు ఒత్తిడులు తొలగుతాయి. కళాకారులు, క్రీడాకారులకు నూతనోత్సాహం. 2,3 తేదీల్లో వృథాఖర్చులు. ఆకస్మిక దూరప్రయాణాలు. ఆదిత్య హృదయం పఠించండి.

కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

ముఖ్యమైన కార్యక్రమాలు సమయానికి పూర్తి. ఇంటి నిర్మాణయత్నాలలో అవాంతరాలు తొలగుతాయి. వ్యాపారులు మరింతగా లాభపడతారు. విద్యార్థులకు ఊహించని అవకాశాలు లభిస్తాయి. ఉద్యోగులు కొన్ని మార్పులు జరిగి ఉత్సాహంగా గడుపుతారు. కళాకారుల శ్రమ ఫలిస్తుంది. 28,29 తేదీల్లో స్వల్ప అనారోగ్యం. పరిస్తితులు అనుకూలించవు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

నూతనోత్సాహంతో కొన్ని కార్యక్రమాలను పూర్తి చేస్తారు. స్థిరాస్తి వివాదాలు పరిష్కరించుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. వాహనాలు, భూములు కొనుగోలు చేస్తారు. వ్యాపారులకు తగినంత లాభాలు. ఉద్యోగులకు ప్రమోషన్లు. పారిశ్రామిక వేత్తలకు ఆహ్వానాలు. కళాకారులు, రచయితలకు నూతన అవకాశాలు. 30,31తేదీలలో ఆకస్మిక ప్రయాణాలు. ఆంజనేయ స్తోత్రాలు పఠించండి.

వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

అవసరాలకు ఏ మాత్రం లోటు లేకుండా గడిచిపోతుంది. సమాజసేవలో పాల్గొంటారు. విద్యార్థులు, నిరుద్యోగులు మరింత ఉత్సాహంగా ముందడుగు. వ్యాపారులకు మెరుగైన లాభాలు. ఉద్యోగులకు పనిఒత్తిడులు తగ్గవచ్చు. రాజకీయ వేత్తలకు అన్నింటా విజయమే. కళాకారులు, క్రీడా కారులు మరిన్ని అవకాశాలు. 29,30 తేదీల్లో ఖర్చులు,ఆప్తులతో తగాదాలు. శివపంచాక్షరి పఠించండి.

ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

ఆదాయ, వ్యయాలు సమానస్థాయిలో కొనసాగుతాయి. ఆస్తి వివాదాలు కొలిక్కి వచ్చే అవకాశం. పరిచయాలు మరింత పెరుగుతాయి. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు. విద్యార్థులకు ఊహించని అవకాశాలు. పారిశ్రామిక వేత్తలకు అంచనాలు నిజం కాగలవు. కళాకారులు, పరిశోధకుల కృషి ఫలిస్తుంది. 29, 30 తేదీల్లో దూరప్రయాణాలు. బంధువులతో తగాదాలు. కాలభైరవాష్టకం పఠించండి.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. విద్యార్థులు, నిరుద్యోగులకు శుభవార్తలు. వాహన సౌఖ్యం. దూరపు బంధువుల నుంచి ఆసక్తికర సమాచారం. ఆస్తుల విషయంలో కొత్త ఒప్పందాలు చేసుకుంటారు. రాజకీయ వేత్తలకు ప్రోత్సాహకరమైన కాలం. క్రీడాకారులు, పరిశోధకులకు అప్రయత్నంగా అవకాశాలు. 30,31 తేదీల్లో శారీరక రుగ్మతలు. స్నేహితులతో విభేదాలు. సూర్యారాధన చేయండి.

కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

అనుకున్న కార్యక్రమాలు సకాలంలో పూర్తి. సన్నిహితులతో కష్టసుఖాలు విచారిస్తారు. దూర ప్రాంతాల నుంచి శుభవార్తలు. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు. వ్యాపారులకు భాగస్వాములు మరింత సహకరిస్తారు. ఉద్యోగులకు పైస్థాయి వారి నుంచి ప్రోత్సాహం, సహకారం. కళా కారులకు నూతన అవకాశాలు. 31,1తేదీల్లో బంధువులతో విభేదాలు. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి.

మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. గృహ నిర్మాణాల్లో ప్రతిబంధకాలు అధిగమిస్తారు. ప్రత్యర్థులు సహాయపడడం విశేషం. నిరుద్యోగులకు ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపారులకు పెట్టుబడులు సకాలంలో అందుతాయి. ఉద్యోగులకు ప్రోత్సాహ కరంగా ఉంటుంది. కళాకారులకు నూతనోత్సాహం. రచయితలు, పరిశోధకులకు పురస్కారాలు అందుతాయి. 2,3 తేదీల్లో మానసిక అశాంతి. శారీరక రుగ్మతలు. అన్నపూర్ణాష్టకం పఠించండి.

పదరసం-524



ఆధారాలు

అడ్డం

1. మనుచరిత్ర నాయిక (4)
4. కూపం (2)
5. ఇది ఉండగానే ఇల్లు చక్కపెట్టుకోవాలట (2)
7. ఒక శతకకర్త (3)
9. నాలుగవ తిథి..అటు నుంచి (3)
10. అండ, మద్దతు (2)
11. కన్యకు వికృతి (2)
13. ఆజ్ఞ (2)
14. ఈ బొట్టు చెరిగిపోదట (2)
15. భార్య (2)
17. లతకు ఆలంబన (3)
19. అంజనీసుతుడు (3)
20. వ్యాజ్యం (2)
23. వ్యాపారమే (3)
25. బూడిద, నివురు (2)
26. అనేక (2)
27. కుశ..ఒక జాతి గడ్డి (2)
28. కుప్ప, పోగు (2)
30. రొక్కం, డబ్బు (2)
31. రాయి (2)
32. ఎడమకు వ్యతిరేకం (2)
33. ఒక రుచి (3)
34. పడక, పాన్పు (2)

నిలువు

2. మన కరెన్సీ (3)
3. విన్నవించడం (4)
4. పెద్ద కుండలాంటిది (2)
5. నీటి మధ్య ప్రాంతం (2)
6. చక్కెర (4)
8. మట్టి, నేల (2)
9. అరుగు, వేదిక (2)
11. తాబేలు (3)
12. గరళం (4)
13. దంపతులు (5)
15. మార్గం (2)
16. దేశంలో రెండవ పెద్దనది (4)
18. దేవతల తల్లి, కశ్యప సతి (2)
21. సమాచారమే.. ఏకవచనం (2)
22. 'ఆంధ్రరత్న' గోపాలకృష్ణయ్య ఇంటిపేరు (4)
24. కోట చుట్టూ తవ్వే నీటిమడుగు (3)
26. బంగారం (3)
28. రాజకుమారుడు సంక్షిప్తంగా (2)
29. సారం, బలం (2)
30. పంట....(2)
31. అడ్డం 31 నుంచి రూపొందేది (2)

పదరసం - 523 సమాధానాలు



ఏడు పదుల వయసులో ప్రముఖ నటుడు అనుపమ్ ఖేర్ తెరకెక్కించిన సినిమా 'తన్వీ ది గ్రేట్'. ఎన్.ఎఫ్.డి.సి.తో కలిసి ఈ సినిమాను ఆయనే నిర్మించారు. దర్శకుడిగా ఇది అనుపమ్ ఖేర్‌కు రెండో సినిమా. 2002లో తొలిసారి 'ఓం జై జగదీశ్'ను తెరకెక్కించారు. మళ్లీ ఇంతకాలానికి ఆయన్ని డైరెక్షన్ చేసేలా పురికొల్పింది తన్వీ కథ. తన్వీ ఎవరో కాదు... అనుపమ్ ఖేర్ సోదరి ప్రియాంక చెల్లెలి పెద్ద కూతురు. ఆటిజం సమస్య గల తన్వీకి మంచి సింగర్ కావాలని, చక్కని నటి కావాలని కోరిక. ఆమె జీవిత సంఘటనలను ఆధారం చేసుకుని అనుపమ్ ఖేర్ తన్వీ కథను రాసుకున్నారు.

తండ్రి కల సాకారం చేసిన 'తన్వీ' ది గ్రేట్!

గడిచిన నెల రోజుల్లో దివ్యాంగులకు సంబంధించిన నాలుగు సినిమాలు వచ్చాయి. అందులో జూన్ 20న వచ్చిన ఆమీర్‌ఖాన్ 'సితారే జమీన్ పర్' ఒకటి. మానసిక దివ్యాంగులతో ఓ బాస్కెట్ బాల్ టీమ్‌ను ఏర్పాటు చేసి దాని కోచ్ గా వ్యవహరించిన వ్యక్తి కథే ఆ సినిమా. అదే రోజున తమిళంలో 'డి.ఎన్.ఎ.' అనే సినిమా వచ్చింది. అధ్వర్య మురళి, నిమిషా సజయన్ జంటగా నటించిన ఈ సినిమాలో హీరోయిన్ కొంత ఆటిజం లక్షణాలు ఉన్న అమ్మాయే. ఇక జులై 18న వచ్చిన 'నయారా' మూవీలో హీరోయిన్ అల్జీమర్‌తో బాధపడుతుంది. అదే రోజు వచ్చిన 'తన్వి ది గ్రేట్' అయితే పూర్తి స్థాయిలో ఆటిజమ్‌తో ఇబ్బంది పడే అమ్మాయి కథ.

పుట్టుకతోనే ఆటిజమ్‌తో ఇబ్బంది పడుతూ ఉంటుంది తన్వీ (సుభాంగీ దత్). ఆమె ఏడేళ్ల వయసులో తండ్రి మేజర్ సమర్ రైనా (కరణ్ టక్కర్) సియాచిన్‌కు ప్రయాణం చేస్తూ, తీవ్రవాదులు పెట్టిన ల్యాండ్ మైన్‌కు బలవుతాడు. సియాచిన్‌లోని జాతీయ పతాకానికి సెల్యూట్ చేయాలన్నది అతని చిరకాల కోరిక. తన్వీ తల్లి విద్య (పల్లవి జోషి) ఆమెకు ఏ లోటు లేకుండా పెంచుతుంది. న్యూయార్క్‌లో జరిగే వరల్డ్ ఆటిజమ్ ఫౌండేషన్ కాన్ఫరెన్స్‌కు ఆమె వెళుతూ, ఉత్తరాఖండ్ కంటోన్మెంట్ హిల్ టౌన్ లాన్స్ డౌన్‌లో తన్వీని ఆమె తాతయ్య కల్నల్ ప్రతాప్ రైనా (అనుపమ్ ఖేర్) దగ్గర దించుతుంది. సంగీతం అంటే ఇష్టమైన తన్వీని రజాసాబ్ (బొమన్ ఇరానీ) వద్ద మ్యూజిక్ క్లాస్‌లో చేర్చుతారు తాతయ్య. ఇంట్లో తన తండ్రి నివాసం ఉన్న గదిని, ఆయన పాత ఫోటోలను, వీడియోలను చూసిన తర్వాత తన్వీ మనసు మారిపోతుంది. తగిన శిక్షణ తీసుకుని తనూ ఆర్మీలో చేరాలనుకుంటుంది. ఆటిజం ఉన్న వారిని సైన్యంలో తీసుకోరని తెలిసిన ఆమె తాతయ్య అందుకు అంగీకరించడు. కానీ తన్వీ తండ్రితో పాటు మేయర్‌గా పనిచేసిన శ్రీనివాసన్ (అరవింద్ స్వామి)... ఆమె గతాన్ని తెలుసుకుని ఆర్మీ ప్రవేశ పరీక్షకు శిక్షణ ఇవ్వడానికి ముందుకొస్తాడు. ఇంటి గడప కూడా సరిగా దాటలేని తన్వీ.. ఆర్మీలో జాబ్ సంపాదించిందా? సియాచిన్‌కు వెళ్లాలన్న కోరికను నెరవేర్చుకుందా? అనేది మిగతా కథ.

సహజంగా ఇలాంటి సినిమాల పతాక సన్నివేశాలు ఊహకు అందేవే. ఎన్ని కష్టాలనైనా ఎదుర్కొని తమ లక్ష్యాన్ని సంబంధిత వ్యక్తి చేరడంతో ఇవి ముగుస్తాయి. ఇది అలాంటి కథే 'తన్వీ దీ గ్రేట్' కూడా. కాకపోతే ఈ కథను ఆసక్తికరంగా తెరకెక్కించడంలో దర్శకుడు, నటుడు అనుపమ్ ఖేర్ సఫలీకృతుడయ్యారు. సినిమా ప్రారంభం నుండి చివరి వరకూ ఎక్కడా గ్రాఫ్ పడిపోకుండా జాగ్రత్త పడ్డారు. ఓ పక్క ఆటిజం ఉన్నవారు ఎదుర్కొనే ఇబ్బందులను చూపిస్తూనే, లక్ష్యం వైపు అడుగులు వేయడానికి వాళ్లు ఎంత రిస్క్ చేస్తారో చూపించారు. నవతరానికి స్ఫూర్తినిచ్చే విధంగా పాత్రలను, సన్నివేశాలను చక్కగా మలిచారు. ముఖ్యంగా పతాక సన్నివేశం అందరినీ ఆకట్టుకుంటుంది. ఆర్మీకి సంబంధించిన శిక్షణ ఆటిజమ్‌తో ఇబ్బంది పడే యువతిని ఎలా దృఢంగా తయారు చేసిందనేది ఇందులో చక్కగా చూపించారు. ఇవాళ ఇలాంటి స్ఫూర్తిదాయకమైన కథా చిత్రాలు కరువయ్యాయి. ఎంతసేపూ కమర్షియల్ హంగులు అద్ది, సినిమాల ద్వారా ఆర్థికంగా లబ్ధి పొందాలని చూసే నిర్మాతలు తప్పితే, ఓ మంచి కథాంశాన్ని ఎంచుకుని, ప్రజల మనసుల్లో సత్ సంకల్పాన్ని నెలకొల్పాలనే భావన కొరవడుతోంది. రొటీన్‌కు భిన్నమైన కథను తీసుకుని, తద్వారా దివ్యాంగులలోనూ తగిన దేశభక్తి ఉంటుందని ఈ సినిమా ద్వారా అనుపమ్ ఖేర్ తెలియచేశారు.

నటీనటుల విషయానికి వస్తే... టైటిల్ రోల్ ప్లే చేసిన సుభాంగి దత్‌కు ఇదే మొదటి సినిమా. అనుపమ్ ఖేర్ యాక్టింగ్ ఇనిస్టిట్యూట్‌లో ఆమె శిక్షణ తీసుకుంది. అందువల్లే అనుపమ్ ఖేర్ మొదలుకొని ఎందరెందరో అనుభవజ్ఞులైన నటీనటుల మధ్య ఎలాంటి అదురు బెదురు లేకుండా తనకిచ్చిన పాత్రను చక్కగా పోషించింది. ఆమె తల్లిగా పల్లవి జోషి, తండ్రిగా కరన్ టక్కర్, తాతయ్యగా అనుపమ్ ఖేర్ నటించారు. బ్రిగేడియర్ జోషిగా జాకీ ష్రాఫ్, రజా సాబ్‌గా బొమన్ ఇరానీ, మేయర్ శ్రీనివాసన్‌గా అరవింద్ స్వామి చక్కని నటన కనబరిచారు. క్లయిమాక్స్‌లో నాజర్ అతిథి పాత్రలో మెరిశారు. మూవీ రోలింగ్ టైటిల్స్‌లో ఒరిజినల్ తన్వీని చూపించడం బాగుంది. నటీనటుల నటన గొప్పగా ఉండటమే కాకుండా, ఆస్కార్ విజేత ఎం. ఎం. కీరవాణి స్వరపర్చిన బాణీలు, నేపథ్య సంగీతం సినిమాను మరో స్థాయిలో నిలబెట్టాయి. అలానే సినిమాటోగ్రఫీతో పాటు విజువల్ ఎఫెక్ట్స్ కూడా బాగున్నాయి.

జూలై 18న విడుదలైన యశ్ రాజ్ ఫిలిమ్స్ ప్రేమకథా చిత్రం 'సయారా'కు లభించిన ఆదరణ 'తన్వీ ది గ్రేట్' లాంటి సినిమాలకు దక్కకపోవడం దురదృష్టకరం. థియేటర్లలో ప్రేక్షకాదరణ దక్కకపోయినంత మాత్రాన ఇలాంటి చిన్న సినిమాలను తక్కువ చేసి చూడాల్సిన అవసరం లేదు. ఇప్పటికే పలు అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో ఈ సినిమాకు స్టాండింగ్ ఒవేషన్ లభించింది, విమర్శకుల ప్రశంసలను అందుకుంది. మన దేశంలోనూ కొద్ది రోజుల తర్వాత 'తన్వీ ది గ్రేట్' ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుంది. అప్పుడైనా ఈ మూవీని చూసి ఆదరించండి, ఆనందించండి.

– అరుణ, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్

జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు



వెల : ₹.300/-



వెల : ₹.100/-



వెల : ₹.400/-



వెల : ₹.200/-



వెల : ₹.200/-



వెల : ₹.499/-



వెల : ₹.200/-



వెల : ₹.250/-

వెల : ₹.300/-

వెల : ₹.525/-



వెల : ₹.499/-



వెల: PB ₹.549/-



వెల :₹.450/-



వెల : ₹.399/-



వెల : ₹.125/-

పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : కేశవనిలయం, బర్కత్‌పురా. 040-27563236, 9290127329, 8179163138

వై.ఎం.ఐ.ఎస్. బిల్డింగ్, సిబిఐ ఆఫీస్ రోడ్, కోఠీ, హైదరాబాద్. 9440589722,

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 77 Issue : 40

With best compliments from:

Estd : 1994-95

G.PULLA REDDY COLLEGE OF PHARMACY

Affiliated to Osmania University, Hyderabad
Approved by PCI & Accredited by NAAC,
G.Pulla Reddy Educational Campus, Mehdipatnam, Hyderabad-500 028.
Phone : +91 8297511177
Email: gprcphyd@gmail.com I website : gprcp.ac.in

EAMCET Code : GPRP PGECET Code : GPRP1

COURSES OFFERED

B.Pharm

M.Pharm

1. M.Pharm (Pharma. Chemistry)
2. M.Pharm (Pharmaceutics)
3. M.Pharm (Pharmacology)
4. M.Pharm (Pharma. Analysis)
5. M.Pharm (Pharma. Regulatory Affairs)

Pharm D

Founder Chairman
Late G. Pulla Reddy

Chairman
Sri P. Subba Reddy

Managing Trustee
Sri G. Raghava Reddy

Posting at BPC-IV Patrika Channel, Nampally, Hyd-01